ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
14-6-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 134, పేజీలు : 12 వెల : 6.50

**ద్వారకా నగరంవైపు దూసుకొస్తున్న తుఫాన్** 9లో

**టాటా స్టీల్‌ప్లాంట్‌లో గ్యాస్ లీక్, 19 మందికి అస్వస్థత**



## ప్రకృతి వైపరీత్యాలను ఉమ్మడిగా ఎదుర్కొందాం

### రాష్ట్రాలతో హోంమంత్రి అమిత్‌షా సమీక్ష

### ఉపద్రవ నివారణ నెట్‌వర్క్‌ను దేశమంతా పటిష్టం చేయాలి

**న్యూఢిల్లీ,జూన్ 13:** దేశంలోని వివిధ తీరప్రాంత రాష్ట్రాల్లో తరచూ సంభవిస్తున్న ప్రకృతి వైపరీత్యాల్లో నష్టనివారణను మరింత ఉధృతంచేసేదిశగా రాష్ట్రాలు సంయుక్త కార్యాచరణ సిద్ధంచేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సూచించారు. అలాగే ఉపద్రవ నివారణ నెట్‌వర్క్‌ను కూడా దేశవ్యాప్తంగా మరింతపటిష్టంచేయాల్సి ఉందన్నారు. సుమారు లక్షకుపైగా కొత్త రికార్డులు వచ్చాయని వాటన్నింటినీ ఆధునీకరించామన్నారు. అన్ని రాష్ట్రాలు కేంద్రాలకు సైతం ఎస్ఎంఎస్ వ్యవస్థను పంపించేందుకు 354 కోట్లతో ప్రాజెక్టు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అత్యవసర స్పందన మద్దతు వ్యవస్థలు ఇపుడు సత్వర సేవలందించేవిధంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. అంతేకాకుండా దేశంలో 271 చిత్తడినేలలను గుర్తించామని, ఈశాన్యప్రాంతంలో ఉన్న ఈ నేలలను ఇస్రో గుర్తించి వాటిని వరద నివారణ చర్యలుచేపట్టేందుకు ఎంపికచేసినట్లుతెలిపారు. ఇప్పటివరకూ వాతావరణ ≫2

## సర్కారీ ఆస్పత్రుల్లో అవినీతిపై కొరడా



- అప్పుడే పుట్టిన బిడ్డకు క్యూఆర్ కోడ్‌తో ఆరోగ్యశ్రీ కార్డు
- వచ్చే యేడాది పులివెందుల, పాడేరు, ఆదోని మెడికల్ కాలేజీలు ఆరంభం
- విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల మెడికల్ కాలేజీల ప్రారంభం ఈ యేడాదిలోనే: సిఎం జగన్

**విజయవాడ,జూన్ 13,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవినీతికి చోటు ఉండకూడదని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఏ ప్రభుత్వ వైద్యశాలపై అభియోగాలు వచ్చినా, అధికార యంత్రాంగం తీవ్రంగా స్పందించాలని ఆదేశం చారు. రోగులకు సేవలు అందించే విషయంలో ఏ స్థాయి ఉద్యోగైనా సహించమని హెచ్చరించారు. వైద్య ఆరోగ్యశాఖపై తన మజిలీ కార్యాలయంలో మంగళవారం సిఎం జగన్ ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రులకు సంబంధించి ఎటువంటి ఆరోపణలు రాకూడద న్నారు. ఆస్పత్రుల్లో సేవల పట్ల నిర్లక్ష్యం గుర్తిస్తే ఫిర్యాదు చేయడానికి ప్రతి చోట సంబంధిత టెలి ఫోన్ నెంబరు ఉండాలన్నారు.అలాగే సమర్థవంతమైన ఎస్ఓపిలు పెట్టాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. పీహెచ్‌సీలు, విలేజీ క్లినిక్కుల పనితీరు ఇందులో కీలకంగా ఉండాల న్నారు. ప్రివెంట్ కేర్‌లో మనం ఆశించిన లక్ష్యాలను అప్పుడే సాధించగలమన్నారు.వైద్య ఆరోగ్యశాఖలో రిక్రూట్‌మెంట్ వ్యవస్థను సమర్ధవంతంగా పని చేయాలన్నారు.ఒక ఐఎఎస్ అధికారి నేతృత్వంలో ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలన్నారు. ఎక్కడా కుడా సిబ్బంది కొరత ఉన్నదనే మాట రాకూడద న్నారు.నాలుగు వారాలకు మించి ఎక్కడా ఏ ఖాళీ కూడా ఉండకూడదన్నారు. సిఎం జగన్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుకు శిక్షణ ఇచ్చామని అధికారులు ఆయనకు వివరిం చారు. పస్ట్‌ఎయిడ్, స్నేక్ బైట్, ఐవీ ఇన్‌ప్యూజన్, ఇంజక్షన్. వూండ్ కేర్, డ్రస్సింగ్,బేసిక్ కార్డియాక్ లైఫ్ సపోర్టువంటి అంశాల్లో వారికి శిక్షణ ఇచ్చామని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. అక్టోబరు 22న ఫ్యామిలీ డాక్టర్ ద్వారా సేవలందుకున్న వారిలో 1.39.97.189 మందికి సేవలు అందాయన్నారు.35,79,569 మంది హైపర్ టెన్షన్‌తో 24,31,934 మందికి డయాబెటిస్‌తో బాధపడుతున్నట్లు గుర్తించారు.వీరికి మంచి వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.పేషెంట్‌కు చికిత్స అందించడమతో పాటు, వారి ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు ట్రాక్ చేయాలని సిఎం జగన్ అన్నారు. విలేజీ క్లినిక్ స్థాయిలో కంటి పరీక్షలు చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. సికిల్ సెల్ ఎనీమియాకు నివారిచే కార్యక్రమం సక్రమంగా జరగాలన్నారు.ఈ ఏడాది 6.68 లక్షల మందికి పరీక్షలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.ఈ నెలలోనే అల్లూరి సీతారామ ≫2



## నెల్లూరు జిల్లాలోకి లోకేష్ పాదయాత్ర

**ఆత్మకూరు(నెల్లూరు), జూన్13 ప్రభాతవార్త:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర మంగళవారం సాయంత్రం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో అట్టహాసంగా ప్రారంభమైంది. జిల్లా సరిహద్దు వద్ద మర్రిపాడు మండలంలో మంగళవారం సాయంత్రం పాదయాత్రకు నేతలు స్వాగతం పలికారు. 33 రోజులపాటు నెల్లూరుజిల్లాలో కొనసాగే ఈపాదయాత్రను జిల్లా టిడిపి ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. జిల్లా నాయకత్వం నాయకుల్లో ఉన్న చిన్న చిన్న మనస్పర్ధలను పక్కకు పెట్టి మారిన రాజకీయ సమీకరణల నేపథ్యంలో వైఎస్సార్సీకి చెందిన శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటిచంద్రశేఖర్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి లను సమన్వయం చేసుకొని ≫2

## బెరైటీస్ భారీగా విక్రయం!



ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట బెరైటీస్ ప్రాజెక్టు ఏరియల్ వ్యూ

### 31 లక్షల మె.టన్నుల అమ్మకానికి ఎపిఎండిసి సిద్ధం

### టెండర్ ఉత్తర్వులు జారీ

### రూ. 1500 కోట్ల ఆదాయంపై రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ దృష్టి

**రాజంపేట అర్బన్, జూన్ 13 ప్రభాతవార్త :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అన్నమయ్య జిల్లా మంగంపేట బెరైటీస్ ప్రాజెక్టులో నిల్వ ఉన్న 31 లక్షల టన్నుల ఖనిజాన్ని విక్రయించేందుకు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ(ఎపిఎండిసి) నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం ఎపిఎండిసి ఎండి వెంకటరెడ్డి టెండరు ఉత్తర్వులను జారీ చేశారు. బయ్యర్లకు ఖనిజం విక్రయించేందుకు పలు షరతులు విధించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ కనీసం 1500 కోట్ల రూపాయల ఆదాయాన్ని బెరైటీస్ విక్రయం ద్వారా సమకూర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకొన్నట్లు అధికారిక వర్గాల ద్వారా తెలిసింది. తాజా టెండరు నోటిఫికేషన్(ఎపిఎండిసి/ఎం అండ్ ఎస్-109/బిఎఆర్-జిటి/23)ను పరిశీలిస్తే ఎంతో విలువైన ఎ గ్రేడ్ ఖనిజం 8 లక్షల టన్నులు, బి గ్రేడ్ ఖనిజం 3 లక్షల టన్నులు, సి అండ్ డి గ్రేడ్ 20 లక్షల మెట్రిక్ టన్నుల ఖనిజాన్ని ఈ-టెండర్ కం ఈ-ఆక్షన్ పద్ధతిలో ఖనిజాన్ని విక్రయించేందుకు నిర్ణయించింది. ఎ గ్రేడ్ ఖనిజం ధర ఒక మెట్రిక్ టన్ను 7026 రూపాయలు, బి గ్రేడ్ ఖనిజం 5426 రూపాయలు, సి అండ్ డి గ్రేడ్ ఖనిజం 1670 రూపాయలు కనీస ధరగా నిర్ణయించారు. గత యేడాది ఏ గ్రేడ్ మెట్రిక్ టన్ను 6691, బిగ్రేడ్ 5225, సి అండ్ డి గ్రేడ్ 1670 రూపాయల చొప్పున విక్రయించారు.

గత యేడాదితో పోల్చితే మెట్రిక్ టన్ను ధర 3 శాతం పెంచి ఈ యేడాది ధర నిర్ణయించారు. గత యేడాది 1300 కోట్ల ఆదాయం లభించింది. ఈ యేడాది 1500 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకునేదిశగా ఎపిఎండిసి కసరత్తు చేస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో ప్రధానంగా సి అండ్ డి గ్రేడ్ ఖనిజాన్ని అమెరికా మార్కెట్ చమురు ఉత్పత్తి సంస్థలకు విక్రయం ద్వారా భారీగా ఆదాయాన్ని దక్కించుకొంది. ప్రపంచ మార్కెట్‌లో ప్రధానంగా అమెరికాలో ఎపిఎండిసి 3 మిలియన్ టన్నుల బెరైటీస్ ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్ధేశించుకుని ఆదాయాన్ని సమకూర్చుకుంది. గతంలో ఎపిఎండిసికి సి అండ్ డి గ్రేడ్ ఖనిజం వల్ల పెద్ద ఆదాయం సమకూరేది కాదు. గత యేడాది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలతో ఎపిఎండిసి ఎండి వి.జి.వెంకటరెడ్డి ≫2



మంగళవారం హోస్పేట్‌లోని తుంగభద్ర డ్యాంను పరిశీలిస్తున్న మంత్రి బుగ్గన బృందం

## విద్యుత్ ఉత్పత్తి, నీటి వినియోగంలో ఎపి టాప్

### హోస్పేట్‌లోని తుంగభద్ర డ్యాంను పరిశీలించిన ఆర్థిక మంత్రి బుగ్గన

### జూలై 15 కల్లా 'హగరి అక్విడెక్ట్' శాశ్వత పునరుద్ధరణ పనులు పూర్తి

**కర్నూలు, జూన్ 13, ప్రభాతవార్త :** తుంగభద్ర జలాశయం నుంచి ఆంధ్రప్రదేశ్ నీటిని వాడడుకోవడంలో జగన్ ప్రభుత్వం టాప్... అదే క్రమంలో విద్యుత్ ఉత్పత్తిలో కాని సాగునీరందించడంలో కాని సిఎం జగన్ నిర్ణయాలు ఒక మైలురాయిగా నిలిచిపోయాయని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంధ్రనాథ రెడ్డి కొనియాడారు. ఇరు రాష్ట్రాలకు సంబంధించి నీటి వాటా ఉన్న తుంగభద్ర డ్యాంను మంత్రి బుగ్గన బృందం పరిశీలించింది. మంత్రితో పాటు తుంగభద్ర బోర్డు ఇంజనీర్లు ఉన్నారు. వారు డ్యాం స్థితిగతులతో పాటు నీటి నిల్వ సామర్థ్యం నీటి విడుదల తదితర అంశాలకు సంబంధించి మంత్రి ఆధ్వర్యంలో కర్ణాటక అధికారులతో సమీక్షించారు. మంగళవారం ఉదయం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ హోస్పేట్‌లోని 'తుంగభద్ర' డ్యామ్ ని పరిశీలించారు.

అక్కడి నుంచి రాష్ట్రం తీసుకుంటున్న నీటికి సంబంధించిన వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ 1980-81యేడాదిలో 216.646 టీఎంసీలు ≫2



## వివేకానంద రెడ్డి హత్య కేసు

## జగన్‌కు ముందే తెలుసు

### అవినాష్ రెడ్డి బెయిల్ రద్దుపై సుప్రీం కోర్టులో వాదనలు వినిపించిన డాక్టర్ సునీతా రెడ్డి

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసు గురించి ఎపి సిఎం జగన్‌కు ముందుగానే తెలుసునని వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి సుప్రీం కోర్టుకు వెల్లడించారు. ఈ కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ సునీతా రెడ్డి సుప్రీం కోర్టులో మంగళవారం నాడు స్వయంగా వాదనలు వినిపించిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. సీనియర్ లాయర్ల వాదనలు వినబో మని వెకేషన్ బెంచ్ చెప్పడంతో సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్ధ్ లూథ్రా సహాయంతో ఆమె తన వాదనలు వినిపించారు. దీనిపై విచారించిన ధర్మాసనం విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది.

వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో లభించిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సునీతా రెడ్డి దీనిపై కోర్టులో మంగళవారం నాడు స్వయంగా వాదనలు వినిపించి న్యాయమూర్తులను ఆశ్చర్యానికి గురిచేశారు. అవినాష్ రెడ్డికి లభించిన ముందస్తు బె యిల్‌ను రద్దు చేయాలని మే నెల 31వ తేదీనే సునీతా రెడ్డి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. దీనిపై మంగళవారం ఉదయం వాదనలు జరిగాయి. దీనిపై విచారణ మొదలుకాగానే సునీతా రెడ్డి స్వయంగా వాదనలు వినిపించారు.

దీనిపై వెకేషన్ బెంచ్ అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో జస్టిస్ విక్రంనాథ్, జస్టిస్ అసనుద్దీన్ అమానుల్లాలతోకూడిన ధర్మాసనం ఎదుట సునీతా రెడ్డి తన వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ఆమె వెంట సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రా సహాయంగా వున్నారు. సునీతా రెడ్డికి సహకరించేందుకు సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రాకు సుప్రీం కోర్టు అనుమతించింది. ఈ సందర్భంగా సునీతా రెడ్డి తన వాదనలు వినిపిస్తూ తన తండ్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐసేకరించిన పలుసాక్ష్యాలను తెలంగాణ హైకోర్టు పరిగణలోకి తీసుకోలేదని, ఇదే విషయమై గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధంగా హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు.

అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇచ్చే సమయంలో, అంతకు ముందు దీనిపై విచారణ జరిగిన సందర్భంగా అనేక అంశాలను హైకోర్టు పరిగణలోకి తీసుకోలేదని ఆమె వాదించారు. అవినాష్ రెడ్డి ఏనాడు సిబిఐ విచారణకు స హకరించలేదని, ఈ విషయాన్ని సిబిఐ అధికారులు అనేకమార్లు వెల్లడించారని ఆమె వాదించారు. తన తల్లి అనారోగ్యాన్ని సాకుగా చూపి సిబిఐ విచారణకు సహకరించలేదని, ఈ విషయంలో ఎపి సర్కారు అవినాష్ రెడ్డికి పూర్తిగా సహ కరించిందని ఆమె సుప్రీం కోర్టుకు తెలిపారు. ఎపి అధికార యంత్రాంగంతో పాటు అధికారులంతా అవినాష్ రెడ్డి వెంట వుండడంవల్ల సిబిఐ ఏమీ చేయలేక ≫2

## కేంద్రమంత్రి డాక్టర్ భగవత్ కిషన్‌రావు సిఎం జగన్‌తో భేటీ 2లో



వారాహి వాహనానికి పూజలు చేస్తున్న పవన్‌కల్యాణ్

## నేటి నుండి పవన్ 'వారాహి' యాత్ర

### తొలుత అన్నవరం సత్యదేవుని దర్శనం, అనంతరం యాత్ర ప్రారంభం

### సాయంత్రం కత్తిపూడిలో బహిరంగసభ

**కాకినాడ, జూన్ 13, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో:** ప్రజల్లో అత్యంత ఇమేజ్ కల్గిన వ్యక్తి జనసేన అధినేత కొణిదెల పవన్‌కల్యాణ్.. ప్రజల్లో ఆయనకున్న క్రేజ్ అంతా ఇంతా కాదు.. ఆయనకు స్టార్ డమ్‌లో ఎంత క్రేజ్ ఉన్నప్పటికి ఎంతో సింపుల్ వ్యక్తిగా కనిపిస్తారు. సామాజిక స్పృహపై ఆశక్తిని పెంచుకుంటారు. ప్రజాసమస్యలపై ఆయన ఆ విధంగానే పోరాడతారు. సినిమాల్లో పవర్ స్టార్‌గా పంచ్‌లు ఏలా పేలుస్తారో.. రాజకీయ అధినేతగా తన ప్రసంగాల ద్వారా తూటాలు పేలుస్తారు పవన్‌కల్యాణ్. కల్యాణ్‌కు అంత క్రేజ్ ఉంది కాబట్టే ఆయన నిర్వహిస్తున్న సభలకు జనం తండోప తండాలుగా తరలి వస్తుంటారు. కొన్ని నెలల క్రితం ప్రజా యాత్ర చేపడతానని చెప్పి దాని కోసం ఒక ప్రత్యేకమైన వాహనాన్ని సైతం ఏర్పాటు చేసుకుని సదరు వాహనానికి ≫2

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు

**విజయవాడ,మే13, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్వాన్సుడు సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి.గత నెల24 నుంచి ఈనెల 1వ తేది వరకు ఈ పరీక్షలు నిర్వహించారు. రికార్డు స్థాయిలో 12 రోజుల వ్యవధిలో ఈ ఫలితాలను విడుదలచేసారు. ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఎంవీ శేషగిరిబాబు ఈ ఫలితాలను లాంఛనంగా నిర్వహించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బెటర్‌మెంట్ పరీక్షకు 1,69,347 మంది హాజరుకాగా ఇంప్రూవ్‌మెంట్ సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్వాన్సుడ్ సప్లిమెంటరీకి 1,50,313 మంది హాజరయ్యారు,వారిలో 56,767 మంది అంటే 37.77 శాతంమంది,ద్వితీయ సంవత్సరంలో ఇంటర్ అడ్వాన్సుడ్ సప్లిమెంటరీ హాజరైన విద్యార్థులు 1,01,340 మంది హాజరయ్యారు. వారిలో 42,931 మంది ఉత్తీర్ణులయ్యారు. ఒకేషనల్‌ఇంటర్ మొదటి సంవత్సరంలో 33,131 మంది పరీక్షలు రాసారు. వారిలో 26,019 మంది ఉత్తీర్ణత సాధించగా, ఇంటర్ సెకండియర్‌లో మొత్తం 30,413 మంది విద్యార్థులు పరీక్షలు రాసారు.వారిలో 25,758మంది ఉత్తీర్ణత సాధించారు.ఈ పరీక్షలకు సంబంధించి రీ-వెరిఫికేషన్ ఈ నెల 23 తుది గడువుగా ప్రకటించారు.ఇంటర్ అడ్వాన్సుడ్ సప్లిమెంటరీ,ఇంప్రూవ్‌మెంట్ కలిపి 4 లక్షల మందికిపైగా విద్యార్థులు పరీక్షలు రాసారు. అడ్వాన్సుడ్ సప్లిమెంటరీలో ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు 23-24 విద్యా సంవత్సరంలోనే పై తరగతుల్లో చదివే అవకాశం ఉంటుంది.



అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ మంగళవారం ఒక ట్రక్కులో ప్రయాణించిన దృశ్యం

# ఉమ్మడిగా ఎదుర్కొందాం

శాఖ మూడురోజులు ముందస్తుగానే వర్షం, వరదలు సమాచారాన్ని అందించేదని, ఇపుడు ఐదురోజులకు ముందుగానే వాతావరణ హెచ్చరికలు అందుతున్నాయన్నారు. తాజాగా వారంరోజులు ముందుగానే వాతావరణ హెచ్చరికలు అందచేయాలని వచ్చే ఏడాదినుంచి అమలుచేయాలని ఆదేశించామని అమిత్‌షా చెప్పారు. వరదలను పర్యావరణం అడవులు, వాతావరణ మార్పులు మంత్రిత్వశాఖ పర్యవేక్షిస్తుందని, దేశంలోని 13 ప్రధాన నదుల ఒడ్డున మొక్కలు నాటే కార్యక్రమంచేపడుతున్నారు. అలాగే జాతీయ ఉపద్రవ నివారణ సంస్థ దేశంలోని ఏడు విద్యుత్ ప్లాంట్లను సందర్శించిందని, అణువిద్యుత్‌ప్లాంట్లు వస్తున్న చోట మరింత కఠినంగా నిబంధనలు అమలుచేయాలని, ఎలాంటి అత్యవసరపరిస్థితులు ఎదురయినా పరిసరాల ప్రజలను అక్కడినుంచి తరలించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అణువిద్యుత్‌ప్లాంట్లు ప్రారంభించేముందుగానే అత్యవసర కార్యాచరణ మొత్తాన్ని సిద్ధంచేసుకోవాలని ఆయన సూచించారు. విజ్ఞాన్‌భవన్‌లో జరిగిన ఈసమావేశంలో అమిత్‌షా మాట్లాడుతూ ఉపద్రవాల రిస్క్‌ను సాధ్యమైనంతగా తగ్గించుకునే కార్యాచరణలతో ముందుకువెళ్లాలన్నారు. దేశంలో మూడు ప్రధాన పథకాలను 8వనిమిది వేలకోట్లతో అమలుచేస్తున్నట్లు తెలిపారు. ఐదువేల కోట్లతో అగ్నిమాపక శాఖలను మొత్తం దేశవ్యాప్తంగా ఆధునీకరించనున్నట్లు తెలిపారు. 2500 కోట్లతో ఒకప్రాజెక్టు ముంబయి, చెన్నై కోల్‌కత్తా, బెంగళూరు, హైదరాబాద్, అహ్మదాబాద్, పూణె నగరాల్లో పట్టణ ప్రాంత వరద సమస్యలను కట్టడి చేసేందుకు పథకం అమలుచేస్తున్నట్లు తెలిపారు. అలాగే మరో 825 కోట్లతో జాతీయస్థాయిలో కొండచరియలు విరిగిపడిన తర్వాత తీసుకునే నివారణ ప్రాజెక్టులకు వ్యయంచేస్తామని తెలిపారు. దేశవ్యాప్తంగా 17 రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో ఈ విధానం అమలవుతుందన్నారు. తొమ్మిది సంవత్సరాల్లో 35,858 కోట్లరూపాయలు ఉపద్రవ నివారణకు దేశవ్యాప్తంగా వ్యయంచేసినట్లు తెలిపారు. ఎస్‌డిఆర్ఎఫ్‌లకు ఈసారి ఈమొత్తం మూడురెట్లు పెంచి 1,04,704 కోట్లు కేటాయించామన్నారు. అలాగే ఎన్‌డిఆర్ఎఫ్ నిధుల కేటాయింపులను మూడురెట్లు కేటాయించామని 25 వేలనుంచి 77 వేలకోట్లకు పెంచినట్లు అమిత్‌షా వివరించారు. సమావేశంలో కొన్ని రాష్ట్రాలముఖ్యమంత్రులు, రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల తరపున ప్రతినిధులు హాజరయి తమతమ అభిప్రాయాలను వెల్లడించారు.

# బెరైటీస్ భారీగా విక్రయం!

అంతర్జాతీయంగా బెరైటీస్‌కు ఉన్న డిమాండ్‌ను పరిశీలించి మార్కెటింగ్ చేసే విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించారు. అమెరికా వంటి ఉత్పత్తి సంస్థలతో ఎపిఎండిసి ఒప్పందాలు చేసుకోవడంలో సఫలీకృతమయ్యారు. ఫలితంగా బెరైటీస్ వ్యాపారంలో ఉత్పత్తుల్లో ప్రపంచంలోనే పోటీగా ఉన్న చైనా, మొరాకో, మెక్సికో లాంటి దేశాలను కాదని అమెరికాలో ఎపిఎండిసి 44 శాతం వాటాను సాధించి ఏపి ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. ప్రధానంగా ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న బెరైటీస్‌లో మంగంపేట గనుల నుంచి వెలికి తీస్తున్న బెరైటీస్ అత్యంత నాణ్యతగా ఉందన్న విషయం స్పష్టం కావడంతో అంతర్జాతీయ విపణిలో ఎపిఎండిసి ఆధిపత్యానికి కారణంగా పేర్కొనవచ్చు. ఈ నేపథ్యంలో గత యేడాది ఎపిఎండిసి సాధించిన విజయాలను బేరీజు వేసుకున్న తర్వాత ఎపిఎండిసి ఎండి ఈ ఆర్థిక సంవత్సరం ఖనిజం విక్రయంలో భారీగా నిల్వలు సిద్ధం చేశారు. టెండరులో అధిక రేటును కోట్ చేసిన వారికి ఖనిజం సరఫరాలో అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. టెండర్లలో పోటీపడే సంస్థలు బిడ్ సెక్యూరిటీగా ఎ గ్రేడ్ ఖనిజానికి 2 కోట్లు, బి గ్రేడ్ ఖనిజానికి 70 లక్షలు, సి అండ్ డి డబ్ల్యు గ్రేడ్ ఖనిజానికి 50 లక్షలు చూపాల్సి ఉంటుంది. అంతర్జాతీయ మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని ఆరు నెలల తర్వాత రేట్లను సమీక్షిస్తారు. ఈ మేరకు టెండరు డాక్యుమెంట్‌లో ఈ షరతును పొందుపరిచారు. అగ్రిమెంట్ నాటి నుంచి 6 నెలల తర్వాత ఖనిజం రేటును సమీక్షించి నిర్ణయం తీసుకుంటారు. ఈనెల 27 లోపు టెక్నికల్ బిడ్‌లో పాల్గొనేందుకు చివరి తేదీగా నిర్ణయించారు. ఏది ఏమైనా ఎన్నికల సంవత్సరం కావున్న నేపథ్యంలో భారీగా బెరైటీస్ ఖనిజం టెండర్లలో సంస్థలు పోటీపడే అవకాశాలు ఉన్నట్లు ఎపిఎండిసి వర్గాలు భావిస్తున్నాయి. ఈనెల 18న చివరి గడువు కాగా 19న ప్రీబిడ్ సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు. 30న అర్హులైన బిడ్లను ఎపిఎండిసి అధికారికంగా ప్రకటిస్తోంది. అనంతరం జూలై 3న ఈ-టెండర్ కం ఈ-ఆక్షన్‌ను ఎపిఎండిసి నిర్వహించి గుత్తేదారులను ఖరారు చేస్తోంది.

# అవినీతిపై కొరడా

రాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో సర్వేలు ప్రారంభిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఒరల్ హెల్త్‌లో భాగంగా సిఎం జగన్ ఆదేశాల మేరకు ప్రతి నెల కూడా దంత వైద్యులు పిహెచ్‌సిలకు సందర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమయంలో దంత సమస్యల చికిత్సకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. టిబి నివారణపైనా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం లక్షణాలు ఉన్న వారికి పరీక్షలు చేస్తున్నామని అధికారులు తెలిపారు. అందరికి పరీక్షలు చేయడం ద్వారా బాధితులను గుర్తించి, వారికి మంచి చికిత్స అందించే చర్యలు తీసుకునే దిశగా అడుగులు వేయాలని సిఎం జగన్ ఆదేశించారు. ప్రతి కుటుంబంలో పుట్టే బిడ్డ దగ్గర నుంచి ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ కార్డు ఇవ్వాలన్నారు. క్యూఆర్‌కోడ్ ఉన్న ఈ కార్డు ద్వారా వారి ఆరోగ్య వివరాలను ఇందులో నమోదు చేయాలన్నారు. రాష్ట్రంలో ఈ విద్యా సంవత్సరంలోనే ప్రారంభం కానున్న కొత్త మెడికల్ కాలేజీల్లో మౌలిక సదుపాయాలపై సిఎం జగన్ సమీక్షలో మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు చరిత్రలో నిలిచిపోయేలా నిర్మాణాలన్నారు. ఆ మేరకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల కొత్త మెడికల్ కాలేజీల్లో ఈ ఏడాది నుండే తరగతులు ప్రారంభమవుతాయన్నారు. పాడేరు, పులివెందుల, ఆదోని కొత్త మెడికల్ కాలేజీల్లో వచ్చే విద్యాసంవత్సరం నుంచి తరగతులు మిగిలిన కాలేజీల్లో కుడా పనులు వేగంగా జరుగుతున్నాయని అధికారులు వెల్లడించారు. ఈ ఏడాది ప్రారంభమయ్యే మెడికల్ కాలేజీలో అన్ని సదుపాయాలుండాలని సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు.

# నీటి వినియోగంలో ఎపి టాప్

మొదటి అత్యధిక నీటి వినియోగంగా నమోదయిందని .. ఆ తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పరిపాలనలో వరుసగా గత రెండేళ్ల 2021-22 లో 208.617 టీఎంసీలు, 2022-23 వత్సరంలో 190.432 టీఎంసీల వినియోగం జరిగిందని మంత్రి బుగ్గన స్పష్టం చేశారు. 2021-22 ఏడాదికి గానూ 205.203 మిలియన్ యూనిట్ల అత్యధిక విద్యుత్ ఉత్పత్తి, ఆ తర్వాత ఏడాది 2022-23లోనూ 193.26 మిలియన్ యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి జరగడం కూడా సిఎం వైఎస్ జగన్ హయాంలోనే అని మంత్రి ప్రస్తావించారు. తుంగభద్ర చరిత్రలో అత్యధిక ఇన్ ఫ్లో కూడా గత రెండేళ్ల కాలంలోనే కావడం గమనార్హమన్నారు. జూలై 15 కల్లా 'హగరి అక్విడక్ట్' శాశ్వత పునరుద్ధరణ పనులు పూర్తి చేయనున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. 'తుంగభద్ర' చరిత్రలోనే అత్యధిక విద్యుత్ ఉత్పత్తి, నీటి వినియోగం నమోదైన సంవత్సరాలు సిఎం జగన్ పరిపాలనలో కావడం విశేషమని మరోమారు వివరించారు. తుంగభద్ర డ్యామ్ వద్ద పిపిపి మోడల్ లో 'మల్టీ మీడియా లేజర్ షో, రోప్ వే' ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఆర్ బీఎల్ఎల్ సీకి( కుడిగట్టు లో లెవల్ కాలువ), ఆర్ బీహెచ్ఎల్ సీ(కుడి గట్టు హై లెవల్ కాలువ) సంబంధించిన ఆధునికీకరణ పనులు టెండర్ల దశలో ఉన్నట్లు మంత్రి బుగ్గన పేర్కొన్నారు. ప్రస్తుతం జలాశయంలో ప్రస్తుత నీటి నిల్వ 5.024 టీఎంసీలని తెలిపారు. 'తుంగభద్ర' డ్యామ్ పరిశీలన కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, తుంగభద్ర బోర్డు ఎస్.ఈ శ్రీకాంత్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



కేంద్రమంత్రి డాక్టర్ భగవత్ కిషన్‌రావుకు వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందిస్తున్న సిఎం జగన్

# కేంద్రమంత్రితో సిఎం భేటీ

**విజయవాడ, జూన్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ భగవత్ కిషన్‌రావు కరాడ్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసారు. సిఎం జగన్ నివాసంలో కేంద్రమంత్రి భగవత్ సమావేశమయ్యారు. ఇరువురి నడుమ పలు అంశాలపై చర్చ జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నడుమ సత్సంబంధాలనుగురించి ఇరువురు మాట్లాడుకున్నారు. ఆర్థికపరంగా విషయంలో రాష్ట్రానికి సహకరించాలని సిఎం జగన్ కేంద్రమంత్రిని అభ్యర్థించారు. ఏపీలో అభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా నిర్వహిస్తున్న సిఎం జగన్‌ను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి భగవత్ ప్రశంసించారు. ఏపిలో సంక్షేమ పథకాలు. వివిధ రంగాల్లో అమలు చేస్తున్న కార్యక్రమాలు బాగున్నాయని ప్రశంసించారు. విద్యా, వైద్యం, వ్యవసాయం. ఆక్వారంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు అందరికీ ఆదర్శనీయంగా ఉన్నాయన్నారు. రైతు భరోసా కేంద్రాల కాన్సెప్ట్ బాగుందన్నారు. 30లక్షల మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్లు కట్టించి ఇస్తున్నామని సిఎం జగన్‌కేంద్రమంత్రికి తెలిపారు. విద్యారంగంలో తాము అనుసరిస్తున్న విధానాలు వివరించారు. తమ రాష్ట్రంలోప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి కేంద్ర మంచి సహకారం అందిస్తుందన్నారు. రాష్ట్రానికి విభజన హామీ అనుసరించి రావాల్సిన నిధులు విడుదల, పోలవరం ప్రాజెక్టు సత్వర నిర్మాణానికి సహకరించాలని సీఎం జగన్ కోరారు. అనంతరం కేంద్రమంత్రి భగవత్ కిషన్ రావును సీఎం జగన్మోహనరెడ్డి సన్మానించారు. ఆయనకు శ్రీవెంకటేశ్వరుని ప్రతిమను బహూకరించారు.

# జగన్‌కు ముందే తెలుసు

పోతోందని ఆమె ఆరోపించారు. ప్రభుత్వ పెద్దల సహకారంతో అవినాష్ రెడ్డి సాక్షులను బెదిరిస్తున్నారని ఆమె తెలిపారు. తనతండ్రి హత్యకు గుర్రైతే గుండెపోటుగా ప్రచారం చేశారని, దీనివెనుక అవినాష్ రెడ్డి హస్తం వుందని ఆమె ఆరోపించారు. సిబిఐ అధికారులపై తన మనుషుల చేత అవినాష్ రెడ్డి ఆయా ప్రాంతాల పోలీసు స్టేషన్‌లలో తప్పుడు ఫిర్యాదులు చేయిస్తున్నారని ఆమె ఆరోపించారు. తన తండ్రి హత్య గురించి బయట ప్రపంచానికి తెలియక ముందే సిఎం జగన్‌కు తెలిసిందని, ఇదేలా సాధ్యమని ఆమె ప్రశ్నించారు. ఈ వాదనలు విన్న సుప్రీం కోర్టు దీనిపై తదుపరి విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది. ఇదే సమయంలో ఈ కేసులో అదనపు పత్రాలను కోర్టుకు సమర్పించేందుకు సుప్రీం కోర్టు సునీతా రెడ్డి అవకాశం ఇచ్చింది.

# లోకేష్ పాదయాత్ర

ఈ యాత్రకు ముందుకు పోతుండడం జిల్లాలో సరికొత్త రాజకీయాల సమీకరణలకు తెరలేపింది. రాష్ట్ర నాయకత్వం నెల్లూరు జిల్లాలో మారుతున్న రాజకీయ సమీకరణలను అనుకూలంగా మార్చుకోవాలని యువగళం పాదయాత్ర జిల్లాలోని తెలుగుదేశంపార్టీకి దిశ, నిర్దేశం కావాలని నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు పోతుంది. జిల్లా టిడిపి లోనే అగ్రనేతలతోపాటు ఆయా నియోజకవర్గాలకు చెందిన మాజీ శాసనసభ్యులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు అందరిని ఈ పాదయాత్రలో భాగస్వామ్యం చేస్తున్నారు. తొలిరోజు జిల్లా సరిహద్దు ప్రాంతానికి జిల్లా నాయకత్వం వేలాది మంది కార్యకర్తలతో తరలివచ్చి నారా లోకేష్‌కు ఘనస్వాగతం పలికింది. 33రోజుల పాటు జరిగే నారాలోకేష్ పాదయాత్ర ఆయా నియోజకవర్గాల్లో సాగుతున్నప్పుడు ఎలాంటి రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటాయోనని ఆయా ప్రాంతాల రాజకీయ పరిశీలకులు ఎదురుచూస్తున్నారు.

## వారం - వర్జ్యం

**14-6-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి మృగశిర
ఏకాదశి ఉ.10-07; అశ్వని మ.03-14
వర్జ్యం ఉ.11-20 ల 12-53
తిరిగి వర్జ్యం రా.12-44 ల 02-19
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

# పవన్ 'వారాహి' యాత్ర

వారాహి అని నామకరణం సైతం కల్యాణ్ చేశారు. తర్వాత తెలంగాణా రాష్ట్రంలో కొండగట్టు ఆంజనేయ స్వామి, విజయవాడ కనకదుర్గ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు సైతం నిర్వహించారు. కానీ యాత్ర ప్రారంభించలేదు. ఎట్టకేలకు తూర్పు సెంటిమెంట్‌కు ప్రాధాన్యత ఇస్తూ కాకినాడ జిల్లా నుండి యాత్ర ప్రారంభిస్తామని ప్రకటించారు. దాదాపు పది రోజుల పాటు తొమ్మిది నియోజక వర్గాలలో ఈ యాత్ర సాగనుంది. ఆయా నియోజక వర్గాలలో వారాహి వాహనం నుండి బహిరంగ సభలు కూడా నిర్వహిస్తున్నట్లు ఇప్పటికే జనసేన నాయకులు ప్రకటించారు. ఎన్నికలకు కొద్ది నెలలు మాత్రమే సమయం ఉండటంతో ఈ యాత్ర సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. యువతను, ఒక సామాజిక వర్గాన్ని అత్యంత ప్రభావితం చేయగల పవన్ కల్యాణ్ ఈ యాత్రలో ఎలా ప్రసంగిస్తారనే విషయంలో రాజకీయ శ్రేణుల్లో తీవ్ర ఉత్కంఠత నెలకొంది. ఇప్పటికే ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చనని పదేపదే చెబుతున్న పవన్ కల్యాణ్ ఈ యాత్రతో ఎలా స్పందిస్తారో అని రాజకీయ నాయకులు ఆశక్తిగా ఎదురు చూస్తున్నారు.

**యాత్ర సాగుతుందిలా..**

14వ తేదీ సోమవారం ఉదయం అన్నవరం సత్యనారాయణ మూర్తి దర్శనం, అనంతరం ముఖ్య నాయకులతో భేటి అనంతరం సాయంత్రం 5గంటలకు కత్తిపూడిలో బహిరంగ సభ జరుగుతుంది. 15వ తేదీ శుక్రవారం పిఠాపురంలో ఉదయం 9గంటలకు విజ్ఞానులు, మేధావులతో, వైద్యులతో సమావేశం, మధ్యాహ్నం 12గంటలకు మీడియా సమావేశం, రాత్రికి బస జరుగుతుంది. 16వ తేదీన పిఠాపురంలో ఉన్న ప్రజా సమస్యలపైన చర్చ , సాయంత్రం పిఠాపురం ఉప్పాడ బస్టాండ్ సెంటర్‌లో బహిరంగ సభ, 17, 18 తేదీల్లో కాకినాడ రూరల్, సిటీ, సర్పవరం జంక్షన్‌లో బహిరంగ సభ అనంతరం డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ముమ్మిడివరం, అమలాపురం, గన్నవరం, రాజోలులో యాత్ర సభలు జరుగుతాయి.

**యాత్ర, సభలకు పటిష్టమైన ఏర్పాట్లు..**

పవన్ కల్యాణ్ యాత్రకు, సభలకు ప్రత్యేకమైన ఏర్పాట్లు పోలీసు వారి సహకారంతో చేస్తున్నట్లు జనసేన శ్రేణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జనసేన కార్యకర్తలతో ప్రత్యేకంగా వాలంటీర్లను ఏర్పాటు చేశామని, క్రమశిక్షణతో బహిరంగ సమావేశాల్లో పాల్గొనేలా తమ కార్యకర్తలకు సూచించామని, సెంట్రల్ నుండి కొన్ని కమిటీలు, మీడియా కమిటీ, వాలంటరీ కమిటీ, జిల్లాలో ఉన్న అన్ని శక్తులు ఉపయోగించి వారాహి యాత్ర విజయవంతం చేయడానికి కార్యాచరణ సిద్ధం చేశామని జనసేన నాయకులు తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్, జనసేన పిఏసి సభ్యులు పంతం నానాజీ, ముత్తా శశిధర్, ఆయా నియోజక వర్గాల ఇంచార్జ్‌లు యాత్రకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

**యాత్ర ముఖ్య ఉద్దేశ్యం..**

పవన్ కల్యాణ్ చేపట్టే వారాహి యాత్రలో ఆయా నియోజక వర్గాలలో స్థానికంగా ఉండే సమస్యలు, చేతి వృత్తులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెల్సుకుని, మత్స్యకారులు సమస్యలు గ్రహించి జనవాణి కార్యక్రమం ద్వారా అర్జీలు తీసుకుని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఆ సమస్యల పరిష్కారానికి వారాహిలో వాటికి సంబంధించి మాట్లాడతారు.

**అనుమతులు ఇచ్చాం..**

పోలీసు శాఖ నుండి యాత్రకు సంబంధించి అన్ని అనుమతులు కోరుతూ ఇప్పటికే జిల్లా ఎస్పిని జనసేన నాయకత్వం కోరారు. పోలీసు శాఖ నుండి అనుమతులు మంజూరు చేశారని వారు తెలుపుతున్నారు. యాత్ర సంపూర్ణంగా, విజయవంతం చేసేలా కార్యాచరణ చేసేలా అందరూ సమష్టిగా జనసేన నాయకులు, జనసైనికులు కృషి చేయాలని యాత్ర కమిటీ పిలుపు నిచ్చారు.

## వార్తాఫలం

**మేషం:** రుణాలు చేయాల్సి వస్తుంది. క్రయ-విక్రయాలు యథాతథం.

**వృషభం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**మిథునం:** పనులు పూర్తి చేస్తారు. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**కర్కాటకం:** స్త్రీలకు సమస్యలుంటాయి. ఆరోగ్య సలహాలు పాటించండి.

**సింహం:** వ్యాపారులకు బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

**కన్య:** ప్రతికూలతలు ఎదురైనా ప్రారంభించిన పనులు పూర్తి చేస్తారు.

**తుల:** వృత్తి వ్యాపారాలు చేసేవారికి బాగుంటుంది. ఉద్యోగులకు సామాన్యం.

**వృశ్చికం:** ముఖ్యమైన పనుల్లో ఆటంకాలుంటాయి. ధన లాభ సూచనలున్నాయి.

**ధనస్సు:** క్రయ-విక్రయాలు లాభసాటిగా ఉంటాయి. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**మకరం:** ధర్మ రక్షణకై పాటు పడతారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**కుంభం:** స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచన.

**మీనం:** ఉత్సాహంగా గడుస్తుంది. రుణాలు తీరుస్తారు. చర్చలు ఫలిస్తాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:13/06/23

DAY - SINGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 687967
2nd Prize Rs.7000/- 95296
3rd Prize Rs.3500/-
05470 15048 18659 49889 58178
58781 68549 82490 84521 88212
4th Prize Rs.200/-
1305 2261 2516 3030 6277 7453 7579
8587 9138 9600
5th Prize Rs.100/-
0000 2121 3207 3486 5408 6093 7575
7620 8554 9871
6th Prize Rs.50/-
0051 1339 2950 4156 6418 7993 8784
0111 1484 3024 4198 6432 7999 8785
0150 1596 3083 4410 6575 8029 8795
0160 1605 3098 4606 6862 8152 9073
0211 1626 3265 4614 6958 8164 9145
0616 1630 3335 4712 6962 8298 9253
0679 2010 3352 4753 7035 8299 9293
0711 2268 3370 5164 7150 8340 9562
0737 2367 3376 5407 7248 8352 9763
0850 2717 3456 5502 7279 8386 9984
1035 2785 3692 5530 7346 8520
1149 2863 3904 5721 7614 8535
1192 2887 3917 5875 7761 8543
1206 2915 3979 6153 7787 8606
1223 2922 4081 6204 7800 8707

DAY - KUIL SERIES Dr No:191
1st Prize Rs.100000/- 877321
2nd Prize Rs.7000/- 46895
3rd Prize Rs.3500/-
25179 39912 49054 60228 60776
68137 72126 75384 76121 95992
4th Prize Rs.200/-
0221 0320 2200 3416 3599 4782 5078
6534 6813 9359
5th Prize Rs.100/-
1164 2471 3111 4410 4811 5132 5318
6870 7154 8556
6th Prize Rs.50/-
0110 1489 3263 4666 6346 7802 8950
0367 1698 3366 4778 6363 7935 9010
0384 1841 3386 4783 6488 7964 9011
0556 1989 3407 5040 6500 8042 9095
0855 2007 3418 5138 6613 8190 9217
0856 2022 3426 5144 6756 8205 9527
0993 2065 3560 5252 6919 8308 9690
1023 2207 3630 5334 7112 8396 9702
1073 2221 3986 5390 7352 8418 9752
1099 2551 4024 5404 7463 8518 9763
1108 2565 4073 5450 7465 8531
1124 2594 4081 5505 7525 8647
1365 2685 4151 5538 7768 8712
1398 2739 4339 5646 7782 8818
1418 3249 4623 5970 7796 8936

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:13/06/23

DAY - ROSA SERIES Dr No:191
1st Prize Rs.100000/- 248934
2nd Prize Rs.7000/- 59865
3rd Prize Rs.3500/-
18542 25427 44691 54169 59812
64456 64535 82560 86702 93191
4th Prize Rs.200/-
0477 0774 1094 1162 2115 3081 4008
4390 5718 9036
5th Prize Rs.100/-
0677 0925 1118 1848 2045 2091 4346
5346 5535 8014
6th Prize Rs.50/-
0012 1196 1954 3389 5390 7562 8947
0066 1226 2083 3797 5472 7629 8960
0143 1286 2094 4231 5650 8033 9160
0308 1297 2122 4268 5888 8044 9371
0410 1359 2240 4288 5917 8153 9409
0465 1364 2242 4470 6117 8185 9437
0572 1443 2247 4554 6145 8246 9480
0631 1447 2250 4599 6168 8291 9664
0743 1529 2453 4618 6327 8329 9801
0792 1531 2664 5027 6973 8516 9895
0853 1663 2865 5045 7043 8595
0908 1681 2939 5200 7106 8610
0909 1691 3106 5247 7121 8699
0935 1699 3174 5270 7404 8720
0973 1833 3364 5336 7456 8757

DAY - DEAR SERIES Dr No:191
1st Prize Rs.100000/- 724586
2nd Prize Rs.7000/- 83327
3rd Prize Rs.3500/-
21052 30171 37100 42243 57983
74708 84868 89739 89844 90672
4th Prize Rs.200/-
1003 1727 3559 3870 4486 6747 8067
8273 9175 9321
5th Prize Rs.100/-
0741 1073 1179 1180 1867 4238 5540
6077 7050 7473
6th Prize Rs.50/-
0276 1906 3525 4836 5784 7501 9241
0429 1913 3596 4907 5892 7779 9297
0484 1929 3597 4929 5904 7781 9356
0486 1970 3744 4953 6260 7891 9377
0801 1988 3758 5168 6363 7892 9549
0916 2120 3815 5169 6453 8052 9599
1070 2194 3959 5201 6636 8105 9755
1131 2727 4018 5203 6669 8147 9799
1189 2757 4075 5308 6785 8278 9808
1300 2767 4139 5337 7236 8285 9940
1529 2937 4163 5384 7242 8517
1566 3052 4470 5389 7342 8594
1623 3076 4665 5651 7425 8883
1746 3163 4700 5688 7485 9086
1771 3343 4714 5757 7488 9187

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:13/06/23

DAY - THANGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 371749
2nd Prize Rs.7000/- 32668
3rd Prize Rs.3500/-
19455 28488 41583 46088 51798
60620 68973 70603 75487 98713
4th Prize Rs.200/-
0963 1514 1608 4743 5468 6928 7250
7852 8316 9409
5th Prize Rs.100/-
1020 1714 2148 2641 4186 4602 4979
5246 8245 9272
6th Prize Rs.50/-
0018 1244 3482 4698 6150 7397 9228
0061 1265 3525 4714 6186 7561 9255
0240 1887 3674 4762 6235 7586 9283
0245 2069 3696 4874 6248 7990 9325
0312 2170 3758 4926 6583 8091 9384
0411 2201 3786 5106 6589 8431 9407
0458 2607 4079 5225 6590 8466 9577
0509 2611 4084 5459 6690 8608 9676
0521 2654 4118 5546 6707 8640 9705
0565 2746 4276 5554 6746 8819 9742
0609 2754 4335 5639 6816 8871
0822 2840 4408 5765 6994 8879
0878 2882 4434 5814 7132 8905
0967 3236 4514 5925 7217 8982
1092 3455 4696 6002 7220 9145

DAY - VAIRAM SERIES Dr No:50
1st Prize Rs.50000/- 558173
2nd Prize Rs.7000/- 83108
3rd Prize Rs.3500/-
01556 39584 39781 44184 47166
62405 63418 70878 87832 90893
4th Prize Rs.200/-
1484 2104 3342 4796 4866 5412 6495
6586 7105 9741
5th Prize Rs.100/-
1485 5011 5032 5163 5521 6629 7268
7843 8420 9756
6th Prize Rs.50/-
0180 1645 3836 5429 6454 7382 8587
0414 1671 4107 5518 6494 7479 9091
0501 1888 4323 5569 6562 7507 9201
0513 1981 4342 5675 6590 7593 9211
0592 2189 4498 5790 6595 7616 9316
0621 2524 4529 5878 6737 7928 9341
0773 2563 4673 5997 6823 7968 9439
0846 2808 5061 6125 6889 8042 9828
0913 2861 5231 6130 7047 8052 9844
1313 2945 5241 6149 7052 8126 9869
1376 3058 5283 6162 7133 8184
1410 3133 5289 6299 7270 8276
1433 3545 5335 6339 7310 8294
1459 3678 5404 6400 7329 8373
1550 3684 5407 6428 7359 8569

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:13/06/23

DAY - NALLANERAM SERIES Dr No:191
1st Prize Rs.50000/- 137363
2nd Prize Rs.7000/- 33682
3rd Prize Rs.3500/-
04489 11807 31010 32091 34119
39114 41557 48675 49584 72025
4th Prize Rs.200/-
0401 4402 4548 4767 5779 6443 6921
7458 8158 9933
5th Prize Rs.100/-
0258 1105 1979 2032 2812 3443 3787
5677 8412 9192
6th Prize Rs.50/-
0003 1548 2282 3723 5105 6851 8783
0072 1561 2362 3845 5146 7116 8857
0191 1574 2527 3948 5348 7118 8859
0544 1603 2590 3974 5455 7264 9174
0550 1664 2720 4053 5493 7282 9298
0571 1818 2848 4217 5567 7299 9709
0617 1865 2871 4298 5624 7412 9856
0630 1872 2944 4347 5861 7605 9878
0834 1938 3062 4350 6068 7609 9935
0847 1967 3179 4425 6162 7865 9946
1244 2004 3257 4736 6199 8045
1332 2164 3369 4948 6250 8233
1343 2174 3535 4971 6320 8665
1346 2179 3679 5006 6475 8678
1372 2225 3693 5056 6516 8712

DAY - MANI SERIES Dr No:50
1st Prize Rs.50000/- 588431
2nd Prize Rs.7000/- 03948
3rd Prize Rs.3500/-
03521 11230 18751 39099 46285
66886 77937 79119 80316 86680
4th Prize Rs.200/-
0266 1164 1403 1681 2937 4769 5043
5152 5740 7088
5th Prize Rs.100/-
1570 3509 3512 4766 5903 7527 8521
8667 9170 9638
6th Prize Rs.50/-
0242 1271 2446 4581 5835 7318 8905
0289 1283 2626 4683 5911 7539 8916
0301 1333 3153 4909 5934 7590 8973
0329 1345 3355 5004 5952 7595 9061
0444 1364 3683 5041 6059 7600 9185
0498 1533 3794 5067 6113 7720 9206
0500 1646 3868 5122 6265 7784 9395
0543 1656 4027 5173 6311 7909 9443
0622 1725 4085 5209 6629 7993 9769
0635 1847 4110 5260 6661 8422 9816
0709 1921 4175 5461 6966 8468
0749 2258 4370 5617 7054 8583
0768 2301 4397 5634 7104 8606
0988 2306 4433 5759 7170 8645
1068 2437 4477 5834 7211 8795

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:13/06/23

DAY - KUMARAN SERIES Dr No:191
1st Prize Rs.50000/- 175837
2nd Prize Rs.7000/- 58729
3rd Prize Rs.3500/-
06469 06536 10666 15358 17034
27164 36715 70660 81360 89592
4th Prize Rs.200/-
0244 0525 0610 1040 3889 4908 5996
6364 8238 9735
5th Prize Rs.100/-
0222 3030 4307 6637 7060 7372 7412
7485 8407 8408
6th Prize Rs.50/-
0100 1611 3192 4488 5541 7070 8552
0423 1762 3218 4664 5644 7195 8620
0503 1908 3318 4701 5715 7255 8742
0513 1938 3329 4719 5774 7261 8896
0527 1966 3377 4725 5803 7322 8988
0594 2018 3929 4741 5950 7386 9139
0876 2051 3954 4753 6034 7457 9192
0993 2116 4028 4962 6130 7595 9509
1324 2204 4038 4973 6221 7608 9529
1329 2307 4140 4998 6252 8068 9664
1395 2379 4196 5112 6285 8075
1425 2540 4268 5204 6607 8186
1428 2860 4360 5274 6690 8459
1498 3156 4371 5425 6716 8515
1589 3185 4376 5510 6768 8532

DAY - VISHNU SERIES Dr No:191
1st Prize Rs.50000/- 432941
2nd Prize Rs.7000/- 46565
3rd Prize Rs.3500/-
01607 06257 16761 29498 50450
61138 63721 74104 83990 88568
4th Prize Rs.200/-
0532 3131 3813 4096 5381 6119 7229
7825 8043 8463
5th Prize Rs.100/-
0119 1279 1577 2768 2797 2958 3510
5058 7219 8596
6th Prize Rs.50/-
0118 1754 3790 5294 6572 7975 9435
0458 1854 3814 5372 6707 7993 9738
0577 2316 3833 5449 6766 8359 9816
0638 2360 3945 5607 6847 8497 9833
0666 2413 4292 5804 6983 8648 9860
0693 2550 4428 5871 7073 8754 9876
1001 2843 4566 5956 7197 8923 9885
1059 2940 4629 6033 7284 8935 9916
1096 2954 4632 6097 7375 9017 9939
1100 3094 4635 6183 7626 9041 9976
1147 3506 4744 6229 7676 9075
1253 3535 4756 6266 7768 9089
1453 3555 4921 6308 7770 9162
1515 3645 5002 6441 7784 9279
1646 3707 5023 6474 7895 9369

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:13/06/23

SWARNALAXMI SERIES Dr No:191
1st Prize Rs.50000/- 351236
2nd Prize Rs.7000/- 51803
3rd Prize Rs.3500/-
16152 27575 38694 49377 51426
62513 73533 84213 84621 95411
4th Prize Rs.200/-
1471 2197 4493 5756 6559 6678 6803
7260 7271 8868
5th Prize Rs.100/-
2257 4579 4805 5479 5799 5863 7123
7920 7965 8766
6th Prize Rs.50/-
0088 0899 2098 3693 4943 6978 8978
0093 1008 2103 3850 4952 7455 9069
0208 1039 2119 3934 5050 7482 9285
0211 1153 2218 4037 5113 7530 9325
0287 1316 2252 4131 5194 7690 9511
0306 1344 2295 4156 5423 7774 9579
0342 1417 2349 4166 5489 7782 9584
0416 1508 2521 4307 5754 7977 9860
0426 1664 2906 4346 5802 8311 9917
0521 1769 2928 4431 6261 8436 9957
0600 1867 3139 4489 6328 8452
0607 1909 3235 4532 6491 8500
0756 1910 3273 4549 6847 8712
0775 1928 3398 4591 6883 8717
0827 2018 3655 4897 6932 8752

DAY - LION SERIES Dr No:50
1st Prize Rs.50000/- 126896
2nd Prize Rs.7000/- 24903
3rd Prize Rs.3500/-
15416 26470 37583 48606 59114
59997 61905 72822 83424 94475
4th Prize Rs.200/-
3728 5916 7832 7879 8024 8953 9026
9542 9639 9873
5th Prize Rs.100/-
0045 1429 1640 3308 3816 7888 8880
9322 9606 9702
6th Prize Rs.50/-
0072 1617 3529 5344 6466 7606 9446
0232 1636 3531 5724 6567 7648 9523
0263 1955 3697 5792 6735 7778 9586
0492 1971 3721 5795 6736 7938 9603
0674 2048 3739 5825 6830 8093 9661
0718 2103 3835 5829 6893 8103 9738
0725 2290 3873 5971 7012 8218 9765
0779 2450 4009 6004 7034 8309 9769
0803 2554 4057 6116 7049 8370 9813
0928 2644 4110 6118 7088 8687 9868
1024 2941 4460 6149 7151 8708
1172 3080 4620 6236 7175 8724
1274 3088 4761 6264 7357 8738
1347 3276 4832 6288 7449 8979
1409 3288 5229 6329 7569 9067

# ఆలయంలో తోపులాట నియంత్రణ!

## ధ్వజస్తంభం దాటి వెండివాకిలి నుండి ఒకే వరుసలో భక్తులకు అనుమతి

### సాఫీగా వెంకన్నను దర్శించుకునేలా ఏర్పాట్లు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల ఆలయం లోపలకు చేరుకునే వేలాదిమంది భక్తులు ప్రశాంతంగా, సాఫీగా శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు క్యూలైన్లను అమలుచేస్తున్నారు. ఆలయంలో ధ్వజస్తంభం దాటుకున్న తరువాత వెండివాకిలి మీదుగా బంగారువాకిలి నుండి జయవిజయుల వరకు అమలుచేస్తూన్న మహాలఘు దర్శనంలో ఆనందనిలయంలో కొలువైన దివ్య మంగళవిగ్రహ రూపాన్ని దర్శించుకునేలా చక్కగా క్యూలైన్లను నిర్వహిస్తున్నారు. ఇదివరకు ఆలయం లోపలకు ప్రవేశించే క్యూలైన్లలో మహద్వారం ప్రవేశగేట్ వద్ద నుంచి బంగారువాకిలిలో చివరకు ఆలయంలోపల మహాలఘు దర్శనంలోనూ భక్తుల మధ్య తోపులాట ఒక ఎత్తయితే విధుల్లో ఉండే సిబ్బంది క్షణకాలం పాటు కూడా స్వామివారిని భక్తులు వీక్షించే అవకాశం లేకుండా లాగేసేవారు. అయితే గత మూడురోజులుగా వెంకన్న ఆలయం లోపల స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అమలుచేస్తున్న క్యూలైన్ల నిర్వహణ విధానంతో సామాన్యభక్తులు కూడా సంతృప్తికరంగా ఏడుకొండలవాడిని దర్శించుకుని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తిరుమల ఆలయంలో భక్తుల మధ్య తోపులాటతో చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆలయంలోపల తోపులాట లేకుండా చూడాలని పదేపదే పలువురు భక్తులు ప్రతినెలా జరిగే "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమానికి ఫిర్యాదు చేశారు.

దీనిపై తీవ్రంగా పరిగణించిన ఇఒ ధర్మారెడ్డి స్వయంగా ఆలయంలోపల సామాన్యభక్తుల దర్శనాల సమయంలో క్యూలైన్లను పరిశీలించారు. ఉదయం వేళ విఐపి బ్రేక్ దర్శనాలు పూర్తయిన తరువాత మిగిలిన 300 రూపాయలు ఆన్‌లైన్, ఆర్జితసేవలు, కల్యాణోత్సవసేవ గృహస్థభక్తులు, టైమ్‌స్లాట్ సర్వదర్శనం, దివ్యదర్శనంతోబాటు సాధారణ సర్వదర్శనం భక్తులు అందరికీ జయవిజయుల వరకే (మహాలఘుదర్శనం)లోనే ఇష్టదైవాన్ని దర్శించుకునే భాగ్యం కల్పిస్తున్నారు. భక్తుల మధ్య తోపులాట నియంత్రించలేక పోతుండటం గమనించారు. దీన్ని పూర్తిస్థాయిలో నియంత్రించడానికి ధ్వజస్తంభం దాటుకున్న తరువాత వెండివాకిలి నుంచి బంగారువాకిలి వరకు క్యూలైన్లను ఒకవరుసలోనే భక్తులను పంపుతున్నారు. దీంతో బంగారువాకిలిలో భక్తులు తోపులాటలేకుండా....విధుల్లో ఉండే శ్రీవారిసేవకులు, టిటిడి ఉద్యోగులు కూడా భక్తులను చేయిపట్టి లాగకుండా "కదలండి,కదలండి"అంటూ కోరుతున్నారు. దీనివల్ల సామాన్యభక్తులు మహాలఘులో అయినా ప్రశాంతంగా వెంకన్నను వీక్షించే భాగ్యం కలుగుతోంది. గత వారంరోజులుగా తిరుమలకు చేరుకుని ఇష్టదైవమ్ గోవిందుడిని దర్శించుకున్న భక్తుల సంఖ్యను గమనిస్తే పరిస్థితి అర్థమవుతుంది. జూన్ 4వతేదీ ఆదివారం 87,434మంది భక్తులు దర్శనం చేసుకోగా, 5న 79,974మంది, 6న 78,030మంది, 7వతేదీ 75,229మంది, 8న 70,160, 9వతేదీ 74,502మంది, 10వతేద 88,626 మందికి దర్శనంచేయించగా 11వతేదీ ఏకంగా 92,238మంది భక్తులను దర్శనం చేయించుకునేలా ఆలయ వర్గాలు చూశారు. గంటకు 4,500 మంది వరకు భక్తులను అనుమతించి దర్శనం చేయిస్తున్నా దేశవిదేశాల నుంచి తరలివస్తున్న భక్తులకు సకల సౌకర్యాలు కల్పించి, చక్కటి దర్శనం చేయించడమే తమ ప్రధాన ఉద్దేశ్యమని ఇఒ ధర్మారెడ్డి ఆలయ అధికారులకు సూచించారు. ప్రస్తుతం వేసవిసెలవులు కావడంతో,ఓ వైపు ముగింపుకు చేరుకున్నా ఏడుకొండలపై భక్తజనం రద్దీ తగ్గలేదు. మంగళవారం కూడా సర్వదర్శనానికి 24గంటలు సమయం కేటాయిస్తున్నారు. సాయంత్రం వరకు 43వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఆలయంలోపల భక్తుల మధ్య తోపులాట లేకుండా ఇఒ ధర్మారెడ్డి పర్యవేక్షణ చేస్తూ సూచనలు ఇస్తుండటం విశేషం.



## కరెన్సీనోట్ల అలంకరణలో తాతయ్యగుంట గంగమ్మ

**తిరుపతి,జూన్ 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నగర గ్రామదేవత తాతయ్యగుంటగంగమ్మ మంగళవారం ఉదయం కరెన్సీ నోట్ల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గంగమ్మతల్లికి వేడుకగా జాతర ముగిసిన తరువాత ఐదువారాలు పాటు తిరుపతి జిల్లానుంచేగాక చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,తమిళనాడు,కర్నాటక ప్రాంత భక్తులు తిరుపతికి చేరుకుని గంగమ్మకు తమ మొక్కులు చెల్లించుకుంటారు. జాతర ముగిసిన తరువాత నాల్గవ మంగళవారం కావడం,వేసవిసెలవులతో భక్తులు ఉదయంనుంచే గంగమ్మఆలయానికి చేరుకున్నారు. అమ్మవారిని అభిషేకం దర్శనం అనంతరం ఆలయ అర్చకులు, ఇఒ ఎం.మునికృష్ణయ్య విశేషంగా అలంకరించారు. ప్రత్యేకంగా కరెన్సీ నోట్లతో అలంకరించి ఉదయం 6.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు అమ్మవారి దర్శనం చేయించారు. పెద్దసంఖ్యలో భక్తులు గంగమ్మను దర్శించుకుని పొంగళ్లుపెట్టి తమతమ మొక్కులు తీర్చుకున్నారు.

## సిఎం జగన్‌ను కలుసుకున్న పశ్చిమగోదావరి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ



సిఎం జగన్‌తో పశ్చిమ గోదావరి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ

**విజయవాడ,మే13,ప్రభాతవార్త ప్రతినిధి:** పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ నూతన చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయిన గంటా పద్మశ్రీ సిఎం జగన్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.తనకు అత్యంత గౌరవనీయ బాధ్యతను అప్పగించినందుకు పద్మశ్రీ సిఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మహిళల సాధికారత పట్ల, వారిని పాలనలో భాగస్వామ్యం చేసేందుకు సిఎం జగన్ క్రియాశీలకంగా అమలు చేస్తున్న కార్యచరణ పట్ల ఆమె సంతోషాన్ని వ్యక్తం చేసారు.తనను ఎంతో ప్రేమతో, నమ్మకంతో జెడ్పీ చైర్మన్ నియమిస్తారని ఉహించలేదన్నారు.ఆమె సిఎం జగన్‌కు పుష్పగుచ్చాన్ని సత్కరించారు. మహిళలు అన్ని రంగాల్లో సమున్నత స్థాయిలో ఉంచాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని సిఎం జగన్ పద్మశ్రీతో అన్నారు. కార్యనిర్వాహణలో మహిళలు చురుగ్గా వ్యవహరిస్తారన్నారు.

పద్మశ్రీకుడా తన జిల్లా పరిధిలో అభివృద్ధి లక్ష్యాలను సాధించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాల ఫలాలు అందరికి అందే విధంగా కృషి చేయాలన్నారు. దెందులూరు శాసనసభ్యుడు కోఠారు అబ్బయ్య చౌదరి, గంటా పద్మశ్రీ కుటుంబసభ్యులు సిఎం జగన్‌ను కలుసుకున్న వారిలో ఉన్నారు.



## దేశం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించా

### శ్రీవారి సేవలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

**తిరుమల, జూన్ 13ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలుతో సంతోషంగా జీవించాలని ప్రార్థించినట్లు కేంద్ర వాణిజ్యపరిశ్రమలు, ఆహార ప్రజా పంపిణీశాఖల మంత్రి పీయూష్‌గోయల్ తెలిపారు. దేశంలో పేదప్రజల, వలసకార్మికుల కోసం కేంద్రం ఉచిత రేషన్‌బియ్యం అందిస్తోందన్నారు.

కుటుంబ సమేతంగా తిరుమలకు చేరుకున్న కేంద్రమంత్రి గోయల్ కుటుంబంతో కలిసి మంగళవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. ధ్వజస్తంభం మొక్కి వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

## వేంకటేశ్వరస్వామి దర్శనం సంతోషకరం

### జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్

**తిరుమల,జూన్ 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠవాసుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే మనసు ఆనందంగా ఉంటుందని, దేవదేవుని ఆశీస్సులు అందుకున్నట్లు జాతీయ మీడియా సలహాదారుడు దేవులపల్లి అమర్ తెలిపారు. అందరికీ మంచి జరగాలని వేడుకున్నా నన్నారు. కుటుంబసభ్యులతో కలిసి మంగళవారం ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన అమర్‌కు టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయం లోపల తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏఎన్‌యు విసి



గవర్నర్ జస్టిస్ నజీర్ అహ్మద్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న విసి ప్రొఫెసర్ రాజశేఖర్, అధికారులు

### వర్సిటీ ప్రగతి నివేదికలు అందజేత

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్13, ప్రభాతవార్త:** రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సలర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్‌ను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్, రెక్టార్ ప్రొఫెసర్ వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీసి రాజశేఖర్ వర్సిటీ ప్రగతిని తెలిపే నివేధికను గవర్నర్‌కు వివరించారు. వర్సిటీలో ఉన్నత విలువలతో కూడిన విద్యా బోధన, నాణ్యమైన పరిశోధనలు, విద్యార్థులను వినూత్న ఆలోచనలవైపు నడిపేలా శిక్షణ ఇస్తున్నట్లు గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులను ఉద్యోగాల కల్పనవైపు నడిపేలా పాఠ్య ప్రణాళిక రూపకల్పన చేసినట్లు వివరించారు. వర్సిటీలోని అన్ని విభాగాల్లో ఆధునిక వసతులు, స్మార్ట్ క్లాస్‌రూమ్స్,గ్రంథాలయాలు ఉన్నాయని, విద్యార్థులకు ఉచితంగా ఇంటర్నెట్ సౌకర్యాం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

గడిచిన 3ఏళ్లలో 150కి పైగా ర్యాంకులు సాధించిన వర్సిటీగా ఏఎన్‌యు గుర్తింపు పొందిందన్నారు. ఉన్నత విద్యాసంస్థలకు ముఖ్యమైన 2023 ద ఇంపాక్ట్ ర్యాంకింగ్‌లో యూనివర్సిటీ రాష్ట్రంలో మొదటిస్థానంలో నిలిచిందని ఆయనకు వివరించారు. విద్యార్థుల ఉన్నతికి, నూతన పరిశోధనవైపు పరిశోధకులను నడిపిస్తున్నట్లు వీసి పేర్కొన్నారు. అలాగే దూరవిద్యా కేంద్రం దేశంలోనే ఉత్తమ దూరవిద్య సేవలు అందించే వాటిల్లో 3వ స్థానంలో నిలిచిందని గవర్నర్‌కు వివరించారు. అనంతరం వర్సిటీ రూపొందించిన ప్రగతి నివేదికను గవర్నర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ వర్సిటీ అభివృద్ధిని వివరించిన అధికారులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మోడీ విధానాలకు నిరసనగా జూలై 18న ఢిల్లీలో జాతీయ సదస్సు

### సిఐటియు జాతీయ అధ్యక్షురాలు డా॥హేమలత



**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూన్ 13 ప్రభాతవార్త:** మోడీ ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, విద్యుత్ రంగాలను ప్రైవేటీకరణ పేరుతో అమ్మకానికి పెట్టడాన్ని నిరసిస్తూ జూలై 18వ తేదీ ఢిల్లీలోని హరికిషన్ సింగ్ సూర్జిత్ భవన్‌లో జాతీయ సదస్సును నిర్వహించనున్నట్లు సిఐటియు జాతీయ అధ్యక్షురాలు డా॥హేమలత ప్రకటించారు.తిరుపతిలో జరుగుతున్న సిఐటియు రాష్ట్ర కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని ప్రసంగించారు.దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తాజాగా రైల్వే రంగాన్ని అమ్మకానికి పెట్టిందని,విద్యుత్ రంగంలో సమాజానికి దుష్పరిణామాలు కలిగించే విధంగా అమ్మకానికి నెట్టడాన్ని నిరసిస్తూ, దేశవ్యాప్తంగా ఉద్యమాలకు సిఐటియు పిలుపునివ్వడం జరిగిందన్నారు. జూలై 18 తరువాత దేధవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలను చేపట్టి ఆగస్టు 9 నుండి 14 వరకు దేశంలోని అన్ని జిల్లాల్లో కనీసం రెండు రోజుల నుండి వారం రోజుల వరకు ధర్నాల నిర్వహణకు పులుపునిస్తున్నామన్నారు.

దేశంలో మతం పేరుతో ఉద్రిక్తలను రెచ్చగొట్టి తద్వారా లబ్ధి పొందాలనుకుంటున్న బిజెపి ప్రయత్నాలు విఫలమవుతున్నాయని,దీనికి నిదర్శనమే నిన్నటి కర్ణాటక ఫలితాలన్నారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకోకుంటే ప్రభుత్వరంగం దేశంలో అదృశ్యమవ్వడం ఖాయమన్నారు.అలా జరగకూడదనుకుంటే అన్ని స్థాయిల్లోని కార్మికులు,కష్టజీవులు ఒక్కటయ్యి కేంద్ర ప్రభుత్వ విధానాలపై పెద్దఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు.అనంతరం సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులకు ద్రోహంచేసిందని మండి పడ్డారు. ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్‌చేస్తామని హామీఇచ్చి, నేడు కుంటిసాకులు చెబుతున్నారని దుయ్యబట్టారు.

## 29నుండి చతుర్వేద హవనం

### 35మంది రుత్వికులు వారం రోజులు కార్యక్రమం



**తిరుమల,జూన్ 13ప్రభాతవార్తప్రతినిధి:** లోక శ్రేయస్సు కాంక్షిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం మైదానంలో ఈనెల 29వతేదీ నుండి శ్రీనివాస చతుర్వేద హవనం"నిర్వహిస్తోంది. ధార్మికసంస్థ ఆధ్వర్యంలో తొలిసారి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విజయవంతం చేసే దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. వారంరోజులు పాటు జరిగే ఈ చదుర్వేద హవనం సదస్సుకు దాదాపు 35మంది రుత్వికులు పాల్గొంటున్నారు. ఈ ఏర్పాట్లపై టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, రాజమండ్రికి చెందిన వేద భాష్య ప్రముఖులు చిత్రావూరు రామశర్మ, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, చీఫ్ ఆడిట్ అధికారి శేషశైలేంద్ర, ఉన్నత వేదాధ్యయనసంస్థ ప్రత్యేక అధికారి విభీషణశర్మ, హెచ్‌డిపిపి ప్రోగ్రామ్స్ అధికారి రాజగోపాలరావుతో సమీక్షించారు. ఈ వారంరోజుల కార్యక్రమానికి హాజరవుతున్న 35 మంది రుత్వికులకు వసతి, భోజన సదూపాయాలు ఎస్వీవేదవిశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేయాలని సూచించారు. హోమం నిర్వహణకు అవసరమైన ద్రవ్యాలు ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. వేదిక నిర్మాణం పనులు వేగంగా జరగాలన్నారు. సాయంత్రంవేళ భక్తుల కోసం వేదప్రవచనాలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటుచేసేలా కార్యాచరణ రూపొందించాలన్నారు.

## మంత్రి ఉషాశ్రీ చరణ్ నాయకత్వంలో మేము పని చేయం

### మంత్రి పట్ల వ్యతిరేక గళం వినిపించిన వైఎస్సార్సీ లోకల్ నాయకులు

### లోకల్ అభ్యర్థికే టికెట్ ఇవ్వాలంటూ డిమాండ్

**కళ్యాణదుర్గం, జూన్ 13 ప్రభాతవార్త :** కళ్యాణదుర్గం నియోజకవర్గంలో మంత్రి ఉషాశ్రీ చరణ్ పై వ్యతిరేక గళం వినిపించారు. వైసీపీలో లోకల్ నాయకులు. దీంతో కళ్యాణదుర్గం నియోజకవర్గం వైసీపీలో లోకల్ వర్సెస్ నాన్ లోకల్‌గా మారింది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మంత్రి ఉషాశ్రీ చరణ్‌పై వైసీపీ సీనియర్ నేత బోయతిప్పేస్వామి, నారాయణపురం వెంకటేష్, కురుబ సంఘం నాయకులు దొనస్వామి, కోనాపురం గంగాధర్, గోళ్ల సూరి రేవన్నలు తిరుగుబాటు చేశారు. పార్టీ కోసం కష్టపడ్డ ద్వితీయ శ్రేణి నాయకులపై అక్రమ కేసులు బానాయించి పార్టీకి దూరం చేసిందంటూ మంత్రిపై మండిపడ్డారు. నీ అంత పాలనకు అడ్డు వస్తారనే భయంతో ద్వితీయ శ్రేణు నాయకులను పార్టీకి దూరం చేస్తున్నారని విమర్శించారు.

కర్ణాటకలోని రౌడీ ఇజాన్ని కళ్యాణదుర్గంలో చూపిస్తూ.. ప్రజలను గుప్పెట్లోకి పెట్టుకోవాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. వైఎస్సార్సీ ప్రభుత్వంరావడానికి ఆనాటి టిడిపి నాయకులతో కేసులు పెట్టించు కోని జీవితాలను జైలుపాలు చేసుకున్నమాపై మంత్రి ప్రతాపం చూపించార న్నారు. టిడిపి నుంచి వచ్చిన మంత్రికి వైఎస్సార్సీ నాయకుల కష్టాలు ఎలా తెలుస్తా యన్నారు. వైఎస్ జగన్‌ను సీఎంగా చూడాలనే పార్టీ స్థాపించినప్పటి నుంచి ఇప్పటి వరకు పనిచేశామని, తీరా ప్రభుత్వం వచ్చాక అక్రమ కేసులతో పార్టీ క్యాడర్‌ను నిర్వీర్యం చేసిందంటూ ఆరోపించారు.

## తెలుగు జాతికి వెలుగు దివిటి పట్టిన యుగపురుషుడు ఎన్టీఆర్

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న వెంకయ్యనాయుడు

**వెంకటాచలం(నెల్లూరు), జూన్ 13 ప్రభాతవార్త:** ఎన్టీఆర్ స్ఫూర్తి కాలానికి సినిమాలకు రాజకీయాలకు అతీతమైనదని తెలుగు జాతికి వెలుగు దివిటీలు పట్టిన ధీరుడిగానే కలకాలం ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వెంకటాచలం స్వర్ణభారత్ ట్రస్ట్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రములో వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ స్ఫూర్తిని ముందుతరాలకు అందజేయటమే నిజమైన నివాళి అన్నారు.ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు పేరు రూపం మార్పుతో నేటికి సుపరిపాలనలో భాగస్వామ్యం అవుతున్నాయి.చక్కని రూపమే కాదు అంతకు మించిన వాచకం తెలుగుబాష తమిద్దరని దగ్గర చేసిందన్నారు.మ్రాత బాషను కాపాడుకోవడం తెలుగు మాట్లడటం తెలుగు జాతికి వెలుగులు నింపారన్నారు. మహిళల సాధికారిత కోసం ఎన్టీఆర్ చేసిన కృషి ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకుంటారన్నారు. రెండు రూపాయలు కిలో బియ్యంపేదలకు పక్కా గృహాలు, ఉపాధి హామీ, పింఛన్, సగం ధరకే జనతా వస్త్రాలు, చిన్న, సన్న కారుకు తక్కువ ధరకే విద్యుత్ మండల కేంద్రములో వైద్యం విద్య, మధ్యాహ్న భోజనం పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. సుప్రసిద్ధ దర్శకుడు కోదండరామిరెడ్డి, చెర్మన్ కామినేని శ్రీనివాసరావు మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రతిభా పురస్కారాలు**

స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ప్రతి ఏడాది ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ మార్కులు సాదించి విద్యార్థులకు నగదు మెమెంటో అందజేసి సత్కరిస్తారు.జిల్లాలో 54 మంది విద్యార్థులకు పదో తరగతిలో ప్రదమస్థానంలో నిలివడంతో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు విద్యార్థులకు నగదు అందజేశారు.కురిచర్లపాడుకు చెందిన తెజశ్వనికి రత్న కళశాల విద్యాలయం సంస్థ వారు ఉచితన విద్యను అందించేందుకు ముందుకు వచ్చారు.ఎన్టీఆర్ పాటలతో అలరింపజేశారు.

## చంద్రబాబు ట్రాప్‌లో బిజెపి, జనసేన

**తిరుమల,జూన్ 13ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు మేనిఫెస్టో చిత్తుకాగితంతో సమానమని, చంద్రబాబు ట్రాప్‌లో బిజెపి,జనసేన పడినా రాష్ట్రప్రజలు మాత్రం జగన్‌నే కోరుకుం టున్నారని రాష్ట్రసాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. జనసేన పవన్ వారాహి అయినా ..ఏ రాహి అయినా గోదావరిలో కలవడం ఖాయవిమన్నారు. మేనిఫెస్టో అంటే అర్థం తెలియని వాడు చంద్రబాబు అని విమర్శించారు. చంద్రబాబు కుయుక్తులకు బిజెపి పడిపోయిందని, టిడిపి నుంచి బిజెపిలోకి దొంగచాటుగా వెళ్లిన వారే బిజెపిని మోసం చేస్తున్నారని తీవ్రంగా దుయ్యబట్టారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్యశాఖ
టెండరు నోటీసు
నెం.02/2023-24 తేదీ: 08.06.2023
ఉపకార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుద్ధ్య ఉప విభాగం-II గుంటూరు వారి కార్యాలయము పరిధిలో జి.జి.ఎం.పి నిధులు నుండి గడపగడపకు మన ప్రభుత్వం పనులకు సంబంధించిన 5 పనులకు అంచనా విలువ: .17.00 లక్షలకు టెండర్లు పిలువబడుచున్నవి. టెండర్ షెడ్యూలు కొరకు దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరి తేదీ: 21.06.2023 సా.5 గం.వరకు. ఇతర వివరాలను ఈ కార్యాలయములో పొందగలరు.
సం/-. ఉపకార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుద్ధ్య ఉప విభాగం-II, గుంటూరు.
DIPR.No. 9802/CL/Advt/1/1/2022-23 తేది:13.06.2023

గ్రంథాలను పఠించడం కంటే మనుషులను చదవడం ఎంతో అవశ్యకం.

-రోష్ ఫోకాల్డ్

# మిస్టరీగా మిస్సింగ్ కేసులు!

దేశంలో నేరాలతోపాటు పెరిగిపోతున్న మిస్సింగ్ కేసుల పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. దేశవ్యాప్తంగా వేలాది మంది అదృశ్యమైపోతున్నారు. దశాబ్దాల తరబడి కూడా వారి ఆచూకీ లభ్యంకావడం లేదు. ఈ కేసుల దర్యాప్తుల్లో పోలీసులు అంతగా శ్రద్ధచూపడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలుగురాష్ట్రాల్లో పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ఇటీవల న్యాయస్థానాల దృష్టికి కూడా ఈ విషయం వచ్చింది. మిస్సింగ్ కేసులపై ఎందుకు సమగ్రమైన చర్యలు తీసుకోలేకపోతున్నారని పోలీసులను తెలంగాణ హైకోర్టు ప్రశ్నించింది. గత ఐదేళ్లల్లో ప్రభుత్వ లెక్కల ప్రకారం ఎనిమిదివేల మందికిపైగా అదృశ్యమైపోయారని ఆ మేరకు కేసులు కూడా నమోదయ్యాయని వారిలో ఎస్సీ,ఎస్టీ, బిసివర్గాలకు చెందినవారే అధికంగా ఉన్నారని దాఖలైన పిటిషన్‌ను గతంలో తెలంగాణ హైకోర్టు విచారించింది. ఒక్క తెలంగాణలోనే కాదు పొరుగునున్న ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా రానురాను మిస్సింగ్ కేసులు పెరిగిపోతున్నాయి. కొన్ని సందర్భాల్లో బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకొని దేశంలోని అనేక కోర్టులు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చినసందర్భాలున్నాయి. కోర్టులు జోక్యం చేసుకున్నప్పుడు పోలీసులు ఆగమేఘాలపై ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేయించి తప్పిపోయిన వారిని న్యాయస్థానాల్లో హాజరుపరిచిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. గతంలో హైదరాబాద్ ఒక యువతి అదృశ్యమైపోతే పోలీసుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో ఆ యువతి తండ్రి హైకోర్టులో 'హెబియస్ కార్పస్' పిటిషన్ దాఖలు చేయడంతో డిజిపి స్వయంగా కోర్టుకు వచ్చి జవాబు చెప్పుకోవాల్సిన పరిస్థితిఏర్పడింది. అయితే ఎంతోకాలంగా అదృశ్యమైన ఆ యువతి కోర్టు హాలులో ప్రత్యక్షమైంది. న్యాయస్థానాలు జోక్యం చేసుకుంటేనే ఫలితం ఉంటుందనే విశ్వాసం సాధారణ ప్రజల్లో పెరిగిపోతున్నది. అనారోగ్యంతోనో, ప్రమాదాల్లోనో, ఇతర కారణాలతో మరణిస్తే కుటుంబ సభ్యులకు బాధ ఉంటుంది. కానీ కాలం గడిచే కొద్దీ రోజువారీ కార్యక్రమాల్లో నిమగ్నం కావడం, ఇతర పనుల ఒత్తిడితో క్రమేపీ ఆ బాధను మరిచిపోతారు. ఆ వ్యక్తిలేని లోటును పూర్తిగా మరిచిపోతారని చెప్పలేం కానీ మృతిచెందిన వ్యక్తుల జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటారు. కొన్ని వర్గాల్లో అయితే చనిపోయిన రోజును గుర్తుంచుకొని తిథిలాంటి కార్యక్రమాలు, పిండప్రదానాలు చేసుకుంటారు. కొందరు పెద్దలు, ప్రముఖులు, నాయకులు అయితే ఈ వర్ధంతి కార్యక్రమాల పేరున సభలు, సమావేశాలు పెట్టి వారి తీపిజ్ఞాపకాలను గుర్తు చేసుకుంటారు. కానీ ఎవరైనా ఆకస్మికంగా అదృశ్యమైతే ఏళ్లతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతన మాటల్లో వర్ణించలేం. చనిపోయారో,బతికి ఉన్నారో తెలియదు. బతికి ఉంటే ఎలా ఉన్నారు? ఎలాంటి కష్టాలు అనుభవిస్తున్నారు. తిరిగివస్తారో రారో తదితర ఆలోచనలతో ఆ కుటుంబం అనుభవించే మానసిక క్షోభ వర్ణనాతీతం.ఇక మరికొందరు అయితేగుడులు,గోపురాల చుట్టూ తిరుగుతుంటారు. కన్పించిన ప్రతిస్వామికి, బాబాలకు మొక్కుతుంటారు.వారు చెప్పేదంతా అమలు చేస్తుంటారు. ఇందుకు ఎన్ని వ్యయప్రయాసలు పడుతున్నారో చెప్పలేం. పోలీసుల దృష్టికి రాకుండా ఎన్నో కేసులున్నాయి. కొన్ని ప్రాంతాల్లో గ్రామాల్లో యువతీ యువకుల అదృశ్యం గురించి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనుకంజ వేస్తున్నారు. ఆ అదృశ్యం అటుంచి తీవ్రవాదులతో కలిసి ఉంటారనే అనుమానంతో మిగిలిన కుటుంబ సభ్యులను వేధింపులకు గురిచేస్తారనే భయంతో ఫిర్యాదు చేయడానికి కూడా కొందరు ముందుకు రావడం లేదు. ఇలా ఎన్నో కేసులు నమోదు కావడం లేదు. నమోదైన కేసులు కూడా పోలీసులు అంతగా పట్టించుకోవడంలేదు. వారికిఉన్న పనులు, ఒత్తిడి, ప్రాధాన్యతల దృష్ట్యా వీటిపై దృష్టి సారించలేకపోతున్నారు. అసలే సిబ్బంది కొరతతో ఉన్న పోలీసు విభాగానికి నేరాలతోపాటు ముఖ్యంగా అన్నింటికంటే మించి విఐపి భద్రత లాంటి కార్యక్రమాలు పెరగడంతో వీటిపై శ్రద్ధచూపే సమయం కానీ, అవకాశం కానీ లేకుండాపోతుంది. ఎవరైనా విఐపిలో లేక వారి కుటుంబ సభ్యులో మిస్సయినప్పుడు ప్రత్యేకశ్రద్ధ తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కనపడినా ఫలితం లేకుండాపోతున్నది. చాలా కాలం క్రితం సీనియర్ కాంగ్రెస్ నేత జి.వెంకటస్వామి మనువడు అదృశ్యమైన కేసును రాష్ట్ర పోలీసులు ప్రతిష్టాకరంగా తీసుకొని దర్యాప్తు కొనసాగించారు. ఫలితం లేకపోవడంతో ఆ తర్వాత ఆ కేసును సిబిఐకి అప్పగించారు. ఇంతవరకు ఆచూకీ లేదు. సాక్ష్యాత్తు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభలో సెక్షన్ ఆఫీసర్‌గా ఉన్నఅధికారి 1990లో అదృశ్యమైతే ఇంతవరకు ఆచూకీ లేదు. ఎంసెట్ టాప్ ర్యాంకర్లు, వైద్య, ఇంజినీరింగ్ అభ్యసిస్తున్న ప్రతిభా వంతులైన విద్యార్థులు నలుగురు అదృశ్యమై రెండు, మూడు దశాబ్దాలు దాటిపోతున్నా ఇప్పటికీ వారుఏమ య్యారో తెలియదు. ట్రాన్స్‌పోర్టు విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా పదవీవిరమణ చేసిన సైదులు అదృశ్యమైపో యారు.ఆయన సోదరీ, కుటుంబ సభ్యులు కాలికి బలపంకట్టుకొని హోంమంత్రి, ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులచుట్టూ తిరిగినా ఇప్పటికీ ఆచూకీ లేదు.ఇలాంటి కేసులు ఎన్నో మిస్టరీగా మిగిలిపోతున్నాయి.ఆ కుటుంబాలు అను భవిస్తున్న బాధ వర్ణనాతీతం. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. దీనికి ప్రత్యేకంగా ఒక సెల్‌ను ఏర్పాటు చేయడంతోపాటు చట్టానికి మరింత పదును పెట్టాలి.

ఆశ ఉత్తర ధృవం, విధి దక్షిణ ధృవం. ఈ రెండింటి మధ్య ఎగిరిపడే ప్రహసనమే మానవుడు.



బాలగంగాధర్ తిలక్

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పింట్రో

## ప్రజావాక్కు



### భారత్ మేల్కొనాలి

తాజాగా భారత వైద్య పరిశోధనా మండలి ఆధ్వర్యంలో జరిగిన ఒకపరిశోధనాపత్రం ప్రముఖఅంతర్జాతీయ పత్రిక లాన్‌సెట్‌లో ప్రచురితమైంది.దానిప్రకారం భారత్‌లో ఇప్పుడున్న మధుమేహ వ్యాధిగ్రస్తులు 10 కోట్లమంది. మరికొద్ది కాలంలో ఆ వ్యాధిబారిన పడబోయే రిస్క్ ఉన్నవారు (సాధారణం కన్నా ఎక్కువ బ్లడ్‌షుగర్ కలిగి ఉన్నవారు ప్రీ డయాబెటిక్స్)13 కోట్ల మంది.ఈ వ్యాధి మాత్రమే కాకుండా స్థూలకాయం, అధిక రక్తపోటు, రక్తంలో ఎక్కువ కొలెస్ట్రాల్ ఉన్నవారు ఈ దశాబ్దంలో ఎక్కువ సంఖ్యలో నమోదయ్యారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం రానున్న ఏడేళ్లలో భారత్ అదనంగా ఆరు లక్షల కోట్ల రూపాయల్ని ఈ వ్యాధుల వల్ల నష్టపోతుంది. ఈ నివేదికల్లో అంకెలపై భేదాభిప్రాయాలు ఎవరికైనా ఉండొచ్చు. కానీ అందరూ అంగీకరించేది ఒకటే. అదేమిటంటే భారత్ ప్రపంచ మధుమేహ కేంద్రంగా మారిందని, జీవనశైలి వ్యాధులు అంటురోగాల కన్నా ఎక్కువగా విజృంభిస్తున్నాయని, ఇది భయపడాల్సిన విషయం. ఇక ధైర్యం పొందాల్సిన విషయం ఏమిటంటే సరైన ప్రణాళికతో ఈస్థితినుండి బయట పడొచ్చు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### సెలవులు పొడిగించాలి

తెలంగాణలో సోమవారం నుండి బడులు ప్రారంభం అయ్యాయి. తీవ్రఎండలకు విద్యార్థులు తక్కువగా బడులకు వస్తున్నారు. వేడి వడగాలుల ప్రభావంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉక్కిరిబిక్కిరి అవుతూ ఉన్నారు. సుమారు 48 డిగ్రీల వరకుఉష్ణోగ్రత నమోదు అవుతూఉంది. తీవ్ర ఉక్కపోత మధ్య ఇబ్బందులు పడే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. పక్క రాష్ట్రంలో ఎండల తీవ్రతకు ఒంటిపూట బడులు పెట్టారు. వాతావరణం చల్లబడే వరకు మన రాష్ట్రంలో కూడా ఒంటిపూట బడులు లేదా వారం రోజుల పాటు సెలవులు ప్రకటించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలరెడ్డిజిల్లా

### బదలీలు చేయాలి

రాష్ట్రప్రభుత్వం పరిధిలోపనిచేస్తున్న ఉద్యోగులు చాలా మంది తమ ప్రాంతాలకు వెళ్లి,ఇతర జిల్లాల్లో పనిచేస్తున్నారు. కన్నవారిని, కుటుంబ సభ్యులను వదలి చాలా దూరం వెళ్లి పని చేస్తూ ఇబ్బందులకు గురవుతున్నారు. చాలా మనోవేదనను చెందుతున్నారు. తాము ఒక చోట, తమ కుటుంబ సభ్యులు మరో చోట ఉన్నారని తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారు. ఇలా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులపై పూర్తి స్థాయిలో దృష్టిపెట్టాలి. ఇలా ఇబ్బందులకు గురవుతున్న వారిని కనీసం ఉమ్మడి జిల్లాలకు అయినా బదలీ చేస్తే బాగుంటుంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### అశ్లీలతను అరికట్టాలి

ప్రస్తుతం ఒటిటిల హవా కొనసాగుతోంది. ఒటిటిలు వచ్చాక ప్రజలు సినిమాలని సినిమా థియేటర్‌కి వెళ్లి చూడడం తగ్గించివేసి కుటుంబ సమేతంగా ఇంట్లోనే చూడడం ప్రారంభించారు. ఒటిటిలకి సెన్సార్ కట్‌లు లేకపోవడం వల్ల తమ వ్యూవర్‌షిప్ కోసం సినిమాలని, వెబ్‌సిరీస్‌లను అశ్లీలతతో కూడిన అలాగే అసాంఘిక కార్యకలాపాలతోకూడిన కంటెంట్‌తో డైరెక్ట్‌గా రిలీజ్ చేస్తున్నారు.ఇలాంటివాటిని కుటుంబ సమేతంగా చూసేటప్పుడు చాలా ఇబ్బందిగా ఉంటుంది. స్మార్ట్‌ఫోన్ వచ్చాక ప్రపంచం మొత్తం అరచేతిలోకి వచ్చేసింది. ఇప్పుడు పిల్లలు, పెద్దలు అని తేడాలేకుండా ప్రతి ఒక్కరి చేతిలోకి స్మార్ట్‌ఫోన్ వచ్చేసింది. ఇటువంటి బోల్డ్ కంటెంట్‌తో కూడిన సినిమాలు, వెబ్‌సిరీస్‌లని ఒటిటిలలో చూడడం వల్ల పిల్లలు పెడదారి పట్టే అవకాశం ఉంది. కాబట్టి ఒటిటిలని సెన్సార్ షిప్ పరిధిలోకి తెచ్చి అశ్లీలతను అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-బోయ వీరస్వామి, సోగనూర్, కర్నూలు

### పార్టీలకు మిగిలేది ఆశాభంగమేనా!

కర్ణాటకలో ఎన్నికలకు ముందు బిజెపి ప్రభుత్వం తీవ్ర ప్రజావ్యతిరేకతను ఎదుర్కొంది. బొమ్మై పాలన అధ్వాన్నంగా ఉంది. కర్ణాటక కమిషన్‌ల రాష్ట్రంలో పేరుపడిపోయింది. ఇవికాక ఆ రాష్ట్రంలో ఒకసారి గెలచిన పార్టీ వరసగా రెండోసారి గెలచిన దాఖలాలు లేవు.కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ విజయం సాధించడానికి ఇలా ఎన్నో కారణాలున్నాయి. కానీ తెలంగాణలో పరి స్థితి అలాలేదు. సంక్షేమ పథకాలకు మరోపేరులా చేసారు కెసిఆర్. కర్ణాటకలో బిజెపికి ఉన్నంత ప్రజావ్యతిరేకత టిఆర్ ఎస్‌కి లేదు.కర్ణాటకలోఉన్న సాంప్రదాయం తెలంగాణలోలేదు. ఇప్పటికెటిఆర్ వరుసగా రెండుసార్లు ఎన్నికల్లో గెలిచింది. గ్రూపు గొడవలు,కొట్లాటలతో సతమతవుతున్న కాంగ్రెస్, తెలం గాణకు ఏమీచేయని,ఏమీవ్వని బిజెపిలు అధికారంలోకి ఎలా వస్తాయి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### కష్టాల్లో పాడి రైతులు!

రాష్ట్రవ్యాప్తంగా పశు సంవర్ధక శాఖలో ముప్పైవేల పోస్టులు భర్తీకావల్సి ఉంది.నాలుగు సంవత్సరాలుగా ఖాళీలభర్తీకి రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టకపోవడంతో పశువులకు వైద్యం అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మరోవైపు పశువుల బీమా బకాయిలు రూ.200 కోట్లకు చేరుకున్నాయి. సహకార పాల డైరీలకు పాలు విక్రయించే పాడి రైతులకు లీటరుకు నాలుగు రూపాయల సబ్సిడీ ఇస్తామన్న హామీ అటకెక్కించారు. దాణా, గడ్డి ధరలు పెరిగి పాడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

-జి.వెంకటేశ్, నల్గొండ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మద్దతు ధర రైతులకు ఊరట కల్పించేనా?

దళారుల దోపిడీ నుంచి రైతాంగాన్ని విముక్తిచేసేందుకు 1966-67వార్షిక సంవత్సరంలో మొదటిసారి కేంద్ర ప్రభుత్వం పంటలకు మద్దతు ధరలు ప్రకటిస్తున్నట్లు చెప్పింది. వాస్తవ పంట వ్యయానికి అనుగుణంగా ఎప్పుడు ఏ ప్రభుత్వం మద్దతు ధరలను ప్రకటించలేదు. అందువలన అవి రైతాంగ ప్రయోజనాలను కాపాడలేకపోయాయి. ఏ పార్టీ ప్రభుత్వం కూడా తాము ప్రకటించే మద్దతుధరలకు చట్టబద్ధత కల్పించడం కానీ, పంటల కొనుగోళ్లకు బాధ్యత వహించడం కానీ చేయలేదు. మార్కెట్లో మద్దతు కన్నా పంటల ధరలు తగ్గినప్పుడు ప్రభుత్వమే భారత ఆహారసంస్థ (ఎఫ్‌సిఐ) ద్వారా పంటలు కొనుగోలు చేయిస్తానని చెప్పినా ఆచరణలో ఉద్దేశపూరితంగా విఫలమయ్యాయి. ఎఫ్‌సిఐ నామమాత్రపు కొనుగోళ్లకే పరిమితమైంది. పంటల అమ్మ కాలకు ప్రైవేట్ వ్యాపారులే రైతులకు శరణ్యమైనారు.

బొల్లిముంత సాంబశివరావు

కేంద్ర ప్రభుత్వం మరోసారి మద్దతు ధరల మాయాజాలానికి తెర లేపింది. 2023-24 సంవత్సరానికి 23 పంటలకు మద్దతు ధరలను ప్రకటించింది. చెప్పిన మాట ప్రకారం సేద్యపు ఖర్చులపై అదనంగా 50 శాతం మద్దతు ధర ప్రకటించింది. ఫలితంగా ఈ మద్దతు ధరలతో రైతాంగం నష్టపోవడం, అప్పులపాలై సంక్షోభంలో కొట్టుమిట్టాడటం, ఆత్మహత్యలపరంపర కొనసాగడం ఎక్కువ అవుతుందేగాని తగ్గదు. వ్యవసాయమంత్రిత్వ శాఖ విభాగం కమిషన్ ఫర్ అగ్రికల్చర్ కాస్ట్స్ అండ్ ప్రైసెస్ సిఫార్సుల ఆధారంగా కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలను ప్రకటించింది. దేశవ్యాప్తంగా వ్యవసాయ ఖర్చులను తీసుకుని వాటి సరాసరి లెక్కించి కేంద్రానికి ధరల సిఫార్సులను నివేదిస్తుంది. తక్కువ పంట ఖర్చులను పరిగణనలోకి తీసుకుని ధరలను సిఫార్సులు చేయడంగానే ఉంటుంది. కనీసం ఈ సిఫార్సులను గాని, రాష్ట్రాలు పంపే సిఫార్సులను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా ఇష్టానుసారంగా మద్దతు ధరలను కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్నది. మద్దతు ధరలకు గీటురాయిగా కేంద్రం తీసుకుంటున్న పంట ఖర్చులకు వాస్తవ, ఖర్చులకు చాలా వ్యత్యాసం ఉంది. ఎ2 విధానం ప్రకారం విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు,కూలి, లీజుకి తీసుకునే భూమి, ఇంధనం నీటిపారుదల ఖర్చులు, పంట ఖర్చులుగా పరిగణించబడుతుంది.ఎ2+ఎఫ్‌ఎల్‌లో, ఎ2లో చేర్చని కుటుంబ ఖర్చు కూడా కలిగి ఉంటుంది. సి2 పద్ధతి అనేది ఎ2+ఎఫ్‌ఎల్‌పై అద్దెలు, యాజమాన్యంలోని భూమిపై స్థిర, మూలధనంపై వడ్డీ కూడా కలిపి మద్దతు ధర నిర్ణయించడం.కేంద్ర ప్రభుత్వం ఎ2 ఖర్చులలో భూమి అద్దె మినహాయించి మిగతావి పంట ఖర్చులుగా తీసుకుని మద్దతు ధరలను ప్రకటిస్తున్నది. ఎకరా వరి సేద్యపు ఖర్చుదాదాపు 35వేలు.దీనిసగటు దిగుబడి 22క్వింటాళ్లు. క్వింటా ఉత్పత్తి ఖర్చు 1600.దీనిపై 50 శాతం అదనంగా పెంచి మద్దతు ధర ప్రకటిస్తే 2400గా ఉండాలి. ప్రభుత్వం మాత్రం క్వింటా మేలురకం వరికి ఉత్పత్తి ఖర్చు 1470 రూపాయలుగా నిర్ణయించి దానిపై 50 శాతం పెంచి మేలు రకం ధాన్యానికి 2203 నిర్ణయించింది. సాధారణ రకానికి 2183 మద్దతు ధర ప్రకటించింది. ఎ2+ఎఫ్‌ఎల్ ప్రకారం ఎ2లో కలపని కౌలు ఖర్చు 15వేలు కలిపితే ఎకరా వరి పంట ఖర్చు 50 వేలు. క్వింటా వరి ఉత్పత్తి ఖర్చు రూ.2272. దానిపై 50 శాతం పెంచితే 3336 మద్దతు ధర ప్రకటించాలి. సి2 ప్రకారం ఎ2+ఎఫ్‌ఎల్‌లో కలపని అద్దెలు, అప్పులపై వడ్డీలను పంట ఖర్చులో అదనంగాఉంటుంది. ఈ వడ్డీ 8వేల దాకా ఉంటుంది. దీని ప్రకారం ఉత్పత్తి ఖర్చు 58వేలు. దాని ప్రకారం క్వింటా ఉత్పత్తి ఖర్చు 2636 రూపాయలు.దానిపై యాభైశాతం కలిపితే 3954 రూపాయలు మద్దతు ధర ఉండాలి. తెలంగాణలో ఎకరా పత్తి పంట సాగు వ్యయం 40వేలు కాగా, సగటు దిగుబడి ఏడు క్వింటాళ్లు. క్వింటా ఉత్పత్తి ఖర్చు 5,900 రూపాయలు.దీనిపై యాభై శాతం పెంచితే 7958 రూపాయల మద్దతు ధర ఉండాలి. కౌలు చెల్లింపు 12వేలు కలిపితే వడ్డీలు ఐదువేల కలిపితే సేద్యపు ఖర్చు 53,400గా ఉంది. దీని ప్రకారం క్వింటా ఉత్పత్తి ఖర్చు 7628 రూపాయలు. దీనికి 50 శాతం కలిపితే 11,442 రూపాయలు మద్దతు ధరగా ఉండాలి. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొడవు పింజ పత్తికి 7020, మీడియం పత్తికి 6620 రూపాయలు. మిగతా పంటలకు కూడా ఈ విధంగానే కేంద్రం మద్దతు ధరలు ప్రకటించడం జరిగింది. ఈ వాస్తవాన్ని గమనిస్తే సేద్యానికి వాస్తవంగా రైతాంగం పెట్టేపెట్టుబడికి, ప్రభుత్వం నిర్ణయించిన పెట్టుబడికి చాలా ఎక్కువ తేడాఉన్న వాస్తవాన్ని గమనిస్తే కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర మోసం వలన రైతాంగం ఎంతగా నష్టపోతుందో అర్థమవుతుంది. దళారుల దోపిడీ నుంచి రైతాంగాన్ని విముక్తి



చేసేందుకు 1966-67 వార్షిక సంవత్సరంలో మొదటిసారి కేంద్ర ప్రభుత్వం పంటలకు మద్దతు ధరలు ప్రకటిస్తున్నట్లు చెప్పింది. వాస్తవ పంట వ్యయానికి అనుగుణంగా ఎప్పుడు ఏ ప్రభుత్వం మద్దతు ధరలను ప్రకటించలేదు. అందువలన అవి రైతాంగ ప్రయోజనాలను కాపాడలేకపోయాయి. ఏ పార్టీ ప్రభుత్వం కూడా తాము ప్రకటించే మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించడం కానీ, పంటల కొనుగోళ్లకు బాధ్యత వహించడం కానీ చేయలేదు. మార్కెట్లో మద్దతు కన్నా పంటల ధరలు తగ్గినప్పుడు ప్రభుత్వమే భారత ఆహారసంస్థ (ఎఫ్‌సిఐ) ద్వారా పంటలు కొనుగోలు చేయిస్తానని చెప్పినా ఆచరణలో ఉద్దేశపూరితంగా విఫలమయ్యాయి. ఎఫ్‌సిఐ నామమాత్రపు కొనుగోళ్లకే పరిమితమైంది. పంటల అమ్మకాలకు ప్రైవేట్ వ్యాపారులే రైతులకు శరణ్యమైనారు. తమ ఇష్టానుసారంగా ధరలు వ్యాపారులు ఇవ్వడం వలన రైతాంగం తీవ్రంగా నష్టపోయారు. కేంద్ర ప్రభుత్వం పంటల కొనుగోళ్లకు తిలోదకాలు ఇచ్చింది. ఎఫ్‌సిఐ ధాన్యం కొనుగోళ్ల నుంచి తప్పుకుంది. ప్రజాపంపిణీ వ్యవస్థకు అవసరమైన బియ్యాన్ని మిల్లుల నుండి తీసుకుంటున్నది. పంటల కొనుగోళ్ల నుంచి వైదొలగడానికి రైతాంగ ప్రయోజనాలను దెబ్బతీసే మూడు వ్యవసాయ చట్టాలను చేసి తీవ్ర వ్యతిరేకత రావడంతో వాటిని ఉపసంహరించుకున్నట్లు ప్రకటన చేయక తప్పలేదు. మద్దతు ధరలకు చట్టబద్ధత గురించి పరిశీలించేందుకు కమిటీ వేస్తానని చెప్పి ఇప్పుడు దాని ఊసే ఎత్తడం లేదు. ప్రతి సంవత్సరం పంట ఖర్చులు పెరుగుతూనే ఉన్నాయి.1956లో ఎకరా పంట ఖర్చు 152 రూపాయలు. నేడు 35వేల రూపాయలు. 1956 దిగుబడి తక్కువగా ఉన్న రైతాంగం జీవనం సాఫీగానే సాగింది. ఇప్పుడు దిగుబడులు బాగా పెరిగినా, రైతాంగ జీవితం కల్లోల భరితంగా మారింది. అందుకు కారణం పంట ఖర్చులు పెరగడం, న్యాయమైన ధరలు లభించక సేద్యం గిట్టుబాటు కాక రైతాంగం అప్పుల్లో కూరుకుపోతున్నారు. కేంద్ర నాయకత్వం ఎన్డీయే కూటమి మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని చెప్పి అందుకు విరుద్ధంగా రైతాంగ వ్యతిరేక విధానాలు అమలు జరుపుతున్నది. ఫలితంగా వ్యవసాయం నష్టంగా మారి రైతాంగం అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఇదే కేంద్ర ప్రభుత్వం 2022 నాటికి రైతులకు ఇచ్చిన 'కానుక'. దేశవ్యాప్తంగా ప్రతి రైతుపైన దాదాపు లక్ష రూపాయల అప్పు ఉంది. ఆంధ్రప్రదేశ్ తలసరి రైతాంగం అప్పు 2,45,554గా ఉన్నట్లు పార్లమెంట్‌లో వ్యవసాయ శాఖమంత్రి ప్రకటించారు. తెలంగాణ రైతాంగ తలసరి అప్పులు 1,52, 121 రూపాయలు.ఆ తర్వాత స్థానంపంజాబ్‌ది. దేశంలోని ఎనిమిది రాష్ట్రాల్లో రైతుల తలసరి అప్పు లక్షపైగా ఉంది. ఈ అప్పులు తీర్చడానికి ఉన్న కొద్దిపాటి సేద్యపు భూమి, ఇతర ఆస్తులు అమ్మినా అప్పులు తీరక, బ్యాంకు అధికారుల, వడ్డీ వ్యాపారులు పెట్టే వేధింపులు, అవమానాలు భరించలేక, అప్పులు తీర్చేమార్గం కానరాక, రైతాంగం బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. గత 18 సంవత్సరాల కాలంలో 3 లక్షల 50వేల మంది రైతులు బలవన్మరణాల పాలయ్యారు. 1995-2014 మధ్య 2,96,438 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. 2018-20 సంవత్సరాల మధ్య 17వేలమంది రైతులు ఆత్మహత్యలకు గురయ్యారు. రోజూ 30మంది రైతులు ప్రాణాలు కోల్పోతున్నారు.2.6కోట్ల మంది వ్యవసాయ కూలీలు దుర్భర జీవితాలు గడుపుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్నది. ప్రతి సంవత్సరం వందలాది రైతులు ప్రాణాలు కోల్పోయారు. దేశంలో సరళీకరణ ఆర్థికవిధానాల అమలు, ప్రపంచ వాణిజ్య ఒప్పందం, వ్యవసాయ ఒప్పందాలను ఆమోదించడంతో దేశీయ వ్యవసాయరంగంలోకి, సామ్రాజ్యవాదులు, ముఖ్యంగా అమెరికా, దాని అనుబంధ సంస్థలు ప్రవేశించడానికి భారత పాలకులు దేశ తలుపులు బార్లా తెరిచారు. వాటి విత్తనాలు, ఎరువులు, తెగుళ్లు దేశంలోకి దిగుమతి కావడం, తెగుళ్ల నివారణకు ఆ సంస్థ పురుగుమందుల విక్రయాలు విపరీతంగా పెరగడంతో రైతాంగానికి సేద్యం మోయలేని భారంగాతయారైంది. మన వ్యవసాయరంగాన్ని సంక్షోభంలోకి నెట్టి ఆహారధాన్యాలకు తనపై భారతదేశం ఆధారపడేలా చేసుకునేందుకు ప్రపంచ మార్కెట్లో దాని ఆహార ఉత్పత్తులు చౌకగా లభ్యమయ్యేలా చేస్తున్నది. అందుకు భూ ఎస్టేట్‌దారులకు పెద్దఎత్తున సబ్సిడీలు అందిస్తున్నది. ఒక్కో భూ ఎస్టేట్‌దారులకు యేటా లక్షల దాకా సబ్సిడీ అందిస్తున్నది. చిన్న రైతులకు మాత్రం నామమాత్రపు సబ్సిడీనే లభిస్తున్నది. యూరోపియన్ యూనియన్ ఉమ్మడి బడ్జెట్‌లో 40 శాతం వ్యవసాయ సబ్సిడీలకు కేటాయిస్తున్నది. భారత రాజ్యాంగానికి ప్రభు త్వం ఇస్తున్న సబ్సిడీ 16వేలు మాత్రమే.

# యుద్ధనీతి గీత దాటుతున్న పుతిన్


బుమరెడ్డి

ఫిబ్రవరి 24, 2022న ప్రారంభమైన రష్యా-ఉక్రెయిన్ యుద్ధం 470 రోజులు దాటుతూ ఏడాదిన్నర కాబోతున్న తరుణంలో రోజురోజుకు తీవ్రరూపం దాల్చి భీకరంగా కొనసాగుతూ యుద్ధనీతిని మంటగలిపి మానవత్వాన్ని మాయం చేస్తూ సాగుతున్న విషయం మనకు తెలుసు. దక్షిణ ఉక్రెయిన్ ప్రాంతంలోని నైపర్ నదిపై 68ఏళ్ల క్రితం నిర్మితమైన కఖోవ్కా డ్యామ్ జూన్ 06, 2023న పేల్చివేయబడడంతో రానున్న రోజుల్లో ఉక్రెయిన్ ప్రజానీకం అత్యంత ప్రమాదకర మానవీయ, పర్యావరణ సంక్షోభంలోకి నెట్టబడినట్లు నిపుణుల అభిప్రాయాలతో స్పష్టం అవుతున్నది. ప్రస్తుతం రష్యా సైన్యం ఆధీనంలో ఉన్న ఉక్రెయిన్‌లోని 2000 చదరపు కిలోమీటర్ల నీటి సంపద కలిగిన అతిపెద్దదైన డ్యామ్‌గా కఖోవ్కా జలాశయానికి పేరుంది. డ్యామ్ పేలిపోవడంతో లోతట్టు ప్రాంతాలకు చెందిన 20వేలకు పైగా సామాన్య జనం నిరాశ్రయులై ఆవాసాలు, రహదారులు, 55వేల హెక్టార్ల అడవులు, హరిత క్షేత్రాలు, ముఖ్యమైన చిత్తడి నేలలు, మౌలిక వసతుల నిర్మాణాలను క్షణాల్లో కోల్పోవలసి వచ్చింది. కఖోవ్కా డ్యామ్ పేలక ముందు 19 ఘనపు కిమీ నీటి నిలువ ఉండగా నేడు కొద్దిపాటి నీరు మాత్రమే మిగిలి ఉంది. దాదాపు ఏడు లక్షల ఉక్రెయిన్ వాసులకు తాగు నీరందిస్తున్న డ్యామ్ పేలిపోవడంతో సమీప నగరాలైన ఖెర్సన్, మర్హనెట్స్, పోక్రోవ్ లాంటివి తాగునీటి తీవ్ర కొరతను ఎదుర్కోనున్నాయి. కరెంటు, తాగునీరు, ఆహారం దొరక్క ప్రజలు నిత్యం అలమటిస్తున్నారు. 24 ఫిబ్రవరి 2022 నుంచి నేటి వరకు తొమ్మిదివేల వరకు సామాన్యుల మరణాలు, 15వేలకు పైగా గాయపడడం జరిగింది. ఉక్రెయిన్ సైన్యంలో 20వేల మరణాలు, 1,30,000 మంది గాయపడ్డారు. రష్యాసైనికుల్లో 66,300 మరణాలు, 2,31,700 మంది గాయాలపాలయ్యారు. డ్యామ్ పేలడంతో రానున్న రోజుల్లో సాగు, తాగు నీటికి కరవు ఏర్పడనుంది. డ్యామ్ పేలిన తరువాతి క్షణాల్లో ప్రవహించిన తీవ్ర వరదలకు పంటలు పూర్తిగా కొట్టుకుపోవడం, నేలపై ఉన్న సారవంతమైన మట్టిపొరలు కొట్టుకుపోవడంతో భవిష్యత్తులో అనేక ఏళ్లపాటు పంటలు పండడం ప్రశ్నార్థకంగా మారనుందని పర్యావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. క్షణాల్లో భయంకర వరదలు రావడంతో దాదాపు 1,60,000 జీవరాశులు,20వేల పక్షిజాతుల మనుగడ సంక్షోభంలో పడిందని తెలుస్తున్నది.కఖోవ్కా డ్యామ్‌లోని అనేక జాతుల చేపలు,ఇతర జలచరాలు వరదలో కొట్టుకుపోయి సముద్రలవణ జలంలో కలవడంతో అవి చనిపోవచ్చని విచారం వ్యక్తంచేస్తున్నారు. జీవ వైవిధ్యం దెబ్బతినడంతో పర్యావరణ విపత్తు అంచున దక్షిణం ఉక్రెయిన్ నిలబడి ఉందని హెచ్చరిస్తున్నారు. డ్యామ్ పేల్చివేత వల్ల యూరోప్‌లోని అతిపెద్ద న్యూక్లియర్ పవర్‌ప్లాంట్ జపోరిజియా కఖోవ్కా జలాశయం (150 కిమీదూరంలో ఉన్నం దున) ప్రమాదంలో పడిందని కూడా ఆవేదన వ్యక్తం అవుతున్నది. గత 8నెలలక్రితమే మూసివేసిన ప్లాంట్‌కు అవసరమైన నీరు దొరకని దుస్థితి వచ్చింది. రష్యా పేల్చి వేసి ఉండవచ్చని నమ్ముతున్నవేళ వరదల్లో డ్యామ్‌జలాలు కలుషితమై రానున్న రోజుల్లో తాగునీటి కొరతతోపాటు తీవ్ర అనారోగ్యాలుకూడా రానున్నాయని తెలుస్తున్నది. రానున్న ఏళ్లలో ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కోనున్నారని, నేటికైనా పుతిన్ పుట్టించిన యుద్ధానికి శాశ్వత పరిష్కారం దొరకాలని, మానవీయ విత్తులు నాటాలని కోరుకుందాం.

# రక్తదానం ఆరోగ్యానికి ప్రయోజనకరం

రామ కిష్టయ్య సంగనభట్ల

అన్ని దానాల కంటే ముఖ్యమైనది రక్తదానం. చావుతో కొట్టుమిట్టాడుతున్న మనిషిని బతికిస్తుంది. రక్తం ఎ, ఒ,బి, బ్లడ్ గ్రూపులను కనుగొన్న కార్ల్ లేండ్ స్టీనర్ జ్ఞాపకార్థం ఆయన పుట్టిన రోజైన జూన్ 14న 'ప్రపంచ రక్తదాతల దినోత్సవం' ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో జరుపుకుంటారు. రక్తదాతలకు ధన్యవాదాలు తెలిపేందుకు సురక్షితమైన రక్తం అవశ్యకతను తెలియచేసేందుకు రక్తదాతల నుంచి సేకరించిన రక్తాన్ని భద్రపరిచే విధానాలను మెరుగుపరుచుకునేందుకు 2005లో ఈ కార్యక్రమం ప్రారంభమయింది. ఈ సందర్భంగా రక్తం అంటే ఏమిటి, రక్తదానం ఎలా చేయాలి? ఎవరు చేయాలి. ఎవరు రక్తదానానికి అర్హులు. రక్తాన్ని దానం చేయడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలేమిటి అనే విషయాలను తెలుసుకుందాం.రక్తదానం చేయాలంటే చాలా మంది ముందుకు రారు. రక్తం తగ్గితే తమ ఆరోగ్యానికి ప్రమాదమని భయపడుతుంటారు.అయితే దీనిపై ప్రతిఒక్కరికి అవగాహన రావాలి.ఎంత రక్తం బయటికిపోతే అంత స్వచ్ఛమైన రక్తం మళ్లీ తయారవుతుంది. దీంతో మనిషి మరింత ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. కారల్ ల్యాండ్ స్టీనర్ అనే వైద్యశాస్త్రవేత్త 1900 సంవత్సరంలో రక్తాన్ని తొలిసారిగా వర్గీకరించారు. తన పరిశోధనల్లో నాలుగు రక్త వర్గాలను కొనుగొన్నాడు. అవి ఎ,బి, ఎబి, ఒ అనే వర్గాలుగా విభజించాడు. ఆ తర్వాత వీటిని మళ్లీ ప్రతి గ్రూపులోనూ నెగిటివ్, పాజిటివ్‌గా వర్గీకరణ చేశారు.రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి వీలుకాదు. శరీరంలో అత్యంత కీలకమైన ద్రవరూప కణజాలం రక్తమే. మొత్తం శరీర బరువులో ఎనిమిది శాతం బరువు రక్తానిదే. రక్తాన్ని పరిశీలించాలనుకుంటే పరీక్ష నాళికలో వేసిన కొంత సేపటికే అది మూడు పొరలుగా విడిపోతుంది. ఈ మూడింటిలో ఎక్కువ మందం ఉన్న పొర, ఎండుగడ్డిరంగులో, పారదర్శకంగా పైకి తేలుతూ కనిపిస్తుంది. దీనిని 'ప్లాస్మా' అంటారు. దీని దిగువన అతి తక్కువ మందంతో ఉండే తెల్లటిపొర తెల్లరక్త కణాలు, అట్టడుగున దరిదాపు ప్లాస్మా లేయర్ ఉన్నంత మందంగానూ ఎర్రటిపొర ఎర్రరక్తకణాలుగా గుర్తించవచ్చు. రక్తంలో మొత్తం 4000 విభాగాలున్నా అందులో ముఖ్యమైనవి నాలుగు మాత్రమే. ఇవి ఎముక మజ్జలో ఎప్పటికప్పుడు తయారవుతూంటాయి. అయితే దాతలు ఎవరైనా సరే రక్తాన్ని దానం చేసి, మరొకరి ప్రాణాలను కాపాడొచ్చు. రోగ నివారణ కోసం, ప్రమాదాల సమయంలో, విపత్కర ఆరోగ్య పరిస్థితుల్లో బాధితుల శరీరంలో రక్తం తగ్గినంతగా లేకపోతే మరొకరి నుంచి రక్తాన్ని ఎక్కిస్తుంటారు. ఇలా ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే విధానమే రక్తదానం. ఇలా రక్తదానం చేయడం కేవలం సేవ మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత. రక్తాన్ని తీసుకొనే వ్యక్తిని 'గ్రహీత' అని ఇచ్చే వ్యక్తిని 'దాత' అని అంటారు. 'ఒ'గ్రూప్ రక్తం కలిగిన వారిని 'విశ్వదాత' అని ఎబి గ్రూపుల రక్తం కలిగినవారిని 'విశ్వగ్రహీత' అనిఅంటారు. రక్తం రంగు చూడడానికి అంతా ఒకేలా ఎర్రగా కన్పించినా కొంత మంది రక్తం కొన్ని గ్రూపుల వారికే ఉపయోగపడుతుంది. ఎవరు ఎవరికి రక్తం దానం చేయవచ్చంటే ఎబి గ్రూప్ వారు ఎబిగ్రూప్‌కి, ఎ గ్రూప్ వారు ఎబి గ్రూప్ వారికి, బి గ్రూప్ వారు బి, ఎబి




గ్రూపుల వారికి, 'ఒ'గ్రూప్ వారు ఎ,బి, ఎబి, ఒ గ్రూప్‌ల వారందరికి దానం చేయొచ్చు. అదే విధంగా ఎవరు ఎవరి నుంచి రక్తం తీసుకోవచ్చంటే ఎబి గ్రూప్ వారుఅన్ని గ్రూపుల వారినుంచి, బి గ్రూప్ వారు బి,ఒ, గ్రూపుల వారి నుంచి, ఎ గ్రూప్ వారు ఎ,ఒ గ్రూపుల వారి నుంచి 'ఒ' గ్రూప్ వారు 'ఒ' గ్రూప్ నుంచి మాత్రమే రక్తాన్ని తీసుకోవాలి. తగినంత ఆరోగ్యంగా ఉంటూ 16 నుంచి 60 సంవత్సరాల వయసులోపల ఉన్నవారెవరైనా రక్తదాతలు కావొచ్చు.45 కేజీల కంటే అధిక శరీర బరువు కలిగిన వారు, రక్తపోటు, నాడీరేటు, గుండె కొట్టుకునేస్థితి, సాధారణంగా ఉన్న వారు రక్తాన్ని దానం చేయవచ్చు. ఒక వ్యక్తి ప్రతి 3-4 నెలలకు ఒక్కసారి రక్తాన్ని దానం చేయొచ్చు. 18ఏళ్లు నిండిన వారు జీవిత కాలంలో 168 సార్లు రక్తదానం చేయవచ్చు. ఈ లెక్కన ప్రతి ఒక్కరూ 672 మంది ప్రాణాలు కాపాడొచ్చు. రక్తాన్ని సేకరించిన తర్వాత 35 నుంచి 45రోజుల పాటు నిల్వ చేస్తారు. ఈ రక్తాన్ని మూడు రూపాల్లో విభజిస్తారు. రెడ్‌సెల్స్, ప్లాస్మా, ప్లేట్‌లెట్స్ అనే ఈ మూడు రకాలని ముగ్గురికి వారి వారి అవసరాలను బట్టి అందిస్తారు. రక్తం అవసరమైన వారికే కాదు, దానిని దానం చేసే దాతలకూ ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. రక్తదాతలకు సాటి మనుషుల ప్రాణాలు కాపాడే అవకాశం లభిస్తుంది. ఇది సాటిలేని సంతృప్తిని ఇస్తుంది. రక్తదానం చేసేవారిలో గుండెకు సంబంధించిన రోగాలు వచ్చేప్రమాదం తగ్గుతుంది.తరచూ రక్తదానం చేయడంవల్ల శరీరంలో ఉత్పత్తయ్యే ఇనుము శాతంపూర్తిగా నియంత్రణలో ఉండడమే దీనికి కారణం. రక్తదానం కేన్సర్ బారినపడే అవకాశాల్ని దాదాపుగా తగ్గిస్తుంది. రక్తదానం చేసేవారికి తమ శరీరానికి సంబంధించిన అనేక రకాలైన రక్తపరీక్షలను పూర్తిగా, ఉచితంగా చేసుకునే అవకాశం దొరుకుతుంది. దీనివల్ల రక్తదానం చేసేవారు తమకు తాము ఆరోగ్యవంతులుగా ఉండడానికి తగిన జాగ్రత్తలు తీసుకునే సదుపాయం ఉంది. రక్తదానం చేయడం వల్ల శరీరంలోని కేలరీలు ఖర్చు అవుతాయి. దీంతో బరువు పెరిగే ప్రమాదం నుంచి సులభంగా తప్పించుకోవచ్చు.కొవ్వు తగ్గుతుంది. రక్తపోటు నియంత్రణలోఉండి శరీరం ఫిట్‌గా ఉంటుంది. ఎర్రరక్తకణాల్లో చెడు, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి రక్తదానం చాలా ఉపయోగకరం. శరీరంలో ఇనుము స్థాయిని సమతుల్యం చేస్తుంది. రక్తంలో ఎక్కువగా ఐరన్ ఉంటే గుండెకు హాని చేస్తుంది. కార్డియో వాస్కులర్‌వ్యాధులను నివారించేందుకు రక్తదానం ఉపకరిస్తుంది.యేటా మనదేశంలో నాలుగుకోట్లయూనిట్ల రక్తం అవసరమవుతుంటే అందుబాటులో ఉన్నదికేవలం 40 లక్షల యూనిట్లు మాత్రమే. మానవ రక్తానికి ఎలాంటి ప్రత్యామ్నాయం లేదు. రక్తదానం చేయడమంటే ఓ ప్రాణాన్ని కాపాడడమే. ప్రతీ రెండు సెకన్లకు దేశంలో ఎక్కడోచోట ఒకరికి రక్తం అవసరమవుతుంది. ప్రతిరోజూ కనీసం 38వేల మంది రక్తదాతల అవసరం ఉంది. అత్యధికంగా కోరుకునే రక్తం 'ఒ' గ్రూప్. దేశంలో యేటా కొత్తగా 10 లక్షల మంది కేన్సర్ బాధితులుగా తేలుతున్నారు. కిమోథెరపీ చికిత్స సందర్భంగా తరచూ వారికి రక్తం అవసరం ఉంటుంది. మన శరీరంలో 10 యూనిట్ల రక్తంఉంటే సుమారుగా ఒక యూనిట్ రక్తాన్ని దానం చేయవచ్చు. దానివల్ల దాత శరీరానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఆరోగ్యవంతుడైన దాత ప్రతి 56 రోజులకు ఒకసారి ఎర్ర రక్తకణాలను డొనేట్ చేయవచ్చు. ఆరోగ్యవంతుడైన దాత కనీసం ఏడు రోజుల విరామంతో సంవత్సరానికి 24 సార్లు ప్లేట్‌లెట్స్ దానం చేయవచ్చు.



గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్‌కు వర్సిటీ నివేదిక అందజేసిన వీసి ప్రొఫెసర్ రాజశేఖర్, అధికారులు

గుంటూరు వార్త



## 'ప్రజలపై విద్యుత్ చార్జీల భారం'



**గుంటూరు, జూన్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్ చార్జీల పెంపుదల ధరలను నిరసిస్తూ, గుంటూరు 'తూరు' నియోజకవర్గం పరిధిలో ప్రతిఒక్కరూ తమ అభిప్రాయాన్ని ఓటు ద్వాఆర తెలియాల్సిందిగా 'తూరు' నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జి మహమ్మద్ నశీర్ పేర్కొన్నారు. ఈసందర్భంగా నజీర్ గోడపత్రికను ఆవిష్కరించారు. అధికారంలోకి వచ్చి వెంటనే 4వ విడతలో ఏడు పర్యాయాలుపెంచి సామాన్య ప్రజల నడ్డి విడిచి కార్యక్రమం చేస్తున్నారని దుయ్యబట్టారు. గతప్రభుత్వంలో 5వేల భాగంగా ఒక్కరూపాయి కూడ విడుదల చేయలేదని అన్నారు.క్టస్టర్, యూనిట్ ఇంపార్టెన్స్ తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

### గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో

# ఏఎన్‌యు వీసి భేటీ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్13, ప్రభాతవార్త:** రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సలర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్‌ను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్, రెక్టార్ ప్రొఫెసర్ వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీసి రాజశేఖర్ వర్సిటీ ప్రగతిని తెలిపే నివేధికను గవర్నర్‌కు వివరించారు. వర్సిటీలో ఉన్నత విలువలతో కూడిన విద్యా బోదన, నాణ్యమైన పరిశోధనలు, విద్యార్థులను వినూత్న ఆలోచనలవైపు నడిపేలా శిక్షణ ఇస్తున్నట్లు గవర్నర్ దృష్టికి తీసుకెళ్ళారు. విద్యార్థులను ఉద్యోగాల కల్పనవైపు నడిపేలా పాఠ్య ప్రణాళిక రూపకల్పన చేసినట్లు వివరించారు. వర్సిటీలోని అన్ని విభాగాల్లో ఆధునిక వసతులు, స్మార్ట్ క్లాస్‌రూమ్స్,గ్రంథాలయాలు ఉన్నాయని, విద్యార్థులకు ఉచితంగా ఇంటర్నెట్ సౌకర్యాం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. గడిచిన 3ఏళ్ళలో 150కి పైగా ర్యాంకులు సాధించిన వర్సిటీగా ఏఎన్‌యు గుర్తింపు పొందిందన్నారు. ఉన్నత విద్యాసంస్థలకు ముఖ్యమైన 2023 ద ఇంపాక్ట్ ర్యాంకింగ్‌లో యూనివర్సిటీ రాష్ట్రంలో మొదటిస్థానం లో నిలిచిందని ఆయనకు వివరించారు. విద్యార్థుల ఉన్నతికి, నూతన పరిశోధనవైపు పరిశోధకులను నడిపిస్తున్నట్లు వీసి పేర్కొన్నారు. అలాగే దూరవిద్యా కేంద్రం దేశంలోనే ఉత్తమ దూరవిద్య సేవలు అందించే వాటిల్లో 3వ స్థానంలో నిలిచిందని గవర్నర్‌కు వివరించారు. అనంతరం వర్సిటీ రూపొందించిన ప్రగతి నివేదికను గవర్నర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ వర్సిటీ అభివృద్ధిని వివరించిన అధికారులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సిఎం జగన్‌తో బిసి సంక్షేమ సంఘం నేతల భేటీ

**-ఆగస్టు 7న తిరుపతిలో జాతీయ ఓబిసి మహాసభకు ఆహ్వానం**

**గుంటూరు, జూన్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఎపి బిసి సంక్షేమ సంఘం నేతలు భేటీ అయ్యారు. ఈసందర్భంగా ఆగస్టు 7న తిరుపతిలో జరగబోయే జాతీయ ఓబిసి మహాసభకు ఆహ్వానించారు.. తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాయలంలో అఖిలభారత బిసి ఫెడరేషన్ అధ్యక్షుడు , పూర్వ జాతీయ బిసి కమిషన్ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య, బిసి సంక్షేమ సంఘం జాతాయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావుల నేతృత్వంలో బిసి ప్రతినిధుల బృందం భేటీ అయ్యింది. ఈసందర్భంగా సిఎం జగన్ బిసి సంఘాల నేతలతో అరగంట పాటు చర్చించారు.. ఈసందర్భంగా ఆగస్టు 7న తిరుపతి ఎస్వీయూ స్టేడియంలో జరిగే జాతీయ ఓబిసి మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరావ్వాలని ఈసందర్భంగా సిఎంకు ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం బిసి సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తోందని అభినందించారు. అనంతరం సిఎం జగన్‌కు శాలువాతో, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. అనంతరం బిసినేతలు మీడియాతో మాట్లాడారు.. బిసిలకు జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో వాటా దక్కాలని, చాలా సంవత్సరాలుగా పోరాడుతున్నామని, ప్రస్తుతం ఎపి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బిసిల ఆకాంక్షలకు అనుగుణంగా బిసిలకు సముచిత స్థానం కల్పించి, జనాభా దామాషా ప్రకారం రాష్ట్రమంత్రివర్గంలో, రాజ్యసభ పదవులు, ఎమ్మెల్సీ పదవులు తదితర నామినేటెడ్ పోస్టుల్లో బిసిలకు ఇవ్వటం శుభపరిణామం అనిఅన్నారు. ఇదేవిధంగా బిసి విద్యార్థులకు 100శాతం ఫీజుల రియెంబర్స్‌మెంట్ ఇవ్వటమే కాకుండా బిసి విద్యార్థుల విద్యాభివృద్ధికి వారు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి, పార్లమెంట్‌లో ప్రైవేటు బిల్లు పెట్టిన ఘనత వారికే దక్కుతుందని అన్నారు. ఇదే సమయంలో బిసి కులగణన చపట్టాలని ఎపి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం ఎంతో చారిత్రాత్మక మైందని అన్నారు. ఈ మహాసభకు అన్ని రాష్ట్రాల నుంచి అలాగే ముఖ్యంగా ఎపి, తెలంగాణ రాష్ట్రాల నుంచి వేలాది మంది బిసి ప్రతినిధులు, ఉద్యోగులు, మహిళలు, యువకులు, విద్యార్థులు కుల సంఘాల నేతలు పెద్దఎత్తున హాజరవుతున్నాట్టు తెలిపారు. ఈమేరకు సిఎం జగన్‌ను కలిసినవారిలో బిసి సంఘాల నేతలు ఆల్‌మెన్ రాజు, కుమ్మరి క్రాంతి కుమార్, క్కుచర్ల శ్రీనివాస్, కనకాల శ్యాం కురుమ, తాటికొండ విక్రమ్ గౌడ్, నాగమల్లేశ్వరరావు, నాగరాజు, బిసి రమేష్ గౌడ్, జగదీష్, సచిన్ రాజోలుకర్ తదితరులు మాట్లాడారు.



సిఎం వైఎస్ జగన్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు తదితరులు

# కాలనీ వాసుల సమస్యలు పరిష్కారం చేస్తాం

**- పల్నాడు కలెక్టర్ శివశంకర్ లోతేటి**

**యడ్లపాడు, జూన్ 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెంఘీస్కాన్‌పేట పంచాయితీ పరిధిలోని లెప్రసీ కాలనీను పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మంగళవారం రాత్రి సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు వారి సమస్యలపై జగనన్నకు చెపుదాం కార్యక్రమంలో తెలపటంతో దానిపై క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించేందుకు రావటం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు వినతి పత్రం రూపంలో కలెక్టర్‌కు అందజేసారు. అందులో ప్రధానంగా కాలనీకు త్రాగు నీటి సమస్య ఉందని, దీనికి సంబంధించి ఓవర్ హెడ్ ట్యాంకు ఏర్పాటుచేసి పైపులైన్లు నిర్మించాలని, డ్రైనేజి కాలువలు ఏర్పాటుచేయాలని, చిన్నపిల్లలకు అంగన్‌వాడీ కేంద్రం, వ్యాధిగ్రస్థులకు డ్రసింగ్ చేసుకొనుటకు డ్రసింగ్ రూమ్, కాలనీలో కొందరికి ఆగిపోయిన పింఛన్‌లు తిరిగి మంజూరు చేయాలని, 2009వ సంవత్సరంలో కాలనీలోని 46కుంటుంబాల వారికి 50సెట్లు చోప్పున 23 ఎకరాలు భూమిని పట్టాల రూపంలో అందజేసారని, కానీ నేటికి తమ భూమిని చూపించలేదని, కాలనీకు బరెల్ గ్రౌండ్ ఏర్పాటుకు స్థలం మంజూరు చేయించాలని కోరటం జరిగింది. దీనిపై జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి స్పందించి కాలనీ వాసులు కోరిన విధంగా వారి సమస్యలను వెంటనే సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటుచేసి పరిష్కారం చేయటం జరుగుతుందని, అదేవిధంగా కాలనీలో వాలంటీర్‌ను ఏర్పాటుచేయాలని, గ్రంథాలయం, విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక అధికారులను అదేశించారు. మూడు చక్రాల సైకిల్‌ను దివ్యాంగునికి అందజేసారు. కాలనీవాసులతో మరియు అధికారులతో కలసి కాలనిలో పర్యటించి వారితో కొంతసేపు మమేకమై వారి జీవన విధానాలపై అరాతీసారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజక వర్గ, మండల స్థాయి వివిధ శాఖలకు చెందిన అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



లెప్రసీ కాలనీకు విచ్చేసిన కలెక్టర్ శివశంకర్ లోతేటికి సమస్యలు తెలుపుతున్న కాలనీ వాసులు

## చిన్నారి సాయికి సిఎం జగన్ తక్షణ సహాయం

**నరసరావుపేట, జూన్ 13 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిన్నారి పువ్వాడ సాయికి తక్షణ సహాయం చేశారని, బాలుని సమస్యపై జిల్లా అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చారని కలెక్టర్ ఎల్.శివశంకర్ తెలియజేశారు. అదే విధంగా వారి కుటుంబసభ్యులకు రూ.లక్ష నగదును ప్రభుత్వం అందించి అవసరమైన వైద్యసేవలను, ఫిజియోథెరపిని ఉచితంగా ప్రఖ్యాత వైద్యశాలల్లో చేయించాలని తమకు ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే కొన్ని మీడియాలలో అసత్య కథనాలను ప్రచారం చేస్తున్నారని తెలిపారు. అచ్చంపేట మండలంలో తమ కుమారుని సమస్యను తెలిపేందుకు ముఖ్యమంత్రి వద్దకు పోలీసులు వెళ్ళనివ్వలేదని సాయి కుటుంబసభ్యులు చెప్పినట్లు చూపించడం పూర్తిగా అవాస్తవమని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ తెలిపారు. చిన్నారి సాయిని ముఖ్యమంత్రి స్వయంగా పలకరించి సమస్యను తెలుసుకొని స్పందించారన్నారు. విరిగిన చెయ్యికి రూ.లక్ష అందించే విధంగా ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. మరో 21 మందికి తక్షణ సహాయంగా రూ.32.50 లక్షలు ఆర్థిక సహాయం అందించాలని, వారికి అవసరమైన అత్యాధునిక వైద్యసేవలను అందించేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలిచ్చినట్లు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ తెలిపారు.



చిన్నారి సాయితో సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

## 'సచివాలయాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరం'

**మేడికొండూరు, జూన్ 13, ప్రభాతవార్త :** మేడికొండూరు మండల పరిధిలోని మంగళగిరిపాడు గ్రామ సచివాలయాన్ని గుంటూరు ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హేనీ క్రిస్టినా మంగళవారం ఘనంగా ప్రారంభించారు.కార్యక్రమంలో ముందుగా గ్రామ సర్పంచ్ రబ్బాని నిర్వహించిన ర్యాలీ ఎంతగానో అలరించింది.అనంతరం గ్రామ సచివాలయాన్ని హేనీ క్రిస్టినా,తాడికొండ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ ఇరువురు కలసి ప్రారంభించారు.అనంతరం గ్రామంలో నిర్వహించిన సభలో క్రిస్టీనా మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలు అమలుచేయడంలో జగనన్న ముందుకు వెళ్తున్నారని గ్రామ సచివాలయ వ్యవస్థ వల్ల భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కరోనా వ్యాప్తిని అరికట్టేందుకు ఎంతగానో ఉపయోగపడిందన్నారు.సచివాలయ సిబ్బంది కరోనా సమయంలో చేసిన సేవలు,అదేవిధంగా గ్రామ వాలంటీర్లు చేసిన సేవలు మరవలేనివన్నారు.కార్యక్రమంలో సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయలేని సంక్షేమ పథకాలను వైసీపీ రాష్ట్రంలో ప్రవేశపెట్టిందని దానికి అనుగుణంగా ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని ఆయన పేర్కొన్నారు.రానున్న ఎన్నికల్లో వైసీపీ 175స్థానాలు గెలుచుకొని రాష్ట్ర చరిత్రనే తిరగరాస్తుందని ఆయన పేర్కొన్నారు.కార్య క్రమంలో మండల జెడ్పిటీసి సభ్యులు కందుల సిద్దయ్య,ఎంపిపి మన్నవ స్వప్న రాజేష్,వైసీపీ మండల అధ్యక్షులు తాళ్ళూరు వంశీ పలువురు వైసీపీనాయకులు పాల్గొన్నారు.



## 'రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని మార్చనున్న వారాహి యాత్ర'

**గుంటూరు, జూన్ 13, ప్రభాతవార్త :** అవినీతి,బంధుప్రీతి,కులపిచ్చి, అరాచకాలు, దాడులు,దౌర్జన్యాలు,కబ్జాలు,గంజాయి,ఎర్రచందనం స్మగ్లింగ్‌లు అన్నింటికి మించి నియంత పాలనతో పరిపాలనా వ్యవస్థలన్నీ నిర్వీర్యం అవుతున్న వేళ జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేపట్టిన వారాహి యాత్ర రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకురానుందని గుంటూరు జనసేన పార్టీ నగర అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు.బుధవారం అన్నవరం సత్యదేవుని దివ్య ఆశీస్సులతో పవన్ కల్యాణ్ చేపట్టనున్న వారాహియాత్రకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా దిగ్విజయంగా కొనసాగాలని కోరుతూ మంగళవారం కొత్తపేట శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం 301కొబ్బరికాయలు కొట్టారు.ఈ సందర్భంగా నేరేళ్ళ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో నూతన అధ్యాయాన్ని సృష్టించే ఈ వారాహియాత్రతో రాష్ట్ర రాజకీయ ముఖచిత్రమే మారనుందన్నారు. అనంతరం రాష్ట్ర మహిళా విభాగం నాయకురాలు పార్వతి నాయుడు,పాకనాటి రమాదేవి,కార్పొరేటర్లు యర్రంశెట్టి పద్మావతి,దాసరి లక్ష్మిలు వారాహి యాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు.కార్యక్రమంలో నగర కమిటీ ఉపాధ్యక్షులు కొండూరు కిషోర్‌కుమార్,చింతా రేణుకారాజు, ప్రధాన కార్యదర్శులు ఆనంద్ సాగర్,నూరిశెట్టి ఉదయ్,కటకంశెట్టి విజయలక్ష్మి,నగర కమిటీ సభ్యులు డివిజన్ అధ్యక్షులు,వీర మహిళలు,జనసైనికులు పాల్గొన్నారు.



## 'పండించేవారు లేకుంటే తిండి దొరకదు'

**గుంటూరు కల్చరల్, జూన్ 13, ప్రభాతవార్త :** రైతుల పంటలకు ఇచ్చే మద్దతు ధరల విషయంలో కేంద్రం తీరుచాలా నిర్లక్ష్యంగా ఉంటుందని పండించేవారు లేకపోతే పాలకులకు సైతం తిండి దొరకదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అవగాహన సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో రైతు రంగ ప్రముఖులు మేథావులు విజ్ఞప్తి చేశారు.సంస్థ కార్యాలయంలో అన్నదాతకు సరైన గిట్టుబాటు ధర-ప్రభుత్వాల నిర్లక్ష్యం అంశంపై పాల్గొన్న మేధావులు,ప్రముఖులు తమ అభిప్రాయాలను తెలియజేశారు.కార్యక్రమంలో రైతుమిత్ర మండలి కన్వీనర్ అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ పంటలకు మద్దతు ధర ప్రకటించారనగానే సాగుదారుల్లో ఒక భరోసా ఏర్పడాలని,భవిష్యత్తు భద్రంగా ఉంటుందన్న ధీమా పెరగాలని అయితే ఈమద్య కేంద్రం ప్రకటించిన మద్దతు ధరల్లో ఒక్కటంటే ఒక్క పంటకు కూడా సాగు పెట్టుబడి రైతు కుటుంబ కాయకష్టాన్ని కూడా పరిగణనలోనికి తీసుకోలేదన్నారు.గిట్టుబాటు కానీ వ్యవసాయం పట్ల విరక్తితో సాగుదారులు పొలాలకు దూరమైతే దేశ ఆహారభద్రత కే పెనుముప్పు దాపురిస్తుందన్నారు.కార్యక్రమంలో విద్యావేత్త రవిబాబు,ప్రధానోపాధ్యాయులు అనంతరామయ్య తదితరులు ప్రసంగించారు.

## ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాల పంపిణీ

**గుంటూరు విద్య, జూన్ 13, ప్రభాతవార్త :** పిల్లలకు తల్లి మొదటి గురువు అని,తాము అందజేసే బోధన ఉపకరణాల ద్వారా విద్యను బోధించాలని గుంటూరు సమగ్ర శిక్ష ప్రాజెక్ట కో-ఆర్డినేటర్ జి.విజయలక్ష్మి సూచించారు.మంగళవారం స్థానిక బ్రాడీపేటలోని ప్రత్యేక అవసర విధ్యాభాగం భవిత సెంటర్ నందు బోధన ఉపకరణాలు పంపిణీ చేశారు.తెలంగాణా రాష్ట్రం సికింద్రాబాద్ లో లోకేట్ అయిన నిప్పిడి సంస్థ అందజేస్తున్న ఎంతో విలువైన బోధన ఉపకరణాలు సద్వినియోగం చేసుకోవడం ద్వారా బుద్ధి మాంధ్యం పిల్లలు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవడానికి వీలుందన్నారు.జాతీయ మేధా పరవైట్ల సాధికార సంస్థ ప్రతినిధి రామాంజనేయులు,ఎం మల్లికార్జున నాయక్ మాట్లాడుతూ పిల్లల వయస్సుల వారీగా మూడు రకాలు అందజేయడం జరిగింది.గుంటూరు జిల్లాలో 90కిట్లు మంజూరు చేశామని ఒక్కొక్కరికి రూ.10వేల విలువగల ఈ సామాగ్రిని మంగళవారం ఆయా మండలాల వారీగా పంపిణీ చేసినట్లు తెలిపారు.జిల్లా సహిత విద్య సమన్వయకర్త శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి మూడేళ్ళకు ఒకసారి ఇలాంటి కిట్లను అందజేస్తున్నామని తెలిపారు.



ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాల పంపిణీ చేస్తున్న సమగ్ర శిక్షాఅభియాన్ అధికారి జి.విజయలక్ష్మి

## అగ్నిబాధితులకు 'కమతం' ఫౌండేషన్ ఆర్థికసాయం

**గుంటూరు, జూన్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** బాపట్ల జిల్లా రేపల్లె 3వ వార్డు, మామిళ్లపల్లి వీధిలో షార్ట్ సర్క్యూట్ కారణగా దగ్ధమైన ఇంటిని కమతం ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కమతం సాంబశివరావు సందర్శించి గృహ యజమానులు మండా సత్యనారాయణ, ఆయన సతీమణి ఉదయలక్ష్మలను పరామర్శించారు. ఇల్లు దహనం అవ్వటానికి గల కారణాలను తెలుసుకున్నారు. అనంతరం కమతం సాంబశివరావు కమతం ఫౌండేషన్ తరపున రూ.5,000 ఆర్థికసాయం అందజేశారు.. అనంతరం కమతం సాంబశివరావు మాట్లాడుతూ, రెక్కల కష్టం మీద బతికే సత్యనారాయణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు బాధితులకు పక్కా గృహం నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాని కోరారు. తోట వెంకట్రావు, తోటలంకేశ్వరరావు, తోట చందు, తోట దినేష్, దేవరకొండ ప్రశాంత్‌కుమార్, సాయన ప్రభుకుమార్, బుర్రంశెట్టి కోటసాయి, పోలూరు ఉమాశంకర్, బొడ్డుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## 'ఆహారకల్తీ ప్రజల ప్రాణాలకు ముప్పు'

**గుంటూరు కల్చరల్, జూన్ 13, ప్రభాతవార్త :** ప్రజల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తున్న ఆహారకల్తీని నిలువరించాలంటే ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలని ప్రజలు సైతం ఆహారకల్తీలపై అప్రమత్తంగా ఉండాలని అవగాహన సంస్థ సభ్యులు కోరారు..ఒకవైపు కాలుష్యం కోరలుసాచి ప్రజల ఆయువును తగ్గిస్తుందని,దానికి తోడు ఆహారకల్తీ సైతం ప్రజారోగ్యానికి పెనుప్రమాదంగా పరిణమించిందని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.తేనెలో బెల్లంపాకం,టీ పొడిలో చింతపిక్కల పొడి,అల్లం పేస్టులో అరటిదువ్వ తదితరాలు ప్రతిదాన్ని కల్తీ చేస్తున్నారని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.ఆహార పదార్థాలు కల్తీని కనిపెట్టేందుకు ఆకస్మిక తనిఖీలు జరపాలని ఆహారకల్తీ చట్టాలను పటిష్టంగా అమలు చేసి అక్రమార్కులకు శిక్షలు పడేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత

**గుంటూరు విద్య, జూన్ 13, ప్రభాతవార్త :** ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్కె నాగుల్‌వలి ఆధ్వర్యంలో 2021-22, 2022-23 విద్యా సంవత్సరంలో జాతీయ సేవా పథకం ద్వారా సేవలు అందించిన కళాశాల విద్యార్థులకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ద్వారా జారీ చేయబడిన సర్టిఫికేట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.సునీత అధ్యక్షతన విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ జి.సునీత మాట్లాడుతూ విద్యార్థులందరూ దేశభక్తిని పెంపొందించుకొని,దేశాభివృద్ధికి దోహదపడి సేవా కార్యక్రమాల్లో పాల్గొని తమవంత బాధ్యతను నిర్వహించినందుకు అభినందనలు తెలియజేశారు.



సర్టిఫికెట్లు అందుకున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో పిఆర్ఓ నాగుల్‌వలి

## 'ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి'

**గుంటూరు కల్చరల్, జూన్ 13, ప్రభాతవార్త :** వధాన్యులైన ప్రైవేట్ ఆస్ప త్రులు అందిస్తున్న ఉచిత వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతులు కావాలని వైసీపీ నాయకురాలు షేక్ మహ్మద్ నూరి ఫాతిమా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కొత్తపేట శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో తులసీ మల్టి స్పెషాలిటీ హాస్పటల్,శ్రీచైతన్య ఐ క్లినిక్,వారాహి డెంటల్ హాస్పటల్ నేతృత్వంలో సాధారణ వైద్య పరీక్షలతో పాటు బిపి,షుగర్,కంటి,దంత పరీక్షలకు సంబంధించి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న నూరి ఫాతిమా మాట్లాడుతూ ప్రజలకు వైద్యం భారమవుతున్న నేపథ్యంలో ప్రజల వద్దకే కార్పొరేట్ ఆస్పత్రులు వచ్చి సేవలందించడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పిచ్చుల జయప్రకాష్ మాట్లాడుతూ ప్రజలకు దైవచింతన ఎంత అవసరమో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగపరచుకోవడం అంతే అవసరమని తెలియజేశారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో 400మంది పాల్గొని సేవలు పొందారు .కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి దీవి శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు విశాలాక్షి,వెంకటజ్యోతి, నరేష్‌కుమార్,రామకోటేశ్వరరావు,వెంకటరత్నం,శ్రీనివాసులు,అనిత,శివకుమారి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## కేంద్రప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో భాజపా సమావేశం

**మంగళగిరి, జూన్ 13, ప్రభాతవార్త :** మంగళగిరి నియోజకవర్గ స్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో సమావేశం భారతీయ జనతా పార్టీ మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సీనియర్ అడ్వకేట్, సీనియర్ బిజెపి నాయకులు జూపూడి రంగరాజు విచ్చేసి లబ్ధిదారులతో మాట్లాడటం జరిగింది. ఇంకా కార్య క్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి నాగేంద్రం, బిజెపి రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితులు జగ్గారపు శ్రీనివాసరావు, బిజెపి సీనియర్ నాయకులు అందె శివశంకర్‌రావు, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు తుల్లిమిల్లి శ్రీనివాస్, బిజెపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



## బీసిలను నట్టేట ముంచిన వైకాపా

**రేపల్లెరూరల్, జూన్ 13, ప్రభాతవార్త :** బీసిలను నట్టేట ముంచిన జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన కాలం చెల్లేరోజులు వచ్చాయని స్థానిక శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక యంసిపి హాలులో తెలుగుదేశం పార్టీ ప్రజలకు భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ పలు పథకాలను టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు రాజమండ్రిలో జరిగిన సభలో ప్రకటించారని అనగాని అన్నారు. 2024 జరిగే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే మహాశక్తి పథకం ద్వారా 18 ఏళ్ళు నిండిన స్త్రీకి ఆడబిడ్డ నిధి క్రింద నెలకు రూ.1500 లు అందించటం జరుగుతుందన్నారు. అన్నదాత పథకం క్రింద ప్రతి రైతుకు యేడాదికి రూ.20వేలు ఆర్ధికసహాయం అందిస్తారన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా గృహంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే వారందరికి ప్రతి సంవత్సరం రూ.15వేలు అందించటం జరుగుతుందన్నారు. దీపం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి యేడాది మూడు సిలిండర్లు ఉచితంగా అందించటం జరుగుతుందన్నారు. మహిళలందరికి ఆర్టీసిలో టిక్కెట్టు ప్రయాణం సౌకర్యం కల్పించటం జరుగుతుందన్నారు. నిరుద్యోగులకు యువగళం నిధి క్రింద నెలకు రూ.3వేలు అందించటం జరుగుతుందని, బీసిల రక్షణ చట్టం పెట్టి వారికి అన్నివిధాలుగా అండగా నిలుస్తామన్నారు. ఇంటింటికి మంచినీటి పథకం ద్వారా కుళాయి కనెక్షన్లు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఐదేళ్లలో పేదలను సంపన్నులుగా చేస్తామని ప్రకటించటం జరిగిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఓటర్లను తొలగిస్తున్నారని కార్యకర్తలు, నాయకులు దీనిపై శ్రద్ధ వహించాలన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మద్యం పాలసీ ద్వారా రూ.2000 కోట్ల రూపాయలు తాడేపల్లికి వెళ్తున్నాయని ఆయన అన్నారు. నియోజకవర్గంలో వైసిప ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేకాట, జూదం పెరిగిపోయాయన్నారు. రాష్ట్రాన్ని మద్యం మత్తులో ముంచుతున్నారని ఆయన తెలియచేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని రాష్ట్రమంతా సుభిక్షంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పంతాని మురళీధర్, మాజీ శాసనసభు ్యలు ముమ్మనేని వెంకటసుబ్బయ్య, పట్టణ టిడిపి అద్యక్షులు జి.పి.రామారావు, మండల టిడిపి అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు, నియోజకవర్గ పరిశీలకులు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఆపదలోఉన్న వారిని ఆదుకోవటం ప్రతి ఒకరి బాధ్యత

**రేపల్లెరూరల్, జూన్ 13, ప్రభాతవార్త :** అగ్ని బాధితులను ఆదుకునేందుకు రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ముందుందని, రేపల్లె సబ్ డిస్ట్రిక్ బ్రాంచ్ చైర్మన్, పిల్లల వైద్యులు డాక్టర్ వసంతం వీరరాఘవయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని ఇటీవల అగ్నికి ఆహుతైన గృహ యజమానులకు రెడ్‌క్రాస్ తరపున వంట పాత్రలు, ఇంటి పైకప్పు వేసుకునేందుకు టార్పాలిన్ సీటు, తినుబండరాలు అందచేశారు. ఈ కార్యక్రమలో కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు, అడుసుమల్లి ప్రభాకర్‌రావు, సయ్యద్‌కరిముల్లా, వాడపల్లివాణి, కారుమూరు లక్ష్మణ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి మ్యానిఫెస్టోకు ఆకర్షితులై పార్టీలో పలువురు చేరిక

**రేపల్లెరూరల్, జూన్ 13, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మ్యానిఫెస్టుకు ఆకర్షితులై మండలంలోని కారుమూరు గ్రామం దళితులు తెలుగుదేశం పార్టీ తీర్ధం పుచ్చుకుంటున్నారని స్థానిక శాసనసభు ్యలు అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక యంసిపి హాలులో జరిగిన సమావేశంలో కారుమూరు ప్రజలు అనగాని సమక్షంలో టిడిపి తీర్ధం పుచ్చుకున్నారు. అనగాని సత్యప్రసాద్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వరకు పార్టీలోకి ఎవరూ వచ్చినా ఆహ్వానిస్తున్నామని ఎన్నికల తర్వాత పార్టీలోకి ఎవరిని రానీవ్వమన్నారు. ప్రభుత్వ అధికారులు వారు చేస్తున్న పనులను బట్టీ టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సంగతి చూస్తామన్నారు. ఉద్యోగ విరమణ చేసిన వారు ఏ రాష్ట్రంలో ఉన్నా వారికి శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు.



## విద్యార్థులకు విద్యాకానుక పంపిణీ

**రేపల్లెరూరల్, జూన్ 13, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని నియోజకవర్గంలోని నిజాపట్నం మండలంలో విద్యాకానుక కిట్లను విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఒక దీపం ఒక గదికి వెలుగు ఇస్తుందని చదువుల దీపం ఒక కుటుంబ రూపురేఖలను మారుసు ్తందన్నారు. తర్వాత తరతరలకు మనం ఇవ్వకలిగిన ఆస్తి ఏదైనావుంది అంటే అది విద్య ఒక్కటేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, యార్లగడ్డ మధన్‌మోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐలవరం అగ్నిప్రమాద బాధితులకు రూ.40వేలు ఆర్ధిక సహాయం

భట్టిప్రోలు, జూన్ 13, ప్రభాత వార్త : మండలంలోని ఐలవరం గ్రామములోని హరిజన వాడలో ఆదివారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు ఐలవరం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పప్పల నాగరాజుకు రూ.10వేలు మరియు ఒక బియ్యపు కట్ట, మరియు పంతగాని సుబ్బులకు రూ.5వేలు, ఒక బియ్యపు కట్టతో పాటు ఐలవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త ఈడే భాస్కరరావు వ్యక్తిగతంగా ప్పల నాగరాజుకు రూ.25వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, మండల పార్టీ అధ్యక్షులు వాకా శేషుబాబు, మాచర్ల నాగరాజు, దీపాల ప్రసాద్, అనగాని ఏడుకొండలు, వామనపల్లి కోటేశ్వరరావు, పులిమి డోలా శివకుమార్, గాత్రం బాలకృష్ణ, జొన్నదుల రెడ్డియ్య, పోలిశెట్టి తిరువెంగలరావు, కౌతవరపు యశోకృష్ణ, మురాల వాసుదేవ, పప్పల గంగాధరరావు, బండికోళ్ళ నందయ్యా, పంచుమర్తి చిన్ని, కుక్కల వెంకటేశ్వరరావు, డొక్కు శ్రీను, ఇంటియాజ్, బొర్రా సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## పచ్చలతాడిపర్రులో ఉద్రిక్తత

**-టిడిపి జెండాను పగులకొట్టిన దుండగులు -పోలీసుల హామీతో రాస్తారోకో విరమణ**

**పొన్నూరు, జూన్ 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నికలకు సమయం దగ్గరపడే కొద్ది రాజకీయ పార్టీల నాయకుల్లో, కార్యకర్తల్లో ఘర్షణవాతావరణం నెలకొనే పరిస్థితులు కనపడుతున్నాయని పలువురు రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. 2024ఎన్నికలు ఇటు టిడిపి, అటు వైకాపాకు ప్రతిష్టాత్మకం కావడంతో ఎవరి అస్త్రాలు వారు సిద్ధం చేసుకొంటున్నారు. కొంతమంది పోకిరీలు చేసే చేష్టలకు ఇరు పార్టీల నాయకుల్లో ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకొంటున్నాయి. గ్రామాల్లో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పేందుకు పోలీసులు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం కూడా లేకపోలేదు. మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు గ్రామంలో టిడిపి జెండా దిమ్మెను వైకాపా గూండాలు, రౌడీలు పగులకొట్టారంటూ టిడిపి శ్రేణులు జీబిసి రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. జెండా దిమ్మెను పగులకొట్టిన వైకాపా రౌడీలను అరెస్టు చేయాలంటూ రోడ్డుపై కూర్చుకొని బైఠాయించారు. దీంతో ట్రాఫిక్ ఇరువైపులా నిలిచిపోయింది. వివిధ ప్రాంతాలకు వెళ్ళాల్సిన ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాస్తారోకో చేసే ప్రాంతానికి టిడిపి శ్రేణులు బారీగా చేరుకొన్నారు. రూరల్ పోలీసులు వచ్చి ఆందోళన కారులకు నచ్చచెప్పి రాస్తారోకోను విరమింపచేశారు. పోలీసులు గ్రామాల్లో ప్రశాంతవాతావరణం ఉండేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు. శాంతిభద్రతలకు విఘాగం కలిగించేవారు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా కఠిన నిర్ణయాలు పోలీసులు తీసుకోవాలని తద్వారా ఇలాంటి ఘర్షణ వాతావరణాన్ని నివారించే వీలుంటుందని పలువురు పెద్దలు పేర్కొంటున్నారు. రాస్తారోకోలో మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, చలమశెట్టి సీతారామయ్య, మొవ్వా వెంకటకృష్ణ, మాజీ ఎంపిటిసి వేణు, పఠాన్ అహ్మద్‌ఖాన్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





రాస్తారోకోచేస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

## ఉచితంగా కళ్ళజోళ్ళ పంపిణీ

**తాడేపల్లి, జూన్ 13, ప్రభాతవార్త :** మంగళగిరి రామనాథం చినకోటయ్య శివపార్వతమ్మ వృద్ధాశ్రమంలో ఆశ్రమ అధ్యక్షుడు రామనాథం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 97వ నేత్ర పరీక్ష శిబిరం జరిగింది. ఈ సందర్భంగా కళ్ళజోళ్ళు అవసరం ఉన్న 50మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్, పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ధ్యాన ప్రచారకుడు దీపాల సాంబశివరావు, భారతీయ జనతా పార్టీ మంగళగిరి ఉపాధ్యక్షులు పొన్నం శ్రీనివాసరావు తదితర స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



## ప్రణాళికాబద్ధంగా చదవాలి

**పొన్నూరు, జూన్ 13, ప్రభాతవార్త:** విద్యార్థినీ విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదివితే లక్ష్యాన్ని చేరుకోవచ్చని ఎంపిపి భవనం పద్మలీల సూచించారు. స్థానిక ఆలపాటి సుబ్బారాయుడు బాలికోన్నత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెవికె కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పద్మలీల మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి జగన్ మామయ్య పెద్ద ఎత్తున నిధులు కేటాయించి వసతులను కల్పిస్తున్నారని, విద్యార్థులు కూడా అందకు తగ్గట్లుగా చదివి ప్రభుత్వానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగ్, షూ, టై, తదితర వస్తువులను ఉచితంగా ఇవ్వడంతోపాటు మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో బోధన జరుగుతుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. అనంతరం విద్యార్థులకు జెవికె కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## విద్యాభివృద్ధికి దేవానందరెడ్డి కృషి

**పొన్నూరు, జూన్ 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యాభివృద్ధికి విశేషమైన కృషి చేయగల సత్తా ఒక్క దేవానందరెడ్డికి మాత్రమే ఉందని కేంద్ర ప్రభుత్వం ఎన్‌సీఆర్ఎఫ్ కమిటి సభ్యుడిగా నియమించడం హర్షణీయమని వైకాపా ఓసి యూత్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గోవిందరెడ్డి చెప్పారు. దేవానందరెడ్డిని మంగళవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యాభివృద్ధికి, పేద విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి హితోధికంగా కృషి చేస్తున్నారని, దేవానందరెడ్డి కూడా జగన్మోహనరెడ్డి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తారని చెప్పారు. గోవిందరెడ్డి మార్యదపూర్వకంగా దేవానందరెడ్డిని కలిసి అభినందనలు తెలిపారు. కొద్దిసేపు వారిరువురి మధ్య విద్యా విషయక సంబంధించిన విషయాలపై చర్చించుకొన్నారు.



## దేవాలయ భూములు అన్యాక్రాంతం కానివ్వం

**- వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు**

**పొన్నూరు, జూన్ 13, ప్రభాతవార్త:** దేవాలయ భూములను అన్యాక్రాంతం కానివ్వమని, దేవాలయ భూములకు సొంత పేర్లు పెట్టుకొన్న ఘనత మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌దన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి నాయకులు బిజెపి నాయకులతో ప్రెస్‌మీట్లు పెట్టించి దేవాలయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయనే అభూత కల్పనలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. దేవాలయ భూములను ఆటోనగర్‌కు లీజుకు ఇవ్వడం ద్వారా ఆదాయం రెట్టింపు అవుతుందన్నారు. తద్వారా ఆటో మొబైల్ రంగం జీవనాధారంగా కలిగిన వేలాది మంది కార్మికులకు ఉపాధి దొరుకుతుందన్నారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఉన్న నరేంద్రకుమార్ ఆటో నగర్ ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారు. దేవాలయ అభివృద్ధికి ఎందుకు సహకరించలేదన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధివైపు తీసుకెళ్తుంటే, అడుగడుగునా టిడిపి నాయకులు అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు. ఎంపిపి భవనం పద్మలీల మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే దిశగా ఎమ్మెల్యే కిలారి అడుగులు వేస్తుంటే, దాన్ని చూసి ఓర్వలేకే విమర్శలు చేయడం, అడ్డంకులు సృష్టించడం వంటి కార్యక్రమాలకు పూనుకొంటున్నారన్నారు. బిజెపి నాయకులు కూడా ఎమ్మెల్యే కిలారి చేస్తున్న అభివృద్ధికి సహకరించాలన్నారు. సమావేశంలో యందేటి వెంకట సుబ్బయ్య, కొల్లేరు శ్రీనివాసరావు, మల్లెల రాజు, అల్లాభక్షు, బొద్దులూరి రంగారావు, నాగిశెట్టి నరసింహా, మూకిరి అనీలకుమారి, గేరా కుమారి తదితరులున్నారు.



## తెనాలి ఆర్టీవోగా బాధ్యతలు చేపట్టిన ప్రసాద్

**తెనాలి, జూన్ 13, ప్రభాత వార్త :** జిల్లాల విభజన తరువాత తెనాలికి ఆర్టీవో కార్యాలయం ఏర్పడిన నేపథ్యంలో తెనాలి ఆర్టీవోగా చిత్తూరు జిల్లాకు చెందిన ప్రసాద్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 2018గ్రూప్ 1ద్వారా ఆర్టీవోగా ఎంపికైయ్యానని గత సెప్టెంబర్ నుండి ట్రైనింగ్ ఫిరిడ్‌లో ఉన్నానని తెలిపారు. వాహనదారులు తమ వాహనాలకు పూర్తి స్థాయి లైసెన్సు కలిగి ఉండాలని, తనిఖీల్లో పట్టుబడితే జరిమానాలు చెల్లించడం తప్ప మరోమార్గం ఉండదన్నారు. రాష్ట్ర రోడ్డు రవాణాకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు కూడా తెనాలి ఆర్టీవో పరిధిలో పూర్తి చేసుకోవచ్చునన్నారు. గతంలో వాహన రిజిస్ట్రేషన్ గుంటూరులో ఉండేదని ఇప్పుడు పూర్తి స్థాయిలో అన్ని సేవలు తెనాలి నుండే పొందవచ్చునన్నారు. మోటారు వెహిక్ ఇన్‌స్పెక్టర్ రామారావు ఇప్పటి వరకు ఇన్‌చార్జి ఆర్టీవోగా సేవలు అందించారు. ఆయన మాట్లాడుతూ విద్యా సంస్థలకు చెందిన వాహనాలు పూర్తి స్థాయిలో ఫిట్‌నెస్ టెస్టులు చేయించుకోవాలన్నారు. తెనాలి ఆర్టీవో పరిధిలో 300కుపైగా వాహనాలున్నాయని వాటిలో 260వాహనాలకు ఫిట్‌నెస్ జరిగిందన్నారు. మిగిలిన 40వాహనాలు కూడా ఆయా పాఠశాలల యజమానులు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు తీసుకోవాలన్నారు.



## సందడిగా విద్యావనరుల కేంద్రం

**పొన్నూరు, జూన్ 13, ప్రభాతవార్త:** ఇటీవల ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు, సర్దుబాట్లు చేస్తున్న నేపథ్యంలో మండల విద్యాశాఖాధికారి కార్యాలయం సందడిగా మారింది. మండలం నుంచి వేరే ప్రాంతాలకు వెళ్ళేవారికి రిలీవింగ్ ఆర్డర్లు, నూతనంగా వచ్చేవారికి జాయింగ్ ఆర్డర్లతో కార్యాలయం సందడిగా మారింది. మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించిన ఉత్తర్వులను అందించే పనిలో బిజీగా ఉన్నారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తున్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరుతున్నారు. అన్ని పాఠశాలల్లో అడ్మిన్ల వేగాన్ని పెంచాలని, ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విధంగా చూడాలని ఎంపిఓ శోభాచంద్ ఉపాధ్యాయులను ఆదేశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీ దేవరపల్లి దాసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వారాహి యాత్ర విజయవంతం కావాలి

**- జనసేన పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు**

**పొన్నూరు, జూన్ 13, ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఈ నెల 14వ తేదీ నుంచి నిర్వహించతలపెట్టిన వారాహి మొదటి విడత యాత్ర విజయవంతం కావాలని, ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని, పవన్ కళ్యాణ్‌కు పూర్తిస్థాయి ఆయురారోగ్యాలు కలుగజేయాలని కోరుతూ పట్టణంలోని శ్రీ వీరాంజనేయస్వామివారికి జనసేన నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అవినీతి ప్రభుత్వాన్ని ఇంటికి పంపడంతోపాటు, ప్రజలకు సుపరిపాలన అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందుకు పవన్ కళ్యాణ్ ఒక్కరూ సమర్ధుడని పలువురు నాయకులు స్పష్టం చేశారు. పూజల్లో జనసేన పార్టీ పట్టణాధ్యక్షుడు షేక్ కరీముల్లా, ఉపాధ్యక్షుడు యరసాని నాగభూషణం, ప్రధానకార్యదర్శి మిరియాల చంద్రకాంత్, జిల్లా కార్యదర్శులు తాళ్ళూరి అప్పారావు, రామయ్య, నాయకులు వల్లంశెట్టి శ్రీధర్, శేఖర్, శ్రీకాంత్, వీరారెడ్డి పాల్గొన్నారు.



## విద్య ద్వారా అసమానతలు తొలగుతాయి

**- వైకాపా ట్రేడ్ యూనియన్ పట్టణాధ్యక్షుడు వట్టిప్రోలు**

**పొన్నూరు, జూన్ 13, ప్రభాతవార్త:** విద్య ద్వారానే సమాజంలోని అసమానతలు తొలగుతాయని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి తమ పిల్లలను చదివించాలని వైకాపా ట్రేడ్ యూనియన్ పట్టణాధ్యక్షుడు వట్టిప్రోలు రంగారావు అన్నారు. పట్టణంలోని మునిసిపల్ హైస్కూలులో జగనన్న విద్యా కానుకల పంపిణీ కార్యక్రమం జరిగింది. సభలో రంగారావు మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువును గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయన్నారు. సీఎంగా జగన్మోహనరెడ్డి బాధ్యతలు చేపట్టాక అన్ని పాఠశాలలను నాడు–నేడు పథకం ద్వారా ఆధునీకరించి అన్ని వసతులను కల్పించారన్నారు. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చిన ఘనత జగన్‌దేనన్నారు. రాష్ట్రంలో 80శాతం పేదలున్న వారి ఆర్ధిక పరిపుష్టి కలిగించేందుకు నవరత్నాలు ప్రవేశపెట్టి నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి నగదును జమ చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మాత్రమేనన్నారు. అవినీతికి తావులేకుండా, పార్టీలు, మతాలు, కులాలు చూడకుండా అన్ని వర్గాలకు పథకాలను అందిస్తున్న ఘనుడు జగన్మోహనరెడ్డి మాత్రమేనన్నారు. అనంతరం విద్యార్థులకు విద్యా కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కొలను మంగనాధరావు, ప్రధానోపాధ్యాయుడు లాజర్‌బాబు, బొద్దులూరి రంగారావు, ఉపాధ్యాయులు మురళీ, గౌతమ్ తదితరులున్నారు.



## చుక్కా శ్రీను మృతి పార్టీకి తీరనిలోటు

**పొన్నూరు, జూన్ 13, ప్రభాతవార్త:** టిడిపి ఏడవ వార్డుకు చెందిన న్యాయుడు చుక్కా శ్రీను మృతి పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. చుక్కా శ్రీను మృతి వార్త వినగానే నరేంద్రకుమార్ చుక్కా శ్రీను ఇంటికి వెళ్ళి మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నరేంద్రకుమార్ వెంట ఎద్దు సోంబాబు, జాగర్లమూడి సుధీర్, పఠాన్ అహ్మద్‌ఖాన్, తమనం రవి, యర్రంశెట్టి శ్రీనివాసరావు, కటారి వాసు తదితరులున్నారు.

## మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**పొన్నూరు, జూన్ 13, ప్రభాతవార్త:** మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా అన్నారు. మండల పరిధిలోని పెద ఇటింకంపాడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మదరసా స్లాబు పనులను ఆయన పరిశీలించారు. త్వరగా భవన నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తెచ్చే విధంగా చూడాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం హితోధికంగా ఖర్చు చేస్తుందన్నారు. మదరసా భవన నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆదేశించారు. సైఫుల్లా వెంట ముస్లీం మత పెద్దలు పాల్గొన్నారు.



## అవతార పురుషుడు గ్రంథావిష్కరణ

**తెనాలి, జూన్ 13, ప్రభాత వార్త :** సినీ రంగంలో నటుడిగా, రాజకీయ రంగంలో ప్రజానాయకుడిగా ఎన్టీఆర్‌కు ముందు ఎన్టీఆర్ తరువాత పరిశీలిస్తే నందమూరి తారక రామారావు అవతార పురుషుడు అనేందుకు అనేక ఆధారాలుంటాయని ప్రముఖ సంభాషణల రచయిత బుర్రా సాయిమాధవ్ అన్నారు. స్థానిక ముత్తెంశెట్టిపాలెంలోని విజికె వివిఎల్ ఫౌండేషన్ కార్యాలయంలో మంగళవారం ప్రముఖ బాలసాహితీవేత్త ఫ్రీలాన్స్ జర్నలిస్టు షేక్ అబ్దుల్ హకీంజాని రచించిన అవతార పురుషుడు గ్రంథ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సాయిమాధవ్ మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన శకపురుషుడు ఎన్టీఆర్ అని ప్రశంశించారు. విజికె వివిఎల్ ఫౌండేషన్ అధ్యక్షుడు అవతారపురుషుడు గ్రంథ ప్రచురణ కర్త ప్రవాసభారతీయుడు డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచం నలుదిక్కులా చాటిన ఎన్టీఆర్‌పై ఉన్న అభిమానంతో అవతారపురుషుడు గ్రంధాన్ని ప్రచురించి అభిమానులకు ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధ రచయిత అబ్దుల్ హకీంజాని, అరసం జిల్లా అధ్యక్షుడు చెరుకుమల్లి సింగారావు, విజికె ఫౌండేషన్ కోశాధికారి తుమ్మల కిషోర్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యనందించడమే కృష్ణవేణి కళాశాల లక్ష్యం

**మాచర్ల, జూన్ 13 ప్రభాతవార్త:** తమ కళాశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించి ఉత్తమ ఫలితాలు సాధించడమే తమ లక్ష్యమని పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యనమదల వెంకట్రామయ్య అన్నారు. మంగళవారం ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాల్లో కృష్ణవేణి కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో డి వైష్ణవి 464 మార్కులతో పట్టణ ప్రథమంగా నిలిచింది. సాయంత్రం కళాశాలలో విద్యార్థుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైష్ణవిని అభినందించి మెమొంటోను అందజేశారు. ప్రిన్సిపాల్ వెంకట్రామయ్య మాట్లాడుతూ వెనుకబడిన పల్నాడు ప్రాంతంలో ఉన్నత విలువలతో కూడిన విద్యనందించేందుకు తాము కళాశాలను స్థాపించినట్లు చెప్పారు. ప్రతి యేడాది అత్యధిక ఉత్తీర్ణతా శాతం సాధించి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. అవిరళ కృషి, అకుంఠిత దీక్ష, అత్యుత్తమ ఫలితాలు తమ విజయ రహస్యంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు పాల్గొన్నారు.



## వారాహి యాత్ర విజయవంతానికి కృషి చేద్దాం

**మాచర్ల, జూన్ 13 ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్‌కల్యాణ్ నిర్వహించనున్న వారాహి యాత్రను విజయవంతానికి కృషి చేద్దామని ఆ పార్టీ నేతలు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని మండాది రోడ్డులో గల ఆంజనేయస్వామి ఆలయంలో వారాహి యాత్ర విజయవంతంకు పలు పూజలు నిర్వహించారు. స్వామి వారికి ఆకుల పూజ చేశారు. 101 కొబ్బరికాయలను కొట్టి వారాహి యాత్ర విజయవంతం కావాలని కోరుకున్నారు. అనంతరం అక్కడి నుంచి పాదయాత్రగా పట్టణానికి చేరుకున్నారు. వారాహి యాత్రలో వేలాధిగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి పులి హరి, రామాంజినేయులు, నక్షత్రపు ప్రసాద్, మదీనా, సాంబశివరావు, సాంబశివరావు, శ్రీను, కృష్ణబాబు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## విజయవాడకు తరలివెళ్లిన జర్నలిస్టులు

**మాచర్ల, జూన్ 13 ప్రభాతవార్త:** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం విజయవాడలో మంగళవారం ఏపీయూడబ్ల్యూజె ఆధ్వర్యాన నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి మాచర్ల నుంచి అధిక సంఖ్యలో జర్నలిస్టులు తరలివెళ్లారు. వీరు వివిధ వాహనాల్లో విజయవాడకు వెళ్లారు. అకిడియేషన్, జర్నలిస్టులపై దాడులు వంటి విషయాలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఏపీయూడబ్ల్యూజె రాష్ట్ర కమిటి అధ్యక్షుడు సుబ్బారావు మాట్లాడుతూ అందరం ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. అనంతరం భవిష్యత్తు కార్యచరణపై చర్చించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి చందూ జనార్ధన్, సీపీఐ, సీపీఎం నేతలు రమాదేవి, రామకృష్ణ, టీడీపీ నాయకుడు నక్కా ఆనందబాబు, బీజేపీ అధికార ప్రతినిధి దినకర్, జర్నలిస్ట్ సంఘాల నాయకులు అంబటి ఆంజనేయులు, ఆలపాటి నాగేంద్ర, సోమసుందర్, యేచూరి శివ, ఐజేయూ సభ్యులు గాడిపర్తి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు మీరా, భక్తవత్సలం, ఉమ్మడి కృష్ణ, పులుసు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కత్తి కార్తీక్‌కు డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ ఆర్థికసాయం

**గురజాల, జూన్ 13 ప్రభాతవార్త:** గురజాల పట్టణానికి చెందిన కత్తి కార్తీక్ జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం అతడ్ని అభినందిస్తూ చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ ఆర్థికసాయం అందించారు.



## విద్యాదీవెన కిట్స్ పంపిణీ

**మాచవరం, జూన్ 13 ప్రభాతవార్త:** మండలంలోని పిల్లుట్ల గ్రామంలో గల ఎంపీపీ మెయిన్ పాఠశాలలో మంగళవారం జగనన్న విద్యాదీవెన కిట్స్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ గ్రామ ఇన్‌చార్జి పుల్లారెడ్డి, గుర్రం రామిరెడ్డి, జంగాల సురేష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## భవనం నుంచి పడి కార్మికురాలు మృతి

**దుర్గి, జూన్ 13, ప్రభాతవార్త :** నూతనంగా నిర్మిస్తున్న భవనం నుంచి పడి కార్మికులురాలు మృతి చెందింది. దుర్గి బస్టాండ్ సెంటర్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్ నిర్మాణ పనులకు ఓబులేశునిపల్లెకు చెందిన బత్తుల భవాని(25) భర్త నాగరాజుతో కలసి మంగళవారం పనులకు వెళ్లింది. నాల్గవ అంతస్తు వద్ద పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు భవాని కింద పడింది. తీవ్ర గాయలవ్వగా స్థానికంగా ప్రాథమిక చికత్స అనంతరం మెరుగైన చికిత్సకు నర్సరావుపేటకు తరలించడి మృతి చెందింది.

## ఎన్ఎస్‌పీ కాలువ మట్టి తరలించిన ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులు

### పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు

**కారంపూడి, జూన్ 13 ప్రభాతవార్త:** బహుళార్థక సాధక ప్రాజెక్ట్ నాగార్జున సాగర్ కుడి కాలువ గట్లను గండ్లు పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎన్ఎస్‌పీ డీఈ పసుపులేటి ఆదినారాయణ అన్నారు. మంగళవారం పేటసన్నిగండ్ల మెయిన్ కెనాల్ నుంచి పందిటివారిపాలెం వరకు కాలువ గట్టును పరిశీలించారు. ఎన్ఎస్‌పీ కాలువ గట్టకు రక్షణ కరువు, యథేచ్ఛగా మట్టి తరలింపు ప్రభాతవార్తలో వచ్చిన కథనానికి జలవనరుల శాఖాధికారులు కాలువ గట్లను పరిశీలించారు. ఎన్ఎస్‌పీ కాలువ మట్టి తరలించిన ప్రాంతాన్ని పరిశీలించారు. భవిష్యత్తు తరాలకు తాగు, సాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన సాగర్ కుడి కాలువ గండ్లు పడకుండా చూసుకోవాలన్నారు. చింతపల్లి గ్రామం వద్ద రాత్రుళ్లు అక్రమంగా కాలువ మట్టిని తరలించుకుపోయిన ప్రాంతాలను పరిశీలించారు. చింతపల్లి గ్రామానికి చెందిన కొందరు మట్టిని తవ్వి తరలించుకుపోయి ఎన్ఎస్‌పీ స్థలాన్ని ఆక్రమించడం, మరోచోట మట్టి తరలింపు జరిగిందని ఎన్ఎస్‌పీ అధికారులు గుర్తించారు. ఈ విషయంపై స్థానిక పోలీస్‌స్టేషన్లో డీఈ ఆదినారాయణ, ఏఈ షేక్ ఖాసీంలు ఫిర్యాదు చేశారు. ఎన్ఎస్‌పీ కాలువ గట్లపై నిఘా ఏర్పాటు చేశామని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని తెలిపారు.



## నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగునికి ట్రైసైకిల్ బహుకరణ

**చిలకలూరిపేట, జూన్13, ప్రభాతవార్త:** పట్టణంలో సుబ్బయ్యతోటకు చెందిన దివ్యాంగుడు శ్రీరాం రాంబాబుకు మంగళవారం నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రైసైకిల్‌ను ఫౌండేషన్ నాయకులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో గంజి మోహన్, గణేశుని శ్రీనివాసరావు దగ్గుమల్లి కోటేశ్వరరావు, పొన్నం రామాంజనేయులు, నాగబైరు శ్రీరామ్మూర్తి, పుల్లగూర సునీల్, పండు శ్రీను, కె వసంత్, చుండి వెంకట సురేష్, దివ్వెల వెంకటరత్నం, కాటా శ్రీధర్, గాలం కోటేశ్వరరావు, పుల్లగూరు భక్తవత్సలం, షేక్ బాజీవలి, పొన్నెగంటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల, మాచర్ల, చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## ఎస్సీల సంక్షేమానికి జగన్ ఏమిచేశాడో చెప్పుకోవడానికి ఒక్క పథకమైనా ఉందా

### : మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జూన్13, ప్రభాతవార్త:** ఎస్సీల సంక్షేమానికి జగన్ ఏమిచేశాడో చెప్పుకోవాడినికి ఒక్క పథకమైనా ఉందా అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. మంగళవారం ఎస్సీల ఆత్మీయ సమ్మేళనానికి ఎస్సీ నాయకులు తరలివెళ్తున్న సందర్భంగా తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి హయంలో ఎస్సీల అభ్యున్నతి కొరకు 28 ప్రత్యేకపథకాలు అమలు చేశామని, వైసిపి అధికారంలోకి వచ్చాక ఆ పథకాలను ఎత్తివేసిందన్నారు. టిడిపి హయంలో 6వేల కిలోమీటర్ల మేర ఎస్సీ కాలనీలలో సిమెంట్ రోడ్లు వేయించడంతో పాటు సబ్‌ప్లాన్ నిధులను పక్కాగా ఖర్చు పెట్టామని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్రంలో దళితులకు లబ్ది చేకూరింది అంటే అది చంద్రబాబు హయంలో మా త్రమేనని ఆయన అన్నారు. కాగా ఎస్సీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న చంద్రన్నకు కృతజ్ఞతగా పార్టీ కేంద్ర కార్యాలయంలో జరగనున్న ఎస్సీల ఆత్మీయ సమ్మేళనానికి ప్రత్తిపాటి ఎర్పాటు చేసిన 12 వాహనాలలో ఎస్సీ సెల్ నాయకులు భారీగా బయలుదేరి వెళ్లారు. ఆత్మీయ సమ్మేళనానికి బయలుదేరి వెళ్లిన వారిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇనగంటి జగదీష్, ఎస్సీ సెల్ నాయకులు బంగారు అశోక్, వడియాల పోతురాజు, రవి, బాలస్వామి, భాగ్యమ్మ, మాధవి, కాకుమాను చంటి, రాజు, జొన్నలగడ్డ ఫ్రాన్సిస్, ఏసయ్య, మలమందయ్య, అనసూర్యమ్మ తదితరులు ఉన్నారు.



## 500మందికి అన్న క్యాంటిన్ ద్వారా అన్నదానం

**చిలకలూరిపేట, జూన్14, ప్రభాతవార్త:** పట్టణంలో గడియారస్థంభం సెంటర్‌లో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటిన్ ద్వారా నిర్వహిస్తున్న అన్న దానానికి అనాధలు, నిరుపేదల నుండి విశేష స్పందన లభిస్తుందని టిడిపి నాయకులు తెలిపారు. మంగళవారం అన్న క్యాంటిన్ ద్వారా మంచి భోజన ఎర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో 500మంది పేదవారికి టమాట పప్పు, కూర, చట్నీ, సాంబారు, పెరుగు తో పాటు చల్లని నీరు కూడా పంపిణీ చేశామన్నారు. పేదలకు కడుపునిండా తిండి పెట్టాలన్న మహోన్నత లక్ష్యంతో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్న కా ్యంటిన్ సేవలను కొనసాగిస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కేబిరోడ్ మస్తాన్‌వలి, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, పూర్ణ, జవ్వాజి బుచ్చిబాబు, అద్దంకి ఉదయ్‌సింగ్ తదితర నాయకులు పాల్గొని స్వచ్ఛందంగా తమ సేవలను అందించారు.



## గ్యాస్ సిలెండర్ పేలి నష్టపోయిన కుటుంబానికి ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆర్థిక సాయం

**చిలకలూరిపేట, జూన్13, ప్రభాతవార్త:** 19వ వార్డులో గ్యాస్ సిలెండర్ పేలి దేవరకొండ సాంబయ్య ఇల్లు ధ్వంసం అయిన విషయం తెలిసినదే. కాగా మంగళవారం ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ఆదేశాల మేరకు సాంబయ్య కుటుంబానికి రూ20వేలు ఆర్థిక సహాయాన్ని ఆ వార్డు టిడిపి నాయకులు అందచేశారు. ఈ సందర్భంగా సాంబయ్య కుటుంబసభ్యులు ప్రత్తిపాటికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ప్రమాదవశాత్తు గాయపడిన టిడిపి కార్యకర్త ఆవుల వీరబ్రహ్మంకు రూ 10వేలు ఆర్థిక సహాయాన్ని ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా టిడిపి నాయకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు పార్టీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాషా, ప్రధాన కార్యదర్శి ఏసుబాబు, వార్డు నాయకులు అబ్దుల్ రజాక్, సయ్యద్ రఫీ, శ్రీరామ్, జాఫర్, సాదిక్, రాము, వెంకటేశ్వర్లు, కోటేశ్వరారావు తదితరులు పాల్గొన్నారు.



## నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివాహనికి రూ 20వేలు ఆర్థిక సహాయం

**నాదెండ్ల, జూన్13, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన షేక్ సుభాని కుమార్తె మౌలా సుల్తానా వివాహనికి మంగళవారం నారా ఫౌండేషన్ సభ్యులు రూ 20వేలు నారా ఫౌండేషన్ కార్యాలయంలో అందచేశారు. ఈ కార్యక్రమంలో విడపలపాటి వాసు, కర్పూరపు రమేష్, గంజి మోహన్, దగ్గుమల్లి కోటేశ్వరరావు, షేక్ అబ్దుల్ మజీద్, పొన్నం రామాంజనేయులు, నాగబైరు శ్రీరామ్మూర్తి, పుల్లగూర సునీల్, పండు శ్రీను, కె వసంత్, చుండి వెంకట సురేష్, దివ్వెల వెంకటరత్నం, కాటా శ్రీధర్, గాలం కోటేశ్వరరావు, పుల్లగూరు భక్తవత్సలం, షేక్ బాజీవలి, పొన్నెగంటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు

**చిలకలూరిపేట, జూన్13, ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలో ఉన్న గ్రామాలలోని ప్రజలకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు ఎర్పాటు చేస్తున్నట్లు సంస్థ చైర్మన్ షేక్ జాన్‌సైదా తెలిపారు. మంగళవారం మండలంలోని కమ్మవారిపాలెంలో జరిగిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని 60మందికి కళ్లజోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వారానికి ఒక ఉచిత వైద్య శిబిరం ఎర్పాటు చేసి పేదలకు ఉచితంగా మందులను, కళ్లజోళ్లను పంపిణీ చేస్తామని జాన్‌సైదా తెలిపారు. అదేవిధంగా పట్టణంలో 19వ వార్డులో గ్యాస్ సిలెండర్ పేలి నష్టపోయిన దేవరకొండ సుబ్రహ్మణ్యం ఇంటిని మంగళవారం జాన్‌సైదా పరిశీలించారు. అనంతరం నష్టపోయిన కుటుంబ సభ్యులను పరామర్శించి విచారం వ్యక్తం చేసి దేవరకొండ సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులకు రూ 10వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమాలలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, నాదెండ్ల మండల వైఎస్ఆర్‌సిసి మాజీ అధ్యక్షుడు గొంటు శ్రీనివాసరెడ్డి, పోతవరం సర్పంచ్ భాష, బీవి రెడ్డి, మానుకొండ విజయభాస్కర్‌రెడ్డి, నలమాల సుబ్బారావు, జమ్మలమడక ఆదిబాబు, గుండ్లకుంట రామకృష్ణరెడ్డి, కరీం, ఇమ్రాన్ పాల్గొన్నారు.



## గోగుల పవన్‌కుమార్ కుటుంబానికి ఎంఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**చిలకలూరిపేట, జూన్13, ప్రభాతవార్త:** పట్టణంలో 7వ వార్డులో నివసిస్తున్న గోగుల పవన్‌కుమార్ మంగళవారం గుండెపోటుతో మరణించారు. కాగా కూలీ పనుల చేసుకుని జీవించే పవన్‌కుమార్ కుటుంబ సభ్యులు ఆర్థిక పరమైన ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మల్లెల రాజేష్ నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మల్లెల రాజేష్‌నాయుడు మంగళవారం పవన్‌కుమార్ మట్టిఖర్చుల నిమిత్తం రూ 10వేలు ఆర్థిక సహాయాన్ని అతని భార్య కోటేశ్వరమ్మ, తల్లి రమాదేవిలకు ఫౌండేషన్ నాయకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఫౌండేషన్ నాయకులు గాయాల వెంకటేశ్వర్లు, నిడమానూరి హనుమంతరావు, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం

**వినుకొండ, జూన్13, ప్రభాతవార్త:** ఐసిడిఎస్ ప్రాజెక్టు వినుకొండ మున్సిపాలిటి ఏ సెక్టార్ పరిధిలో ఉన్న ఏడబ్ల్యూసిలో ఉన్న సెంటర్లలో ఐదేళ్ళు నిండిన బాల బాలికలకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సిడిపివో అనురాధ, సూపర్‌వైజర్ మరియ కుమారిలు అధ్యక్షత వహించారు. పిల్లలకు సర్టిపికెట్లు అందజేశారు. మూడేళ్ళు నిండిన పిల్లలను తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. పిల్లలకు ఆంగ్ల విద్య, న్యూట్రీషన్ ఆహారం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.



## తొలిఏకాదశి నాడు కొండపై అఖండ జ్యోతి ప్రజ్వలన

**వినుకొండ, జూన్13, ప్రభాతవార్త:** తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా శాంతి ఆశ్రమ ట్రస్ట్ హిమాలయ గురూజీ ఆధ్వర్యంలో కొండపై ఈ నెల 29వ తేది అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు గురూజీ తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో హిమాలయ గురూజీ మాట్లాడుతూ వినుకొండ కొండపై వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో లోకకళ్యాణార్థం రెండవ సారి అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు, ప్రజలు అఖండ జ్యోతిని దర్శించుకొని స్వామివారి ఆశీస్సులు అందుకోవాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు హామీలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతాయి

### : కన్నా లక్ష్మీనారాయణ

**సత్తెనపల్లి, జూన్ 13 ప్రభాతవార్త :** చంద్రబాబునాయుడు హామీలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతాయని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని 10వ వార్డులో టిడిపి మినీ మేనిఫెస్టో ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే మహిళలు, రైతులు, యువత అన్ని సామాజిక వర్గాలకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపే హామీలు చంద్రబాబునాయుడు ఇచ్చారని, ప్రస్తుత వైకాపా పాలనలో రాష్ట్రం, ప్రజలు అంధకారంలోకి వెళ్ళిపోయారన్నారు. టిడిపి అధికారంలోకి వస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, పట్టణ అధ్యక్షులు, తెలుగుయువత అధ్యక్షులు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు పాల్గొని కరపత్రాలను పంపిణీ చేశారు.



## ఎమ్మెల్యే శంకరరావుకు ఘనసన్మానం

**క్రోసూరు, జూన్ 13 ప్రభాతవార్త :** గత పదేళ్ళుగా ఎవరూ పట్టించుకోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించినందుకు కాలేజీ అధ్యాపకులు, ఇతర సిబ్బంది ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కృతజ్ఞతలు తెలిపారు. గుంటూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే శంకరరావును కలిసిన సిబ్బంది శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. 2009లోనే పాలిటెక్నిక్ కాలేజ్ ప్రారంభించినా సొంత భవనం లేక సిబ్బంది, విద్యార్థులు ఇబ్బందులు పడ్డారన్నారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు చొరవతో కేవలం ఏడాదిన్నరలో రూ.7.25 కోట్లతో కాలేజ్ నిర్మాణం పూర్తి చేశారని కొనియాడారు. విద్యార్థులు, సిబ్బంది కష్టాలు తొలగించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు

**సత్తెనపల్లి, జూన్ 13 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్న ప్రతి నియోజకవర్గంలో ఒక స్కిల్ హబ్‌ను ఏర్పాటు చేసి వాటి ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ, ఉపాధి కల్పిస్తున్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ స్కిల్ హబ్ సెంటర్‌ను కేటాయించినట్లు మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ తెలియజేశారు. ఈ స్కిల్ హబ్ నందు ఒక బ్యాచ్ విద్యార్థినీ విద్యార్థులు శిక్షణ పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. వారికి సర్టిఫికెట్లను కమిషనర్ షమ్మీ చేతులమీదుగా అందజేశారు. కమిషనర్ మాట్లాడుతూ శిక్షణలో డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుల ద్వారా 30 మంది ఎంపికయ్యారని ప్రత్యేకంగా ఈ కోర్సుల కోసం బయట నేర్చుకోవాలంటే సుమారుగా రూ.30 వేల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం వారు ఏ ఖర్చు లేకుండా యువత కోసం ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.



## సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**క్రోసూరు, జూన్ 13 ప్రభాతవార్త :** అహర్నిశలు పేదల ఆరోగ్య సంక్షేమం, అభివృద్ధికై నిరంతరం ఆరాటపడే నిజమైన నాయకుడు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి అని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే సహకారంతో వారికి రూ.5.70 లక్షలు మంజూరయ్యాయి. వాటికి సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు లబ్ధిదారులకు అందజేశారు. పెదకూరపాడు మండలం గారపాడు గ్రామానికి చెందిన కంకణాల నాగేంద్రమ్మకు రూ.60 వేలు, క్రోసూరుకు చెందిన పాదర్తి నవరత్నవల్లికి రూ.1.20 లక్షలు, క్రోసూరు మండలం గుడిపాడుకు చెందిన షేక్.ఖాదర్‌బికు రూ.90 వేలు, పురాణం మనోజ్‌కుమార్‌కు రూ.3 లక్షల చెక్కులు అందజేశారు. అనారోగ్యంతో బాధపడే వారు, వైద్యానికి ఖర్చు పెట్టే స్థోమత లేని వారు సాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధిని ఆశ్రయించవచ్చన్నారు. పేదలకు సాయం చేసేందుకే సిఎంఆర్‌ఎఫ్ ఉందని ఎన్నో జీవితాలను నిలబెట్టిందని ఎమ్మెల్యే శంకరరావు అన్నారు.



## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

**అచ్చంపేట, జూన్ 13 ప్రభాతవార్త :** మండలంలోని కాస్తాల, కోనూరు గ్రామాలలో మంగళవారం త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. త్రైత సిద్ధాంతం - ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదికకి చెందిన నరసరావుపేట కమిటీ ఆధ్వర్యంలో త్రిమత ఏకైక గురువు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంధాలను ప్రచారం చేశారు. ఆత్మ, పరమాత్మ, జీవాత్మ అనే మూడు ఆత్మల వివరం తెలుసుకోవడం వలన ధర్మస్థాపన జరుగుతుందని అదే త్రైత సిద్ధాంత ముఖ్య ఉద్దేశమని కమిటీ అధ్యక్షులు కడియం పెద్దరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎలిశెట్టి రమేష్, పగడాల రామయ్య, తవిటి అమరలింగయ్య, కుంచాల చిన్న వెంకయ్య, కోవూరి చిన్న, వెంకటేశ్వర్లు, వెచ్చా రాజశేఖర్, పగడాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీపార్క్ వద్ద జరుగుతున్న మంచినీటి పైప్‌లైన్ పనుల పరిశీలన



**చిలకలూరిపేట, జూన్13, ప్రభాతవార్త:** పట్టణంలో గాంధిపార్క్ వద్ద జరుగుతున్న మంచినీటి పైప్‌లైన్ పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, కమీషనర్ చుక్కల గోవిందరావులు పరిశీలించారు. రూ13లక్షల వ్యయంతో కొత్త పైప్‌లైన్ వేసి మంచినీటి పైప్‌లైన్ లీకేజి సమస్యలకు శాశ్వత పరిష్కారం చేస్తున్నామని చైర్మన్ రఫాని తెలిపారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని చైర్మన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈ తోట వెంకటరమణ, శానిటరి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, ఎఈలు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డులో స్క్రీనింగ్ మిషనరినీ పరిశీలన



**చిలకలూరిపేట, జూన్13, ప్రభాతవార్త:** పట్టణంలోని డంపింగ్ యార్డ్ నందు పట్టణంలోని చెత్తనుండి వచ్చు వ్యర్ధ పధార్ధాలను వేరు చేయుటకు గాను స్క్రీనింగ్ మిషనరీలను ఎర్పాటు చేశారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, కమీషనర్ సిహెచ్ గోవిందరావులు ఈ మిషనరీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ తోటవెంకటరమణ, సానిటర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**యడ్లపాడు, జూన్ 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామంలోని అంగన్‌వాడీ రెండవ సెంటరు నందు మంగళవారం ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మహిళా శిశు సంక్షేమ ప్రాజెక్టు డైరెక్టర్ అరుణ విచ్చేసి ప్రసంగించారు. ప్రీ స్కూల్ ప్రాముఖ్యతలను గ్రామస్తులకు వివరించారు. విధిగా గ్రామస్థులు తమ పిల్లలను అంగన్‌వాడీ సెంటర్లకు పంపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపివో శాంతకుమారి, ఎసిడిపివో నిర్మలరాణి, ఎంపీపీ పిడతల థూన్సీసాగర్, ఎంపిటిసి అరుణ్, గ్రామ సర్పంచ్ వడ్డేపల్లి నరసింహారావు, సెక్రటరీ కె సాంబశివరావు, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు ఎమ్ వాణి, జోజమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎఎన్‌ఎమ్‌లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ...



**రొంపిచర్ల, జూన్ 13 ప్రభాతవార్త :** మండలంలోని పరగటిచర్ల గ్రామంలో భారీ అభయాంజనేయస్వామి ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించి ఆయన మాట్లాడారు. పరగటిచర్ల గ్రామ శివారులో 32 అడుగుల అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ చేసుకోవడం సంతోషమన్నారు. స్వామివారి ఆశీస్సులు, దీవెనలు గ్రామ ప్రజలతో పాటు నియోజకర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా పండాలని, అన్నదాతలు సంతోషంగా జీవించాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. అనంతరం ఆయన గ్రామ నాయకులతో కలిసి పలువురిని కలిశారు. ఆయన వెంట పార్టీ మండల నాయకులతో పాటు గ్రామ పెద్దలు ఉన్నారు.

## రొంపిచర్లలో పర్యటించిన మంత్రి అంబటి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



**రొంపిచర్ల, జూన్ 13 ప్రభాతవార్త :** మండలంలో మంగళవారం రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు మంగళవారం పర్యటించారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులకు సంబంధించి నిర్వహించిన పలు శుభకార్యాలలో వారు పాల్గొన్నారు. మండలంలోని వడ్లమూడివారిపాలెం గ్రామంతో పాటు పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని తహశీల్దార్ అంకారావు, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు, ఎన్‌ఎస్‌పి అధికారులు, వైకాపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అదే విధంగా ఆయా గ్రామాలలో వారికి ఘనంగా స్వాగతం పలికారు. అధికారులు మంత్రి అంబటి రాంబాబును, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని సత్కరించారు. వారి వెంట మండల పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## టిడిపి పాలనతోనే సంక్షేమం



**నరసరావుపేట, జూన్ 13 ప్రభాతవార్త :** టిడిపి పాలనతోనే పేదలకు సంక్షేమమని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మంగళవారం భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో మండలంలోని రావిపాడు గ్రామంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని డాక్టర్ అరవింద్‌బాబు పార్టీ నాయకుల తో కలిసి నిర్వహించారు. గ్రామంలోని సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. టిడిపి ప్రకటించిన మేనిఫెస్టో గురించి ఈ సందర్భంగా వివరించారు. యువత, విద్యార్థి, మహిళలు, రైతులకు మేనిఫెస్టోలో పెట్టపీత వేయడం జరిగిందన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే రైతులకు ప్రతి ఏడాది రూ.20 వేలు ఇస్తామన్నారు. రాష్ట్రంలోని రెండు కోట్ల మంది మహిళలకు ప్రతి నెల రూ.1500 లు అందిస్తామన్నారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది విద్యార్థులకు రూ.15 వేలు, మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని తెలియజేశారు. వైకాపా పాలనలో రాష్ట్రం మొత్తం అప్పులు, సమస్యల సుడిగుండంలోకి నెట్టవేయబడిందని తెలిపారు. ఖచ్చితంగా రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీకి విజయాన్ని అందించాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేములపల్లి వెంకటనరసయ్య, వేల్పుల సింహాద్రియాదవ్, కడియాల రమేష్, కుమ్మెత కోటిరెడ్డి, శీలు బాబూరావు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో వ్యక్తి హత్య

**మేడికొండూరు, జూన్ 13, ప్రభాతవార్త :**

మేడికొండూరు పరిధిలోని పేరేచర్ల జగనన్న కాలనీలో మంగళవారం వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన జరిగింది. ఈ సంఘటనపై మేడికొండూరు సిఐ వాసు తెలిపిన వివరాల ప్రకారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి శాలిహాహన నగర్‌కు చెందిన మంద సైదీశ్వరరావు(33) టాటా ఏసి వాహనం నడుపుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. రోజు మాదిరిగా మంగళవారం జగనన్న కాలనీకి బాడుగ నిమిత్తం వెళ్ళగా ఉదయం 10గంటల వరకు తన చరవాణి అందుబాటులో ఉందని అప్పటినుంచి ఇప్పటివరకు చరవాణి అందుబాటులో లేదని మృతుని భార్య తెలిపినట్లు సిఐ వాసు తెలిపారు. హత్యచేసినవారు అతని యొక్క తలపై ఏదైనా బలమైన వస్తువుతో కొట్టి గొంతుకోసి వెళ్ళారని హంతకుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు సీఐ తెలిపారు. సంఘటన వేలిముద్ర నిపుణులు, జాగిలాలతో ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టారు.

## విద్యార్థుల భవిష్యత్‌కు అన్ని విధాలుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది

### ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్



**తెనాలి, జూన్ 13, ప్రభాత వార్త :** విద్యార్థల విద్యా ప్రగతికి వారికి అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని ఇచ్చిన మాట ప్రకారం 2023=24విద్యా సంవత్సరానికి జగనన్న విద్యా కానుక పంపిణీ చేయడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. మండలంలోని కొలకలూరు గ్రామంలో జడ్‌పి హైస్కూల్ విద్యార్థులకు మంగళవారం ఎమ్మెల్యే శివకుమార్ చేతుల మీదుగా జగనన్న విద్యా కానుక కిట్లను లాంచనంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వారాహి యాత్ర విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు



**తెనాలి, జూన్ 13, ప్రభాత వార్త :** జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వారాహి యాత్ర జయప్రదం కావాలని కోరుతూ తెనాలి నియోజకవర్గంలో జనసేన పార్టీ పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ సూచనల మేరకు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం స్థానిక జనసేన నాయకులు పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ అన్నవరం సత్యదేవుని దర్శనంతో జనసేన వారాహి యాత్ర విజయ వంతం కావాలని ఆకాంక్షించారు. తొలి బహిరంగ సభ కత్తిపూడి కూడలిలో నిర్వహిస్తారని, అలాగే ప్రతి నియోజకవర్గంలో వివిధ వర్గాల ప్రజలతో మమేకమవుతూ ప్రభుత్వ అవినీతి వలన ప్రజలు ఎదుర్కొంటున్న కష్టనష్టాలు తెలుసుకుంటూ వాటిపై న్యాయపోరాటం చేయనున్నారని తెలిపారు. జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ప్రతి నియోజకవర్గంలో జనవాణి ద్వారా ప్రజలు ఇచ్చే విజ్ఞాపనలు స్వీకరిస్తారని వాటి పరిష్కారానికి న్యాయపోరాటం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తెనాలి నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ పసుపులేటి మురళీకృష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బందారు రవికాంత్, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ తోటకూర వెంకట రమణరావు, మాజీ కౌన్సిలర్లు జాకీర్ హుస్సేన్, హరిదాసు గౌరీశంకర్, యర్రు వెంకయ్యనాయుడు, మధుబాబు, గుంటూరు కృష్ణమోహన్, రాంబాబు, అమ్మిశెట్టి హరికృష్ణ, పార్టీలోని వివిధ నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి



**భట్టిప్రోలు, జూన్ 13, ప్రభాత వార్త :** జగనన్న కాలనీలలో లబ్ధిదారులందరూ త్వరితగతిన గృహాలు నిర్మించాలని రేపల్లె ఆర్డీవో జగన్నాధం పార్ధసారధి అన్నారు. మంగళవారం మండలంలోని ఐలవరం కాలనీని మండల అధికారులతో కలసి పరిశీలించారు. కాలనీలో 210మంది లబ్ధిదారులుగా ఎంపిక చేసి గృహాలు నిర్మించాలని ప్రభుత్వం తెలిపిన 90మంది ప్రారంభించగా 120మందిలో పురోగతి కనిపించకపోవడం వల్ల ఆయన అనుమానం వ్యక్తపరిచారు. దీనికి సంబంధించిన వివరాలు అధికారులు అడిగి తెలుసుకున్నారు. మరోసారి వారందరికీ అవగాహన కల్పించి ప్రారంభింప చేయాలన్నారు. అలా ప్రారంభించకపోతే అట్టువారికి నోటీసులు జారీ చేసి పట్టాలను రద్దు చేయాలని తహశీల్దార్‌కు సూచించారు. పట్టా రద్దు చేసిన ఆ స్థానంలో మరొకరికి కేటాయించాలని తెలిపారు. గృహ అవసరం కానీ వారికి మరోసారి సమీక్ష జరిపి అన్ని గృహాలు ప్రారంభించే విధంగా చూడాలని తహశీల్దార్లు, ఎంపీడీవోలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు ఎం.ఎల్.శ్రావణ్‌కుమార్, ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు, గృహ నిర్మాణ సంస్థ ఏఈ రావూరి సౌమ్య, ఆర్ఐ శివరామకృష్ణ, విఆర్ఓ అసిస్టెంట్ ఇంజనీర్లు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అందరూ వినియోగించుకోవాలి



**భట్టిప్రోలు, జూన్ 13, ప్రభాత వార్త :** ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను అందరూ వినియోగించుకోవాలని మండల అధ్యక్షురాలు దావూరి వెంకట లలితకుమారి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ హాలులో జరిగిన 2023=24సంవత్సరాల సంబంధించి ఆర్‌డిఏ జీవనోపాదులుపై సమీక్షా సమావేశం ఏపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ అధ్యక్షత వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి పాడి రైతు తమ పాడి పశువులకు ఇన్సూరెన్స్ తప్పని సరిగా చేయించాలన్నారు. జడ్‌పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి మాట్లాడుతూ పథకాలు అన్ని సామాజిక వర్గాలకు మరియు అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. పెదపులివర్రు పశువైద్యులు రోషన్‌బేగ్ మాట్లాడుతూ పశువుల కొనుగోలు వాటి ఇన్సూరెన్స్ ఏ విధంగా చేయాలో ప్రభుత్వ సబ్సిడీ వివరించారు. స్టేట్ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ మేనేజర్లు పిఎంఈజిటి మరియు పిఎంఎఫ్‌ఎం ఈలో రుణాలు తీసుకునే విధానం, ఎలాంటి అర్హతలు ఉండాలి, ప్రాజెక్ట్ రిపోర్ట్ ఎలా తీసుకోవాలో వివరించారు. ఏపిఎం మాట్లాడుతూ అన్ని రకాల జీవనోపాధుల గురించి యూనిట్ల గ్రౌండ్లోను ఎలా తీసుకోవాలి సబ్సిడీ ఎలా పొందాలి తిరిగి ఎలా చెల్లించాలో వివరించారు. సమావేశంలో భట్టిప్రోలు పశు వైద్యురాలు బి.లక్ష్మి రంజిత, స్టేట్ బ్యాంక్ మేనేజర్ లింగారెడ్డి, యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ లింగారెడ్డి, యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ లింగారెడ్డి, యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ నాయుడు, సీసీడిలు హానోక్, కేరజని, అకౌంటెంట్ బి.శిరీష, విఓఏలు పాల్గొన్నారు.

## వైకాపా గూండాలు వనరులను దోచేస్తుంటే చూస్తూ ఊరుకోం...

### టీడీపీ సీనియర్ నేత,మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్



**కొల్లిపర,జూన్ 13 ప్రభాతవార్త:** వైసీపీ పాలన వచ్చిన గత నాలుగేళ్ళుగా మట్టి..ఇసుక,బుసకలను వైసీపీ నాయకులు దోపిడి చేయటమే కాకుండా అక్రమ తవ్వకాలను అడ్డుకున్న వారిపై దౌర్జన్యం చేయటం సిగ్గుచేటని టీడీపీ సీనియర్ నేత,మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.మంగళవారం మండల పరిధిలోని పిడపర్రు గ్రామంలో మట్టి తవ్వకాలు అడ్డుకున్న విషయంలో వైసీపీ నాయకుల చేతుల్లో గాయాలపాలైన మాజీ సర్పంచ్,టీడీపీ నేత వేమూరు మోహన్‌ను మాజీమంత్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్,నక్కా ఆనందబాబు,టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యారావు స్థానిక టీడీపీ నాయకులతో కలసి ఆయన స్వగృహంలో పరామర్శించారు.ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ వైసీపీ నాయకులు అక్రమాలకు పాల్పడుతూ గుండాలుగా మారారన్నారు.మండలంలో ఇంత అక్రమ మైనింగ్ జరుగుతున్నా అధికారులు వారికి వత్తాసు పలకుతున్నారని ఆరోపించారు.ఈ ప్రాంతంలో వైసీపీ గూండాలు వనరులను దోచుకుంటూ ఉంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.మోహన్‌పై దాడి చేసిన అరుణ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలన్నారు.దాడికి పాల్పడిన వ్యక్తిపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ..307 కేసు నమోదు చేయాడాలని డిమాండ్ చేసారు.మాజీమంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ తవ్వకాలు అడ్డుకున్న మోహన్‌ను వైసీపీ నాయకులు,వైసీపీ గూండాలు కొట్టి దౌర్జన్యం చేసి తీసుకెళ్ళి హత్యచేయటానికి ప్రయత్నం చేసినటువంటి సంఘటన జిల్లాలోని పిడపర్రు గ్రామంలో జరగటం భాధాకరం అన్నారు.ఇది ప్రభుత్వానికి సిగ్గు మాలిన చర్య అన్నారు.వైసీపీ నేత చంద్రారెడ్డి ఇసుక..బుసక తవ్వి దోచుకుంటుంటే అతని కొడుకు అరుణ్‌రెడ్డి మట్టిని తవ్వకాలు చేసి మాఫియాగా తయారైనట్లు తెలిపారు.అరుణ్‌రెడ్డిని అరెస్టు చేసామని చెబుతున్నారని..అతనిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసారు.సమావేశంలో మండల టీడీపీ అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,రాష్ట్ర తెలుగురైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు,టీడీపీ నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి,ఆళ్ళ వీరారెడ్డి,ఆరే శేఖర్,బొల్లు యోగానందచటర్జి,బొమ్మ్ము శివారెడ్డి,కనపాల రవి తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ సక్రమంగా ఉండాలి

### : ఆర్టీవో పరందామిరెడ్డి



**నరసరావుపేట, జూన్ 13 ప్రభాతవార్త :** విద్యాసంస్థలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో స్కూల్ బస్సులు ఫిట్‌నెస్‌తో ఉండాలని జిల్లా రవాణా శాఖాధికారి టి.కె.పరందామిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో మాట్లాడారు. స్కూల్ బస్సుకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పర్మిట్, ట్యాక్స్, పొల్యూషన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. జిల్లాలో 800 స్కూల్ బస్సులకు గాను 650 బస్సులకు ఫిట్‌నెస్ రెన్యూవల్ చేయడం జరిగిందన్నారు. ఫిట్‌నెస్ లేకుండా తనిఖీలలో పట్టుబడితే వాహనాలను సీజ్ చేసి జరిమానా విధిస్తామన్నారు. డ్రైవర్ కంటి చూపు సక్రమంగా ఉండాలని, అత్యవసర ద్వారం, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఉండాలని ఈ సందర్భంగా జిల్లా రవాణాశాఖాధికారి టి.కె.పరందామిరెడ్డి తెలిపారు.

## విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు



**నరసరావుపేట టౌన్, జూన్ 13 ప్రభాతవార్త :** నరసరావుపేట టౌన్ డి-2 సెక్షన్ పరిధిలో విజిలెన్స్, ఏపిటిఎస్ ఆధ్వర్యంలో శనివారం విద్యుత్ కనెక్షన్ల తనిఖీ జరిగింది. విద్యుత్ మీటర్లకు సంబంధించి రీడింగ్‌లను ఈ సందర్భంగా అధికారులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్‌కృష్ణ, ఏడిఈ ఏడుకొండలు, విజిలెన్స్ ఏడిఈ, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం 580 సర్వీసులను పరిశీలించారు. వీటిలో 153 సర్వీసులకు రూ.3లక్షల 60 వేల 500లు అపరాధ రుసుం విధించారు. విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరమని ఈ సందర్భంగా విద్యుత్‌శాఖ అధికారులు హెచ్చరించారు.

## విద్యారంగాన్ని సర్వనాశనం చేస్తున్నారు : టిఎన్‌ఎస్‌ఎఫ్



**నరసరావుపేట, జూన్ 13 ప్రభాతవార్త :** విద్యారంగాన్ని సర్వనాశనం చేస్తున్నారని, పాలకుల పనితీరు బాగలేదని టిఎన్‌ఎస్‌ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు అన్నారు. మంగళవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం నవరత్నాలు అన్ని మోసాలేనన్నారు. ప్రతి పథకం వెనుక కుంభకోణాలు ఉన్నట్లు తెలిపారు. నాడు - నేడు పనుల్లో నాణ్యత లేదని, పేద పిల్లలకు విద్యను దూరం చేస్తున్నారని తెలిపారు. విద్యారంగంలో సంస్కరణలు తీసుకురావడంలో చంద్రబాబు సమర్ధుడన్నారు. విదేశీ విద్యా పథకం చంద్రబాబునాయుడు ఘనత అని తెలిపారు. ప్రభుత్వం ట్యాబ్‌లు ఇవ్వకముందే విద్యార్థులు ఆన్‌డ్రాయిడ్ ఫోన్‌లను వాడుతున్నారని తెలిపారు. చిన్నారులకు ఇచ్చే కానుకలను రాజకీయం చేయడం దిగజారుడుతనమని విమర్శించారు. కేంద్రం ఇచ్చిన లక్షల కోట్లను వైకాపా నాయకులు దాచుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర సంక్షేమ రథసారధి చంద్రబాబునాయుడేనని టిఎన్‌ఎస్‌ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు తెలిపారు.

## రాష్ట్రస్థాయి జూడో పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

**నకరికల్లు, జూన్ 13 ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి జూడో పోటీలకు జిల్లా జట్టును ఎంపిక చేయనున్నట్లు జిల్లా జూడో కార్యదర్శి జి.సాయిరాం తెలిపారు. ఏపి జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుపతిలో జూన్ 17 నుండి 19 వరకు ఇంటర్ డిస్ట్రిక్ జూడో ఛాంపియన్‌షిప్ బ్యాచ్-2023 నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో ఏపి టీమ్‌కు జూలై 5 నుండి 10వ తేదీ వరకు కర్ణాటకలో ఛాంపియన్‌షిప్ పోటీలు జరుగుతాయని ఆ జట్టుకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. జిల్లా బాల బాలికల జట్టులను ఈ నెల 14న పట్టణంలోని జిల్లా స్పోర్ట్స్ అధారిటీ స్టేడియంలో ఎంపిక చేస్తామన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఆధార్, బర్త్ సర్టిఫికెట్‌లతో హాజరు కావాలని జిల్లా జూడో సంఘం కార్యదర్శి సాయిరాం కోరారు.

## వ్యవసాయ రంగానికి ప్రభుత్వాలు అండగా నిలవాలి

### : డాక్టర్ అరవింద్‌బాబు




**నరసరావుపేట టౌన్, జూన్ 13 ప్రభాతవార్త :** వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రభుత్వాలు అండగా నిలవాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. స్థానిక ఎస్‌ఎస్‌ఎన్ కళాశాలలో రాష్ట్రస్థాయి సదస్సును మంగళవారం నిర్వహించారు. అఖిలభారత కిసాన్ సభ అధ్యక్షులు రావుల వెంకయ్య, డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య, నాయకులు కె.వి.వి.ప్రసాద్, పి.రామ చంద్రయ్య, సి.జె.ప్రతాప్, ముప్పాళ్ళ నాగేశ్వరరావు, ఆలపాటి సత్యనారాయణ, కాటమయ్య, జమలయ్య, జగన్నాధం, రంగారావు, వరప్రసాద్, రాము, కాసా రాంబాబు, వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య తదితరులు పాల్గొని మాట్లాడారు. పల్నాడులో ఉన్నటువంటి తొమ్మిది వ్యవసాయ మార్కెట్లు రాజకీయ పునరావాస కేంద్రాలుగా ఉన్నాయన్నారు. రైతులకు ఉపయోగం లేదన్నారు. ఖనిజ సంపద జిల్లాలో ఉన్నప్పటికీ 60 శాతం మంది పంటలపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. రైతుల కోసం పోరాటాలు చేసే సంఘాలకు అన్నివర్గాల ప్రజలు తగిన ప్రోత్సాహం ఇవ్వాలని సూచించారు. రైతుల ఆత్మహత్యలు కనపడకుండా హరిత విప్లవం రావాలని నాయకులు ఆకాంక్షించారు.

## సప్లిమెంటరీ పరీక్షలలో భావన విద్యార్థులకు అత్యధిక మార్కులు

**నరసరావుపేట, జూన్ 13 ప్రభాతవార్త :**

రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలలో భావన విద్యార్థులకు అత్యధిక మార్కులు లభించాయి. వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ గొంటు రామచంద్రారెడ్డి మంగళవారం తెలియజేశారు. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థులు రాణించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 470 మార్కులకు సుస్మిత, విస్సీలు 464 మార్కులు సాధించారన్నారు. అదే విధంగా 470 మార్కులకు 463 మార్కులను శివ అక్షయతేజ, బి.మహేశ్వరి సాధించడం జరిగిందన్నారు. 400లకు పైగా మార్కులను 189 మంది విద్యార్థులు సాధించడం ఎంతో సంతోషమన్నారు. ఇంటర్మీడియట్‌తో పాటు ఐఐటి, నీట్, పోటీ పరీక్షలకు సంబంధించి ప్రత్యేక శిక్షణ తమ విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలియజేశారు. తమ విద్యాసంస్థకు చేయూతనిస్తూ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించేందుకు ప్రోత్సాహం అందిస్తున్న తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గొంటు రామచంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ఐగ్రో విద్యార్థులకు సమగ్ర విజ్ఞానం



**నరసరావుపేట, జూన్ 13 ప్రభాతవార్త :**

అంతర్జాతీయ ఐగ్రో పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థికి సంపూర్ణమైనటువంటి అన్ని అంశాలతో కూడిన విజ్ఞానాన్ని అందిస్తున్నామని పాఠశాల ఛైర్మన్ పల్లబోతుల వెంకట్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో 2023-2024 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ఎల్‌కేజీ నుండి పదవ తరగతి వరకు జరుగుతున్నట్లు తెలిపారు. సిబిఎస్‌ఈ సిలబస్‌తో విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడం జరుగుతుందన్నారు. విద్యాబోధనలో ఎటువంటి రాజీ లేకుండా ముందుకు వెళ్తున్నామన్నారు. సిబిఎస్‌ఈ సిలబస్‌ను ఎంతో అనుభవం ఉన్నటువంటి ఉపాధ్యాయులతో సులభమైన పద్ధతిలో విద్యార్థులకు బోధించడం జరుగుతుందన్నారు. పాఠశాలలో ప్రస్తుతం జరుగుతున్న అడ్మిషన్లను తరగతి గదికి 25 మందిని మాత్రమే తీసుకోవడం జరుగుతుందన్నారు. చదువుతో పాటు క్రీడలను బోధించడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఏదో ఒక క్రీడలో రాణించేందుకు అవసరమైన శిక్షణ ఇస్తామన్నారు. స్థాపించిన మొదటి సంవత్సరంలోనే న్యూఢిల్లీ నుండి సిబిఎస్‌ఈ సిలబస్‌కు అనుమతులు సాధించిన ఏకైక విద్యాసంస్థ ఐగ్రో పాఠశాల అని తెలిపారు. ఎప్పటికప్పుడు విద్యాబోధనలో తగిన మార్పులు, చేర్పులు చేసుకునేందుకు విద్యార్థుల తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. వారి నుండి తగిన సలహాలు, సూచనలు తీసుకొని అమలు చేస్తున్నామన్నారు. ప్రతి క్లాస్‌కు ఒక ఆయాను, బస్సుకు సంబంధించి ఒక డ్రైవర్, ఒక కేర్ టేకర్ ఉంటారన్నారు. అదే విధంగా కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, అత్యాధునిక సైన్స్ ల్యాబ్ ఐగ్రో పాఠశాలలో ఉంటుందన్నారు. తాము అందిస్తున్న విద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఛైర్మన్ పల్లబోతుల వెంకట్ విద్యార్థులను, తల్లిదండ్రులను కోరారు.

# బిజెపి, షిండేశివసేన మధ్య పోస్టర్ల వార్

## పొత్తుకు చిచ్చుపెట్టిన సర్వే గణాంకాలు

**ముంబయి, జూన్ 13:** మహారాష్ట్రలో ఇపుడు పోస్టర్ల వార్ నడుస్తోంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే శివసేన ఇపుడు ఈ వివాదంలో కేంద్ర బిందువుగా నిలిచింది. సేనా బిజెపి పొత్తులకు బీటలు వారేందుకు ఈ పోస్టర్లు ఆజ్యంపోస్తున్నాయి. మోడీ ఇన్ రాష్ట్ర, షిండే ఇన్ మహారాష్ట్ర నినాదంతో వెలిసిన పోస్టర్లు ఇపుడు రాష్ట్రంలో బిజెపి షిండేవర్గం శివసేనమధ్య చిచ్చురేపుతున్నాయి. అంతకుముందు ఇదే నినాదాన్ని బిజెపి కేడర్ ప్రచారంలోనికి తెచ్చింది. ఢిల్లీమే నరేంద్ర ఔర్ రాజ్యమే దేవేంద్ర అన్న నినాదాన్ని ప్రచారంచేసింది. ఇపుడు అదే తరహాలో షిండే ఇన్ మహారాష్ట్ర, మోడీ ఇన్ రాష్ట్ర నినాదాన్ని షిండే వర్గం ప్రచారానికి శ్రీకారంచుట్టింది. దీనితో ఇపుడు రెండుపార్టీల మధ్య రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అగాథం మరింతపెరిగే ప్రమాదం ఉందని తెలుస్తోంది. అంతేకాకుండా ఈప్రకటనలో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే తన డిప్యూటిసిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌కంటే ఎక్కువ పరపతి పొందుతున్నట్లు వర్ణిఇంచారు. ఒక ప్రవేట్ ఛానెల్, మరో ఏజెన్సీలు సంయుక్తంగా నిర్వహించిన సర్వేలో షిండేకే ఎక్కువ ప్రజాదరణ ఉన్నట్లు ఆ వర్గం చెప్పుకుంటున్నది. సర్వేప్రకారంచూస్తే మహారాష్ట్రలో 26.1శాతం మంది ఏక్‌నాథ్‌షిండేను తదుపరి ముఖ్యమంత్రిగా భావిస్తుంటే 23.2 శాతం మంది దేవేంద్ర ఫడ్నవిస్‌కు మద్దతిస్తున్నట్లు తేలిందని ఈ పోస్టర్లలో ఉటంకించారు. అంతే కాకుండా ఇదే ప్రకటనలో బిజెపని 30.2శాతం ప్రజలమద్దతు పొందుతుంటే షిండే వర్గం శివసేనకు 16.2శాతం మద్దతు లభిస్తోందని, ఈ రెండుపార్టీలు సంయుక్తంగా 46శాతం ప్రజాదరణను పొందుతున్నట్లు వెల్లడించింది. ప్రధానిమోడీ, సిఎం ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ పథకాలే కారణమని ఆ పోస్టర్లలోప్రచారంచేసారు. ఈ ప్రకటనపోస్టర్లపై ఉద్ధవ్‌థాకరే వర్గం సంజయ్‌రౌత్ మండిపడ్డారు. బాలాసాహెబ్ థాకరే పేరును సైతం ప్రస్తావించకుండా కోట్లరూపాయలు ప్రచారానికి ఖర్చుచేసారని షిండేవర్గంపై మండిపడ్డారు. షిండే వర్గం ప్రధానిమోడీ, అమిత్‌షాలకు భయపడుతున్నదని, అందువల్లనే శివసేన వ్యవస్థాపకులు బాలాసాహెబ్ థాకరేను పూర్తిగా విస్మరించారన్నారు. ఎన్‌సిపి నేత క్లైడ్‌క్యాస్ట్రో మాట్లాడుతూ ఎవరైతే రాష్ట్రమే నరేంద్ర, రాజ్యమే దేవేంద్ర అని అన్నారో ఇపుడు ఏక్‌నాథ్‌షిండేను ముఖ్యమంత్రిగా అంగీకరించారని, ఫడ్నవిస్‌కంటే షిండేవైపే మొగ్గుచూపించారని, ఇది ఎంతో విషాదకరమైన రోజు అని ఎద్దేవాచేసారు. షిండే వర్గం ప్రతినిధి దీపక్ కేసార్కర్ మాట్లాడుతూ ఎలాంటి అపోహలకు తావులేదని, డిప్యూటిసికి ఫడ్నవిస్‌తో ఈరోజువచ్చిన అడ్వర్టయిజ్‌మెంట్‌పై మాట్లాడామని, ముఖ్యమంత్రి, ఆయన డిప్యూటి ఇద్దరూ కలిసి సమిష్టిగా ప్రభుత్వ సుపరిపాలనకు పనిచేస్తున్నారని కేసార్కర్ అన్నారు. ఇదిలా ఉంటే సిఎం, డిప్యూటీ సిఎంలు ఏకాంతంగా భేటీ అయినట్లు తెలుస్తోంది. భిజెపి షిండేసేనలో ఉన్న విభేదాలపై ప్రస్తావించి ఈ యాడ్‌ను కూడా చర్చించినట్లు సమాచారం. బిజెపి బాస్‌ల అంగీకారంతోనే ఈ ప్రకటన విడుదలయిందని చెపుతున్నారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేపై జరుగుతున్న ప్రతికూల ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు బిజెపి షిండేసేన వర్గాలు సంయుక్తంగా మరింతగా ప్రజాదరణ పొందేందుకు ఈ వ్యూహంఅనుసరిస్తున్నట్లు తేలింది. అలాగే పనితీరు సక్రమంగాలేని షిండేశిబిరం మంత్రుల తొలగింపు అంశం కూడా సమావేశంలోప్రస్తావించారు. ప్రతిపక్షాలు మన ఐక్యతమధ్య చిచ్చుపెట్టేందుకు కృషిచేస్తుననదని రెండు పార్టీలమధ్య మరింత సమన్వయంతో ముందుకువెళ్లాల్సి న అవసరం ఉందని అన్నారు. బిజెపని ఎమ్మెల్సీ ప్రవీణ్ దారేకర్ మాట్లాడుతూ షిండేనను ప్రశంసిస్తు వెలిసిన పోస్టర్లపై మాకేలాంటి అభ్యంతరాలు లేవని అన్నారు. అయితే ఫడ్నవిస్‌కు ఉన్న ప్రజాదరణ షిండేకంటే తక్కువగా ఉందని చెప్పడం మంచిది కాదని అన్నారు. మనం సంయుక్తంగా మన బలం ప్రతిపక్షానికి చూపించాలని, మనలో మనకి కాదని అన్నారు. శివసేన ఎంపి గజాన కిరిటికర్ 40 మంది షిండే శిబిరం ఎమ్మెల్యేలే బిజెపిని మహారాష్ట్రలో మళ్లీ అధికారంలోకి తెచ్చారనిచేసిన వ్యాఖ్యలను వ్యతిరేకించారు. ఒక్కచేతితో చప్పట్లు కొట్టలేరని, బిజెపి షిండేసేన సమిష్టిగా కలిస్తేనే ప్రభుత్వం ఏర్పాటుచేయగలిగాయని గుర్తుచేసారు.



# ద్వారకా నగరం వైపు దూసుకొస్తోన్న

# పెను తుఫాన్



**అహ్మదాబాద్, జూన్ 13:** అరేబియా సముద్రంలో ఏర్పడిన పెను తుఫాన్ బిపర్‌జాయ్ మరింత ఉగ్రరూపాన్ని దాల్చింది. గుజరాత్ తీరం వైపు దూసుకొస్తోన్న ఈ తుఫాన్ అంతకంతకూ బలపడుతోంది. తుఫాన్ ధాటికి గుజరాత్ గజగజ వణికిపోతోంది. అటు పాకిస్థాన్ తీరంపైనా ఈ తుఫాన్ ప్రభావం పడింది. బుధవారం జఖావ్ పోర్ట్ వద్ద తీరాన్ని దాటుతుందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. మంగళవారం తెల్లవారు జామున 5.30 గంటల సమయానికి పోర్బందర్‌కు నైరుతి దిశగా 300 కిలోమీటర్లు, దేవభూమి ద్వారక నగరానికి 290, జఖావ్ పోర్ట్‌కు 340, నలియా తీరానికి 350 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. గంటకు ఏడు కిలోమీటర్ల వేగంతో గుజరాత్ తీరంవైపు కదులుతోంది. బుధవారం మధ్యాహ్నం తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. జఖావ్ పోర్ట్ వద్ద తీరాన్ని తాకుతుందని తెలిపింది. దీని ప్రభావంతో గుజరాత్ తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తోన్నాయి. సౌరాష్ట్ర, కచ్ జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతున్నాయి. ద్వారక, నలియాల్లో అర్థరాత్రి నుంచి ఓ మోస్తరు వర్షం పడిందని, తుఫాన్ తీరానికి సమీపిస్తోన్న కొద్దీ తీవ్రత పెరుగు తుదని అహ్మదాబాద్‌లోని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. మత్స్యకారులెవరూ సముద్రంలోకి వెళ్లకూడదని సూచించింది. సౌరాష్ట్ర, కచ్ జిల్లాలకు వాతావరణ కేంద్రం ఆరేంజర్ అలర్ట్‌ను జారీచేసింది. ఈ నేపథ్యంలో గుజరాత్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎన్డీఆర్ ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బలగాలను మోహరింపచేసింది. మత్స్యకార గ్రామాలను ఖాళీ చేయించింది. తుఫాన్ ప్రభావానికి గురయ్యే పట్టణాల్లో చర్యలను తీసుకుంది. లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించింది. ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసింది. తుఫాన్ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. ఆయా రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, ప్రకృతి వైప రీత్యాల నిర్వహణ విభాగం అధికారులను వర్ష తీవ్రతను అడిగి తెలుసుకున్నారు.

## అమెరికా పర్యటనలో ప్రధాని మోడీకి బైడెన్ ప్రత్యేక విందు ఏర్పాట్లు!



**వాషింగ్టన్, జూన్13:** భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 21 నుంచి 24 వరకు అమెరికాలో పర్యటించనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అగ్రరాజ్య అధ్యక్షుడు జో బైడెన్, ప్రథమ మహిళ జిల్ బైడెన్‌లు జూన్22న వైట్‌హౌస్‌లో మోడీకి అధికార విందు ఇవ్వనున్నారు. అయితే అంతకుముందు రోజే బైడెన్ కుటుంబం ప్రధాని మోడీతో ప్రత్యేక విందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. జూన్ 22న వైట్‌హౌస్ సౌత్ లాన్‌లో మోడీకి ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తు న్నారు. అంతకు ముందు రోజు రాత్రి మోడీ తో బైడెన్, ఆయన కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా భేటీ అయ్యే అవకాశం ఉంది. ఈ సమావేశం చాలా ప్రత్యేకం. ఇద్దరు నేతల మధ్య స్నేహపూర్వక భాగస్వామ్యానికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది అని తెలిపారు. త్వరలో వైట్‌హౌస్ వర్గాలు అధికారికంగా వివరాలు వెల్లడించే అవకాశం ఉందని చెప్పారు.

# ఒక్కో ఉద్యోగానికి ఒక్కో రేటు కార్డు పెట్టి అమ్ముకున్నారు

## మమత, లాలూపై మోడీ ఘాటు వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జూన్13:** కాంగ్రెస్ నేతృత్వం లోని యుపిఎ ప్రభుత్వంలో రైల్వేశాఖ మంత్రులుగా పనిచేసిన బెంగాల్ సిఎం మమతా బెనర్జీ, లాలూ ప్రసాద్ యాదవ్‌లే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఉద్యోగాలకు డబ్బులు తీసుకుని, ఒక్కో రేటు కట్టి అమ్ముకున్నారని మోడీ ఆరోపించారు. కానీ తమ ప్రభుత్వం యువత భవిష్యత్తును కాపాడేందుకు కృషి చేస్తోందని ఉద్ఘాటించారు. రోజ్‌గార్ మేళాలో భాగంగా ఉద్యోగాలు సాధించిన 70 వేల మందికి నియామక పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ ఒక రాష్ట్రంలో ఉద్యోగాల కోసం డబ్బులు తీసుకున్న కుంభకోణం గురించి మన మీడియాలో కథనాలను చూశాం. మరో రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ విషయంలో భారీ కుంభకోణం జరిగినట్లు దర్యాప్తులో తేలింది. ఇది దేశంలోని యువతకు చాలా ఆందోళన కలిగించే విషయం అని ప్రధాని వ్యాఖ్యానించారు. మీకు ప్రభుత్వ ఉద్యోగం కావాలంటే అక్కడ ప్రతి ప్రభుత్వ ఉద్యోగానికి ఓ రేటు చూపే కార్డు ఉంటుంది. ఈ కార్డుల ద్వారా పేదలను దోచుకున్నారు. ఒక్కో పోస్టుకు ఒక్కో రేటు నిర్ణయించారు. స్వీపర్ ఉద్యోగానికి ఒక రేటు. డ్రైవర్ ఉద్యోగానికి ఇంకో రేటు. మీకు నర్సు, క్లర్క్ లేదా టీచర్ ఉద్యోగం కావాలంటే మరో రేటు ఉంటుంది. ప్రతి పోస్ట్ కోసం రేటు కార్డ్ ఆ రాష్ట్రంలో నడుస్తుంది. స్వార్థ రాజకీయ పార్టీలు ఉద్యోగాల కోసం రేటు కార్డులను నిర్ణయిస్తున్నాయి అని పరోక్షంగా దీదీ, లాలూలపై మోడీ విరుచకుపడ్డారు. పశ్చిమబెంగాల్‌లో మున్సి పాలిటీలు, కార్పొరేషన్లలో డబ్బులకు ఉద్యోగాలిచ్చే రాకెట్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బయటపెట్టిన విషయాన్ని పరోక్షంగా ప్రధాని ప్రస్తావించారు. బీహార్‌లో రైల్వే ఉద్యోగం కోసం భూములు లంచంగా తీసుకున్న కుంభకోణం గురించి కూడా ప్రధాని చెప్పుకొచ్చారు. ఇటీవల మరో కేసు బయటకు వచ్చింది. ఓ రైల్వే మంత్రి ఉద్యోగం ఇప్పిస్తానంటూ పేద రైతుల భూమిని లాగేసుకున్నాడు. ఉద్యోగం ఇప్పించడానికి భూములు తీసుకున్న కేసుపై సిబిఐ దర్యాప్తు కూడా సాగుతోంది అని మోడీ చెప్పారు. ఇక్కడ రెండు విషయాలు స్పష్టంగా ఉన్నాయి. బంధుప్రీతి పార్టీలు, వారసత్వ రాజకీయాలు చేసే పార్టీలు, ఉపాధి పేరుతో దేశంలోని యువతను దోచుకుంటున్నాయి. మరోవైపు యువత భవిష్యత్తు, కలలను సాకారం చేసేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తోంది అని అన్నారు.

## తల్లిని హత్య చేసి.. సూట్ కేసులో కుక్కి, పోలీస్ స్టేషన్‌కు..



**బెంగళూరు, జూన్ 13:** సమాజంలో అరాచకాలు, హత్యలు పెరిగిపోతున్నాయి. మానవత్వం మరచి క్రూరంగా ప్రవర్తిస్తున్నారు. రక్తసంబంధాలను కూడా విస్మరించి దారుణాలకు తెగపడుతున్నారు. క్షణికావేశంలో నిండు జీవితాలను బలి తీసుకుంటున్నారు. తాజాగా కర్ణాటక రాజధాని బెంగళూరులో ఇలాంటి ఘోరమే వెలుగుచూసింది. 39 యేళ్ల ఓ మహిళ నవమాసాలు మోసి జన్మనిచ్చిన తల్లినే అతి కిరాతకంగా హత్య చేసింది. అంతేకాకుండా తల్లి మృతదేహాన్ని సూట్‌కేసులో కుక్కింది. తర్వాత సూట్‌కేసును బెంగళూరు పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి పోలీసుల ఎదుట లొంగిపోయింది. మైకో లేఅవుట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఈ ఘటన చోటు చేసుకుంది. నిందితురాలిని ఫిజియోథెరపిస్ట్ సేనాలి సేన్‌గా గుర్తించారు. ఆమె తన భర్తతో కలిసి పశ్చిమ బెంగాల్‌లో నివసిస్తోంది. కొంతకాలంగా తన తల్లి బీవాతో కలిసి బిలేకహల్లిలోని ఎంఎస్ఆర్ అపార్ట్‌మెంట్‌లో ఉంటోంది. తల్లీకూతుళ్లకు తరచూ గొడవలు అవుతున్నాయి. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య సోమవారం మరోసారి వాగ్వాదం జరిగింది. కోపంతో తల్లికి ఎక్కువ మోతాదులో నిద్రమాత్రలు ఇచ్చింది. దీంతో బీవా అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో టవల్‌తో గొంతు నులిమి హత్య చేసింది. మృతదేహాన్ని ట్రాలీ బ్యాగ్‌లో కుక్కి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లింది. ఇంట్లో తగాదాల కారణంగా తల్లిని తానే హతమార్చినట్లు పోలీసుల ఎదుట లొంగిపోయింది. పోలీసులు నిందితురాలిని అదుపులోకి తీసుకున్నారు. సోనాలీ భర్త టెక్కీ, ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఘటన జరిగినప్పుడు అతను ఆఫీస్‌కు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఈ హత్యవిషయాన్ని పోలీసులు అతనికి తెలుపగా, షాక్ అయ్యాడు. తన తల్లే తనను చంపేయమని కోరిందట..ఎఅమ్మ తన భర్త వద్దకు వెళ్తానన్నది. అక్కడి ఆయనతో ప్రశాంతంగా ఉంటానని చెప్పింది. తనను చంపమని ఆమె కోరింది. అందుకే మొదట నిద్రమాత్రలు ఇచ్చాను. ఆ తర్వాత మూర్ఛ రావడంతో మెత్తతో ఊపిరిఆడకుండా చేసి అమ్మను చంపేశా' అని చెప్పుకొచ్చింది. ఇది విని పోలీసులు నిర్ఘాంతపోయారు.

## ప్రపంచదేశాల్లో వైరస్ కేసులు 69.03 కోట్లు

**జెనీవా, జూన్ 13:** ప్రపంచదేశాల్లోకరోనా మళ్లీ పెరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 69.03 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.90 లక్షలమందిచనిపోయారు. మరో 37,562 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.95 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.64 లక్షల మందిచనిపోయారు.

**68.90 లక్షలకు చేరిన మరణాలు**

మరో 5626 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.18 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.68 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 16.35 లక్షల మందిచనిపోయారు. మరో 6007 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రిక వరీలు 12.28 కోట్లకుపైగా ఉన్నాయి. వీరు కాకుండారో 2.389 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.78 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 15.47 లక్షల మందిచనిపోయారు. మరో 15,178 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.48 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 13.56 లక్షల మంది చని పోయారు. మరో 10.104 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.47 కోట్లకు పైగా ఉంటే మరో 9,30,203 మంది పరిస్థితి విషమించింది. ఆఫ్రికా దేశాల్లో 1.28 కోట్లకుపైగా నమోదుకాగా 2,58,782 మంది చనిపోయారు.

## టాటాస్టీల్‌ప్లాంట్‌లో గ్యాస్ లీక్ 19 మందికి అస్వస్థత

**భువనేశ్వర్;జూన్ 13:** ఒడిశాలోని టాటాస్టీల్‌ప్లాంట్‌లో గ్యాస్ లీక్ అయి 19 మంది అస్వస్థతకు లోనయ్యారు. టాటస్టాల్ మేరామండలి వర్క్స్ ప్రాంతంలో బిఎఫ్‌పిపి2 పవర్‌ప్లాంట్‌నుంచి ఒక్కసారిగా వాయువు ఎగజిమ్మింది. దీనితో ప్లాంట్‌లోపనిచేస్తున్న 19 మంది తీవ్ర అస్వస్థతకు లోనయినట్లు అధికారులు తెలిపారు. ఒడిశాలోని ఢెంకనాల్ ప్లాంట్‌లో ఈ సంఘటన జరిగిందని టిసిఎస్ ఒక ప్రకటనకూడా విడుదలచేసింది. మొత్తం పవర్‌ప్లాంట్‌ఆవరణలోనికి ఎవ్వరికీ ప్రవేశించేందుకు అనుమతించకుండా అత్యవసర పనులను ప్రారంభించినట్లుకంపెనీ ప్రకటించింది. ఈ సంఘటన మధ్యాహ్నం ఒంటిగంటప్రాంతంలో జరిగింది. ఆసమయంలో ప్లాంట్‌లోపనిచేస్తున్న అతికొద్దిమందిని కూడా ఆక్యుపేషనల్ హెల్త్‌సెంటర్‌కు తరలించామని, ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు వివరించారు. కంపెనీ అంబులెన్స్‌లోనే వారిని చికిత్సా కేంద్రానికి తరలించామని టిసిఎస్ వెల్లడించింది. బాధిత కుటుంబసభ్యులను సంప్రదించామని, వారికి తగినంత సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులతో సమన్వయంతోపనిచేస్తున్నామని, అంతర్గతంగా కంపెనీ తరపున సంఘటనపై విచారణకు ఆదేశించినట్లు కంపెనీ ప్రకటించింది.



## జెలెన్‌స్కీ సొంత నగరంపై క్షిపణులతో విరుచుకుపడ్డ రష్యా!

**కీవ్, జూన్ 13:** ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సొంత నగరం క్రైవీ రిహ్‌పై రష్యా సోమవారం అర్థరాత్రి క్షిపణులతో విరుచుకుపడింది. ఈ దాడుల్లో ఓ ఐదంతస్తుల అపార్ట్‌మెంట్ భవనం సహా పలు ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. శిథిలాల కింద ఎవరైనా చిక్కుకుపోయి ఉండొచ్చని ఆ నగర మేయర్ ఆందోళన వ్యస్తం చేశారు. దీనికి సంబంధించి చిత్రాలను డెనిప్రోపెట్రోవ్స్క్ గవర్నర్ షెర్హీలిసాక్ టెలిగ్రామ్‌లో పోస్టు చేశారు. ఇప్పటి వరకు ముగ్గురు చనిపోగా, దాదాపు 25 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. ఇక దాడిలో దెబ్బతిన్న ఐదంతస్తుల భవనం ఇప్పటికీ మంటల్లోనే చిక్కుకుని ఉందన్నారు. మరోవైపు కీవ్‌పై కూడా రష్యా దాడులను కొనసాగించింది. కానీ ఆ నగరానికి రక్షణగా ఉన్న ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు పలు క్షిపణులను కూల్చివేశాయని కీవ్ ప్రాంత మిలిటరీ రీజియన్ ప్రతినిధులు వెల్లడించారు. మరోవైపు ఉక్రెయిన్ రాజధాని కీవ్ సహా పలు నగరాల్లో సోమవారం మొత్తం గగనతల రక్షణ వ్యవస్థ సైరన్ మోగుతూనే ఉంది. మరోవైపు ఖర్కీవ్‌పై డ్రోన్ దాడులు జరిగినట్లు మేయర్ వెల్లడించారు. ప్రధానంగా పౌర నివాసాలపై రష్యా డ్రోన్లు దాడులు చేసినట్లు తెలిపారు. క్రైవ్‌స్కీ జిల్లాలో ఓ కంపెనీ, సాల్టివిస్కీ జిల్లాలో ఓ గిడ్డంగి దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. క్రైవీ రిహ్‌పై రష్యా దాడులు చేయడాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఖండించారు. రష్యా హంతకులు, సామాజన్య ప్రజలు, వారు నివసించే భవనాలు, పట్టణాలపై యుద్ధం ప్రకటించారు అన్నారు.

రష్యా దాడిలో మృతి చెందిన వారికి సంతాపం, ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు సానుభూతి తెలియచేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఘటనకు కారణమైన క్షిపణులను ప్రయోగించిన వారు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## జరిమానా తగ్గించేందుకు 12 లక్షల లంచం డిమాండ్

## ఇపిఎఫ్‌ఒ ఉద్యోగిని వలవేసి పట్టుకున్న సిబిఐ అధికారులు

**న్యూఢిల్లీ,జూన్ 13:** కార్మికశాఖపరిధిలోని ఇపిఎఫ్‌ఒ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగి 12 లక్షల లంచం తీసుకుంటుండగా సిబిఐ అధికారులు పట్టుకుని అరెస్టుచేసారు. ఆసుపత్రిమేనేజర్‌పై విధించిన పెనాల్టీమొత్తం సరిచేసేందుకుగాను ఇపిఎఫ్‌ఒ అధికారి 12 లక్షల లంచం డిమాండ్‌చేసినట్లు తేలింది. ఇపిఎఫ్‌ఒతూర్పు ప్రాంతీయ కార్యాలయంలోపనిచేస్తున్న రిషిరాజ్ ఈ స్కెచ్‌వేసుకున్నాడు. అయితే సమాచారం సిబిఐకి తెలియడంతో





మాటువేసి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. దేశరాజధానిలోని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఈమేరకు సిబిఐకి ఫిర్యాదు చేయడంతో ఈ దాడులు నిర్వహించారు. మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని రిషిరాజ్ తనిఖీలుచేసారు. ఆసుపత్రి రికార్డుల నిర్వహణలో అనేక లోపాలునానయని, ఫలితంగా ఆసుపత్రిపై 15 కోట్ల జరిమానా కూడా విధించే స్రపమాదం ఉందని చెప్పాడని సిబిఐ ప్రతినిధి వెల్లడించారు. జరిమానాను గణనీయంగా తగ్గించేందుకుగాను రాజ్ జరిమానా మొత్తంలో 20శాతం తనకు లంచం ఇవ్వాలని డిమాండ్‌చేసాడని, ఆ తర్వాత ఈ మొత్తం కాస్తా 12 లక్షలకు అంగీకరించాడని అధికారులు తెలిపారు. 12 లక్షలను తీసుకుంటుండగా సిబిఐ అధికారులు స్వయంగా దాడిచేసి పట్టుకున్నారు. అలాగే నిందితుడి నివాసాల్లోకూడా దాడులు నిర్వహించారు. సమాచారంకోసం లోతుగా దర్యాప్తుచేస్తున్నట్లు సిబిఐ ప్రతినిధి వివరించారు.

# ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ మంత్రివర్గం నుంచి వైదొలగిన సంతోష్‌సుమన్



**పాట్నా, జూన్ 13:** బీహార్‌లో ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ మంత్రివర్గం నుంచి సంతోష్‌సుమన్ మంగళవారం వెలదొలగారు. ఈ నెల 23న పాట్నాలో ప్రతిపక్షాల సమావేశం నిర్వహించనున్న తరుణంలో మాజీ ముఖ్యమంత్రి జితన్‌రామ్ మాంజీ కుమారుడు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి సంతోష్‌సుమన్ తన పదవికి రాజీనామా చేయడం ముఖ్యమంత్రికి పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్టే కనిపిస్తున్నది. జనతాదళ్ (యు) సీనియర్ నేత, ఆర్థికమంత్రి విజయ్‌కుమార్‌చౌదరితో సమావేశమైన వెంటనే మంత్రి సంతోష్‌సుమన్ రాజీనామా చేశారు. ప్రతిపక్షాలతో సమావేశం జరగాల్సి న ఉన్న కీలకమైన తరుణంలో నితీశ్ మంత్రివర్గం నుంచి వైదొలగడానికి కారణమేమిటన్న ప్రశ్నకు.. తమపై ఎంతో ఒత్తిడి ఉందని, పైగా తమ పార్టీని జెడి(యు)లో విలీనం చేయాలని పదేపదే అడుగుతున్నారని, అయితే దీనికి తమ పార్టీ నాయకత్వం అంగీకరించే స్థితిలో లేదన్నారు. అయితే తమ పార్టీ ఉనికికే ప్రమాదం కలుగుతున్న దశలో తమ పార్టీ జెడి(యు)లో విలీనం చేయడం కన్నా మంత్రివర్గం నుంచి తప్పుకోవడమే మంచిదని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తాము పార్టీ ఏర్పాటు చేయడానికి చాలా కష్టపడ్డామని, ఆ దృష్ట్యా తమ పార్టీని విలీనం చేసే ఎటువంటి అవకాశం లేదన్నారు. హిందుస్థానీ అవామ్ మోర్చా (సెక్యులర్) హెచ్ఎఎం(ఎస్) మహాగట్‌బంధన్‌తోనే కొనసాగుతామని, కూటమి నుంచి ఇంకా బయటకు రాలేదని సంతోష్‌సుమన్ స్పష్టం చేశారు. 2024లో జరగనున్న ఎన్నికల్లో తమ పార్టీకి 5 లోక్‌సభ సీట్లు ఇవ్వాలని హెచ్ఎఎం(ఎస్) అధినేత జితిన్‌రామ్ మాంజీ డిమాండ్ చేశారు. అంతేగాకుండా పాట్నాలో ఈ నెల 23న జరగనున్న ప్రతిపక్షాల సమావేశానికి తమకు ఆహ్వానం అందకపోవడంపై కూడా మాంజీ తీవ్రంగా అసంతృప్తి చెందారు. ప్రస్తుతం.. బీహార్ రాష్ట్ర అసెంబ్లీలో మాంజీకి చెందిన హెచ్ఎఎం(ఎస్) పార్టీకి నలుగురు ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీ ఉన్నారు. గత సంవత్స రం బిజెపితో నితీశ్‌కుమార్ పొత్తు విచ్ఛిన్నం కావడంతో మహాగట్‌బంధన్‌కు మాంజీ బేషరతుగా మద్దతు ఇచ్చిన విషయం తెలిసిందే. బిజెపి నుంచి చాలా పెద్ద ఆఫర్ ఉన్న హెచ్ఎఎం(ఎస్) అధినేత మాంజీ రాజకీయ ఎత్తుగడ వేశారని, అందులో భాగంగా తన కుమారుడితో రాజీనామా చేయించే సాహసం చేశారు. అలాగే రెండు నెలల క్రితం ఏప్రిల్‌లో .. ఢిల్లీలో బిజెపి అగ్రనేత కేంద్రహోమ్‌మంత్రి అమిత్‌షాను తన కుమారుడు సంతోష్‌కుమార్‌తో కలిసి వెళ్లి మాంజీ కలిశారు. ఇదిలా ఉండగా.. పార్టీ హోపర్‌గా పేరున్న మాంజీ ఓ ముఖ్యమైన దళిత ప్రముఖుడు కూడా. ముఖ్యమంత్రి అభ్యర్థిగా చాలామంది వివాదాస్పదులున్న తరుణంలో తమ కుమారుడు సంతోష్‌సుమన్ వివాదరహితుడని ఇటీవలే ఆయన వ్యాఖ్యానించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ వారసుడిగా ఆర్‌జెడి నేత, డిప్యూటీ సిఎం తేజశ్వీప్రసాద్‌యాదవ్ తెరపైకి వస్తున్న తరుణంలో మాంజీ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అయితే ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి సంతోష్‌సుమన్ రాజీనామాపై మరో మంత్రి లేసిసింగ్ మాట్లాడుతూ ఈ అంశం ప్రభుత్వంపై ఎటువంటి ప్రభావం చూపబోదని అన్నారు. అలాగే ఆయన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఇటువంటి నాయకులు వస్తుంటారు.. పోతుంటారు అంటూనే సుమన్ రాజీనామా వల్ల ప్రభుత్వానికి వచ్చిన నష్టమేమి లేదన్నారు. ఇదిలా ఉండగా.. బిజెపి అధికార ప్రతినిధి నిఖిల్‌ఆనంద్ సంతోష్‌సుమన్ రాజీనామా గురించి స్పందిస్తూ.. జితన్‌రామ్ పరిణతి ఉన్న, అనుభవజ్ఞుడైన రాజకీయ నాయకుడుని, ఆయనను ఎవరూ నిర్దేశించలేరన్నారు. ఇటీవలే మాంజీ దళితుల సంక్షేమం అంశాన్ని లేవనెత్తారని, అయితే దళితులకు సంబంధించిన ఎటువంటి కార్యక్రమాన్ని నితీశ్‌కుమార్ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. ఎంతసేపు ముఖ్యమంత్రి నితీశ్.. మాంజీని, అతనికున్న బ్రాండ్ ఇమేజ్‌ను వాడుకున్నారే తప్ప ఆయన లేవనెత్తిన డిమాండ్లపై దృష్టి కేంద్రీకరించలేదన్నారు. భవిష్యత్‌లో మాంజీ ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో ఆయనకే తెలుసునని బిజెపి అధికార ప్రతినిధి నిఖిల్‌ఆనంద్ అన్నారు.

## పుణె ఎక్స్‌ప్రెస్‌వే పై ఆయిల్ ట్యాంకర్ బోల్తా



**ముంబయి, జూన్13:** మహారాష్ట్రలో ఘోర ప్రమాదం జరిగింది. ముంబై, పుణె ఎక్స్‌ప్రెస్‌వే పై వెళుతున్న ఓ ఆయిల్ ట్యాంకర్ బోల్తా పడింది. లోనావాలా సమీపంలో ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ట్యాంకర్ బోల్తా పడటంతో మంటలు చెలరేగాయి. ట్యాంకర్ నుంచి ఆయిల్ లీకై చుట్టుపక్కలకు వ్యాపించడంతోఅక్కడా మంటలు చెలరేగాయి. దీంతో ఆ ప్రాంతంలో భారీగా మంటలు, పొగ అలుముకున్నాయి. ఈ దుర్ఘటనలో నలుగురు వ్యక్తులు చనిపోయారు. మరికొంత మందికి గాయాలయ్యాయి. గాయాలైన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మంటలు బ్రిడ్జి కిందకు కూడా వ్యాపించడంతో పరిస్థితి మరింతీ తీవ్రతరమైంది. భారీగా ఎగిసి పడుతున్న మంటలు చాలా దూరం కనిపించాయి. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ముంబై , పుణె ఎక్స్‌ప్రెస్‌వే పై వెళుతున్న అయిల్ ట్యాంకర్ లోనావాలా వద్ద ప్రమాదానికి గురైంది. ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఉన్న ఓ బండరాయిని ఢీకొని బోల్తా పడింది. ఈ ఘటనలో నలుగురు వ్యక్తులు దుర్మరణం చెందారు. మరి కొంతమందికి గాయాలయ్యాయి. ట్యాంకర్ బోల్తా పడిన సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పివేసే ప్రయత్నాలు చేపట్టారు. ఆయిల్ ట్యాంకర్ బోల్తా పడటంతో ముంబై, పుణె ఎక్స్‌ప్రెస్‌వే పై ట్రాఫిక్ స్తంభించింది. ముంబయి నుంచి పుణెకు, పుణె నుంచి ముంబైకి వెళ్లే వాహనాలు జాతీయ రహదారిపై ఎక్కడిక్కడ నిలిచిపోయాయి.

## ఒక్కరోజులో కరోనా కేసులు 79 దేశంలో మొత్తం కరోనా బాధితులు4,49,92,960

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 79 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,92,960కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,58,820మంది కోలుకోగా 2248 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,892 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,539కి చేరగా, 80,20,838మంది వరకు కోలుకున్నారు.

# యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి: ఐఐటి డైరెక్టర్



తిరుపతి ఐఐటిలో నిర్వహించిన మ్యావధన్‌లో విజేతలతో డైరెక్టర్ సత్యనారాయణ, ప్రొఫెసర్ల బృందం

**ఏర్పేడు (శ్రీకాళహస్తిరూరల్),జూన్ 13 ప్రభాతవార్త** యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలని, ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని ఐఐటి డైరెక్టర్ సత్యనారాయన పిలుపు నిచ్చారు. మంగళవారం ఐఐటి ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఇక్కడ నాలుగు నెలల పాటు నిర్వహించిన' మ్యావధాన్' ముగింపు సభకు ఆయన ముఖ్యఅతిదిగా హాజరై విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్న అవకాశాలను వినియోగించుకొని దానికి తగ్గట్లుముందుకు సాగాలని సత్యనారాయణ పిలుపు నిచ్చారు. ఐఐటి ముంబై, ఫాసీ సంయుక్తంగా తిరుపతి ఐఐటి నవవిష్కార్ ఐహబ్ పౌండేషన్ రుద్రా ల్యాబ్ సహాకారంతో ఫిబ్రవరి 23 నుంచి జూన్ 13 వరకు నిర్వహించిన మ్యావధాన్ సదస్సు మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థుల అభినందన సబను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో విజేతలను ప్రకటించారు. తమిళనాడు నైపుణ్యాభివృద్ధి సంస్థ నాలెజ్డ్ పార్టనర్‌గా వ్యవహారించిందని సత్యనారాయణ వివరించారు. ఈ మ్యావధవ్‌కు దేశవ్యాప్తంగా 26రాష్ట్రాలు రెండు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 5151 మంది విద్యార్థులు 1780 బృందాలుగా పాల్గొన్నారని వివరించారు. ఇందులో విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు ఎంతో సృజనాత్మకంగా, చక్కగా ఉన్నాయని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహించి విద్యార్థులు కొత్త ఆవిష్కరణలు చేసేలా ఉండాలని పిలుపునిచ్చారు. ఇందులో 14 బృందాలు చాంపియన్లుగా ప్రకటించి వారికి రూ.5వేల చొప్పున నగదు అలాగే 74 బృందాలకు విజేతలుగా ప్రకటించి ఒక్కొక్కరికి రూ.2వేలు, ముఖ్యవిద్యార్థులకు వెయ్యిరూపాయల చొప్పున నగదును ప్రకటించామన్నారు. సిఇఒ శ్రీవాత్సవ్‌మాట్లాడుతూ గెలుపొందిన బృందాలకు జీఐఎస్‌కుసంబంధించిన ఇంటర్న్‌షిప్, సమ్మర్ ఫెలోషిప్, జాబ్‌మేళాలలో అవకాశం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన రెండు కళాశాలలకు చెందిన విద్యార్థి బృందాలు ఛాంపియన్లుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫేసర్ కన్నన్, ప్రొఫేసర్ పెన్నన్, ఫాసీ ప్రాజెక్టు మేనేజర్ మహమ్మద్‌ఖాసీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో సామూహిక అక్షరాభ్యాసం

**శ్రీకాళహస్తి,జూన్ 13 ప్రభాతవార్త :** అక్షరంతో విజ్ఞానం సాధించవచ్చునని, దానికి గురుబలం ఎంతో అవసరమని' శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు.



సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న చైర్మెన్ తారక శ్రీనివాసులు

మంగళవారం ఆలయంలోని గురుదక్షిణామూర్తి ఆలయం ఎదురుగా' సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలను' నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ చదువుల గురువు గురుదక్షిణామూర్తి అన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని కంచుగడప లో అడుగుపెడుతూనే దర్శనమిచ్చే దైవం గురుదక్షిణామూర్తి అన్నారు. అంతేకాకుండా పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాయం క్షేత్ర పాలకుడు ఽకూడా గురుదక్షిణామూర్తే అన్నారు. అంతటి మహాదివ్యక్షేత్రంలో దేవాదాయశాఖ సుమారు దశాబ్ద కాలంగా 'సామూహిక అక్షరాభ్యాసం' నిర్వహించటం గొప్ప విషయం అన్నారు.

**విద్యకు ప్రభుత్వం పెద్ద పీట:** రాష్ట్రంలో పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిరుపేదల విద్యకు పెద్ద పీట వేస్తున్నారని శ్రీనివాసులు వివరించారు. విద్య విలువ తెలిసిన ఆయన ప్రతి నిరుపేద బిడ్డ విజ్ఞాన వంతుడు కావాలనే ఆకాంక్షతో వేల కోట్లు విద్యకు వెచ్చిస్తున్నారని వివరించారు. అంతేకాక కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుటకు ప్రతి పాఠశాలలో ఆంగ్ల మాద్యమాన్ని ప్రవేశ పెట్టినారన్నారు. యూనిఫారాలు, పాఠశాలలో సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తున్నారని విద్యకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వ హయాంలో నిరుపేదల పిల్లలకు విద్యను అందించుటకు గురుబలం కూడా తోడు కావాలనే మహోన్నత లక్ష్యంతో 'శ్రీకాళహస్తీశ్వరాలయంలో సామూహిక అక్షరాభ్యాసం' ఏర్పాటు చేసామన్నారు.

**భారీ ఎత్తున ఏర్పాట్లు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సామూహిక అక్షరాభ్యాసానికి మంగళవారం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భారీ ఏర్పాట్లు చేసారు. పట్టణంలోని పాఠశాలల నుంచి కొత్తగా అక్షరాలు దిద్దే విద్యార్థులను రప్పించారు. డెప్యూటీ ఇఒ జే.వెంకటసుబ్బయ్య పర్యవేక్షణలో ఏర్పాట్లు పర్యవేక్షించారు. ముఖ్యఅతిధిగా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరు కాగా ఆయనతో పాటు డెప్యూటీ ఇఒ జె.వెంకటసుబ్బయ్య పాలకమండలి సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ, లక్ష్మీ ప్రత్యేకాహ్వానితులు శ్రీదేవి హాజరయ్యారు. చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు. ఆలయ ఇఇ నూక రత్నం, ఆలయ ఎఇఒ లోకేష్‌రెడ్డి, అనుబంధ ఆలయాల సూపరింటెండెంట్ శ్రీహరి ఆలయ పర్యవేక్షకులు సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్, దఫేదార్ దామోదరం అలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, ఆలయ పోరోహితులు అర్ధగిరి స్వామి, వేదపండితులు రాజేష్ శర్మ, విష్ణుభట్ల, శ్రీనివాసశర్మ, సుదర్శనం రెడ్డి, కామేశ్వరరావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# పదవులు సరే.. పార్టీకి పనిచేసే వారేరి?

## - చంద్రబాబు సొంత జిల్లాల్లో కేడర్ తీరుపై జనం అసహనం

**ప్రభాతవార్త-తిరుపతి:** తాంబూలాలిచ్చేశాం...తన్నుకుచావండి అన్న చందంగా తెలుగుదేశంపార్టీ అధినేత...మాజీ సిఎం చంద్రబాబునాయుడు తన సొంత జిల్లాల్లో పార్టీ నాయకులకు లెక్కలేనన్ని పదవులు కట్టబెట్టారు కానీ పార్టీకోసం పనిచేస్తున్న వారెవరనేది తెలుసుకోలేకపోతున్నారని జిల్లా వాసులేగాక కార్యకర్తలు కూడా అసహనం చెందుతున్నారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో నాయకుల తీరుపై జనం మండిపడుతున్నారు. అదే రీతిలో పార్టీలో కార్యకర్తలు కూడా తీవ్ర అసహనంతో ఉన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో కూడా పనిచేయని నేతలపై, కేడర్ నాయకులపైఅధినేతచర్యలు తీసుకుని పార్టీని ప్రక్షాళనచేయకుంటే జిల్లాలో కార్యకర్తలకు అండగా నిలిచేవారే ఉండరని బాహాటంగా వ్యాఖ్యానిస్తున్నారు. 2014లో రాష్ట్రంలో మళ్ళీ టిడిపి అధికారంలోకి వచ్చిన సమయంలో చంద్రబాబు సొంత జిల్లాలో పలువురు నేతలకు ఉన్నతపదవులు కట్టబెట్టారు. ఏకంగా పలమనేరు నుంచి ప్రాతినిధ్యం వహించిన అమరనాథరెడ్డికి మంత్రి పదవిలో కూర్చోబెట్టారు. అయినా మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గ ప్రజలకేగాక జిల్లావాసులకు అందుబాటులో లేకపోయారనే అపవాదు మూటగట్టుకున్నారు. ఇక ఎమ్మెల్సీ పదవులు అనుభవించిన నాయకులు కూడా తమ సొంత ప్రతిష్టను కాపాడుకున్నారేగానీ పార్టీకి ,కార్యకర్తలకు ఒరగబెట్టిందేమీ లేదని విమర్శలు జిల్లాలో కార్యకర్తలు తమ ఆవేదనను బాబు దృష్టికి తీసుకెళ్ళిన సందర్భాలు ఉన్నాయి. గత నాలుగుసంవత్సరాలలో అధికార వైసిపి నాయకుల తీరుతో కార్యకర్తలు ,ద్వితీయశ్రేణి నాయకులు, పార్టీ అభిమానులు ఇబ్బందులు పడుతున్నా కనీసం పలకరించే నాయకుడు లేడనేది ఆవేదన. ఉమ్మడిచిత్తూరుజిల్లాలో పనిచేసే వారికి కనీసం గుర్తింపు కూడా లేకపోతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చాలా నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జిలు లేరని, ఉన్నచోట్ల నాయకులు, కార్యకర్తలను, ప్రజలను కలుపుకుని పనిచేయడం లేదనే వాదన వుంది. పార్టీని కాపాడుకోవడానికి ఓ వైపు చంద్రబాబు, మరోవైపు యువనేత నారాలోకేష్ కష్టపడి కార్యక్రమాలు రూపొందించుకుని పనిచేస్తున్నారేగానీ జిల్లాలో పార్టీ కేడర్, పదవులు దక్కించుకున్న నాయకులు తూతూమంత్రంగా కార్యక్రమాలు నిర్వహించి ప్రకటనలకే పరిమితమైపోతున్నారని బాహాటంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. ముఖ్యంగా అధికార వైసిపిని, నాయకులను ధీటుగా ఎదిరించి, ప్రజాప్రతినిధుల విమర్శలకు ఘాటుగా స్పందించే వారే టిడిపిలో లేరనేది కార్యకర్తల మనోవేదన. గత నాలుగేళ్ళు ఏదోలే అన్నట్లు గడిపేసిన నాయకులు ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తుండంటతో తమకంటే తమకు టిక్కెట్లు కావాలని ప్రదక్షణలు మొదలుపెట్టారని, క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై పోరాటం చేసేవారే లేరనేది కూడా కార్యకర్తలు వాపోతున్నారు. ఈ నేపధ్యంలో మూడురోజులపాటు చంద్రబాబు నియోజకవర్గం కుప్పంలో పర్యటించనున్న నేపధ్యంలో జిల్లాలో పార్టీ నేతల తీరుపై, పార్టీకోసం ఏ మేరకు సమయం వెచ్చిస్తున్నారనేది ఆరా తీసి ప్రక్షాళన చేయడం ముఖ్యమని పార్టీలో బలంగా వ్యాఖ్యలు ఉన్నాయి. మరీ చంద్రబాబు సొంతజిల్లాలో పార్టీని రెట్టింపు ఉత్సాహంతో నడిపించేలా, రానున్న ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల్లో టిడిపి జెండా ఎగరేసేలా ముందుకెళతారనేది కార్యకర్తలు ఆశతో చూస్తున్నారు.

# సహకార రంగంలో అమ్మ పాలడెయిరీ

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతులు మీదుగా ప్రారంభోత్సవం

**అనంతపురం, జూన్ 13 ప్రభాతవార్త బ్యూరో :** సహకార రంగంలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా పాడి రైతుల అభ్యున్నతే ధేయంగా అమ్మ పాలడెయిరీని ఏర్పాటు చేయాలనే రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి గత కొన్నేళ్లుగా చేసిన ప్రయత్నాలు ఫలించాయి. తోపుదుర్తి సహకార మహిళ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనంతపురం రూరల్ మండలం జగనన్న లే ఔట్ల పక్కన పాలడెయిరీని ఏర్పాటు చేయాలని గత కొన్నేళ్లుగా ఎమ్మెల్యే తీవ్రంగా ప్రయత్నించారు. ఆ పాలడెయిరీకి అమ్మ డెయిరీ అని నామకరణం చేసి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతులు మీదుగా బుధవారం ప్రారంభోత్సవానికి రంగం సిద్ధమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు అనధికారులు హాజరవుతున్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి మహిళా డెయిరీ సభ్యులను, రైతులను సమీకరించేందుకు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, ఇతర వైసీపీ నేతలు సన్నాహాలు చేస్తున్నారు. వరంగల్ జిల్లా ములకనూరులో సహకార రంగంలో పాలడెయిరీ పనిచేస్తోంది. ఆ డెయిరీ ఒకవైపు రైతులను ఆదుకుంటూ మరోవైపు లాభాలబాటలో పయనిస్తోంది. ములకనూరు పాలడెయిరీని గతంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, ఎంపి రంగయ్య తదితరులు పరిశీలించి వచ్చారు. అధికారులు కూడా వెళ్లి వచ్చారు. ములకనూరు పాలడెయిరీని స్ఫూర్తిగా తీసుకుని తోపుదుర్తి సహకార మహిళా ఫెడరేషన్ ఆధ్వర్యంలో అమ్మ డెయిరీని నడపడానికి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సర్వం సిద్ధం చేశారు. వ్యాపార దృక్పతంతో కాకుండా రైతు కుటుంబాలను ఒకవైపు ఆదుకుంటూ ఎక్కువ ధరతో పాలను కొని తక్కువ ధరతో పాలను విక్రయించే విధంగా సన్నాహాలు చేస్తున్నారు. అమ్మా పాలడెయిరీ ద్వారా అమూల్ సంస్థ కొనుగోలు చేసే పాలకంటే ఒక రూపాయి ఎక్కువ చెల్లించి ఆరోక్య అనే పాల డెయిరీ వినియోగదారులకు ఇచ్చే ధర కంటే తక్కువగానే వినియోగ దారులకు అందజేయాలన్న లక్ష్యంతో అమ్మ డెయిరీని నడపాలని నిర్వహకులు నిర్ణయించారు. రోజు లక్ష లీటర్ల పాలను సేకరించాలని లక్ష్యంగా ఉన్నారు. ప్రధానంగా రాప్తాడు నియోజకవర్గంలోనూ, అనంతపురం రూర్ మంలంలోనూ పెద్ద ఎత్తున పాడి రైతుల నుంచి పాలను సేకరించి నిబంధనల ప్రకారం పాసింగ్ చేసి పాకెట్ పాలను అనంతపురం, హిందూపురం, గుంతకల్లు, కళ్యాణదుర్గం, రాయదుర్గం, తాడిపత్రి తదితర పట్టణాల్లో విక్రయించాలని సన్నాహాలు చేస్తున్నారు. తొలుత రాప్తాడు నియోజకవర్గంలో



డెయిరీ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య

పాలు సేకరిస్తూ లక్ష్యాలను పెంచుకుంటూ వెళ్లిన తర్వాత ఇతర నియోజకవర్గాల్లో కూడా పాలను సేకరించాలని ఆలోచనలో ఉన్నారు. దాదాపు 20 కోట్ల పెట్టుబడితో 75వేల చదరపు అడుగుల స్థలంలో అమ్మ పాలడెయిరీని ఏర్పాటు చేశారు. ఈ డెయిరీ వల్ల 30వేల పాడి రైతులకు ఉపయోగపడుతుందని బావిస్తున్నారు.

రాజకీయాలకు అతీతంగా సహకార రంగంలో అమ్మ పాలడెయిరీని తోపుదుర్తి సహకార మహిళా ఫెడరేషన్ ఆధ్వర్యంలో ముందుకు తీసుకెళ్లి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ఒక సక్సస్‌ఫుల్ యూనిట్‌గానే ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఆలోచన. పాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి నాణ్యమైన పాలను వినియోగదారులకు విక్రయించాలన్న లక్ష్యంతో అమ్మ డెయిరీని ఏర్పాటు చేశారు. నాణ్యమైన పాలతోపాటు ఇతర పాల ఉత్పత్తులను కూడా తయారు చేసి మార్కెట్‌లో వినియోగ దారులకు అమ్మకాలు చేయాలన్న లక్ష్యంతో ఉన్నారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతులు మీదుగా ప్రారంభోత్సవం చేసే ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి ఉషాశ్రీ చరణ్ తదితర ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు పాల్గొననున్నారు. మంగళవారం సాయంత్రం అమ్మ పాలడెయిరీ ప్రారంభోత్సవ ఏర్పాట్లను వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, డిఎస్పీ శివరామిరెడ్డిలు పరిశీలించారు.

# అనంతపురం జిల్లా ప్రధాన కోర్టు పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా రాచమల్లు హరినాథరెడ్డి

**అనంతపురం, జూన్ 13 ప్రభాతవార్త బ్యూరో** జిల్లా ప్రధాన కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పిపి)గా రాచమల్లు హరినాథరెడ్డిని నియమిస్తూ మంగళవారం ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ జిఒ ప్రకారం 2026 సంవత్సరం జూన్ వరకు ఆ పదవిలో కొనసాగుతారు. 2020 ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు పబ్లిక్ ప్రాసి క్యూట ర్‌గా పని చేస్తూ, పలు



కేసులలో నేర స్తులకు శిక్షపడే విధం గా కృషి చేయడమే కాకుండా, పోలీసు ఉన్నతా ధికారుల నుంచి పలు మార్లు ప్రశంసలు అందు కున్నారు. నీతి, నిజాయితీకి మారు పేరుగా మంచి పేరు సంపాదించారు. అతని నిజాయితీని, నిబద్ధతను గుర్తించి ప్రభుత్వం అతనికి మరోసారి అవకాశం కల్పించినది. ఇతని స్వగ్రామం గుంతకల్లు మండలం, అమిన్‌పల్లి గ్రామం. జీవితంలో కష్టపడి పైకి రావడమే కాక, గుంతకల్లు, గుత్తి మండలంలోని అనేక గ్రామాలలో కూడా చాలా మంచి పేరు సంపాదించారు. గతంలో కమ్యునిస్టు పాఈర్టలో నిజాయితీగా పనిచేసి మంచి నాయకునిగా గుర్తింపు పొందారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి, ఆ పార్టీలో చురుగ్గా పని చేస్తూ, 2011లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఓదార్పు యాత్రలో భాగంగా, గుంతకల్లు నియోజకవర్గానికి వచ్చిన సందర్భంలో, నక్కనదొడ్డి గ్రామంలో జగన్‌మోహన్‌రెడ్డి చేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరింప చేశారు. జిల్లాలోని అందరి శాసన సభ్యులతో కూడి మంచి సంబంధాలు కలిగి, ప్రజా సేవలో కూడా ముందుంటూ, అధికార పార్టీకి అన్ని విధ్వాలుగా సహకరిస్తూ, కీకల సమయాల్లో ముందుండి పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్నారు. ఆ సేవలను గుర్తించి, రెండవసారి కూడా జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# నెలరోజుల పాటు మా పథకాలు-మా ప్రచారం

## బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి

**శ్రీకాళహస్తి, జూన్ 13 ప్రభాతవార్త** నెల రోజుల పాటు మా పథకాలు మా ప్రచారం అన్న పేరుతో తొమ్మిదేళ్ళ బిజెపి పాలనలో నరేంద్రమోడీ చేపట్టిన పథకాలు అన్నీ ప్రజలకు వివరించడమే తమ కర్తవ్యమని రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోలా.ఆనంద్ కుమార్ తెలిపారు. శ్రీకాళహస్తిలో ఈనెల 10న స్థానిక బేరివారి మండపం వద్ద జరిగిన బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి.నడ్డా సభ విజయవంతం కావడంతో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం ఎంజిఎంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు రోజుల పాటు జరిగిన బిజెపి బహిరంగసభలకు ప్రజల నుంచి స్పందన వచ్చిందన్నారు. తొమ్మిదేళ్ళ నరేంద్రమోడీ పథకాలు ప్రజల్లో ఆలోచనలు కలిగించాయని కోలా.ఆనంద్ వివరించారు. ఈసందర్భంగా కోలా.ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ సేవా సుపరిపాలన-పేదల సంక్షేమం పేరుతో ఈనెల 30వరకు రాష్ట్రాలకు కేంద్రం ఏం చేసిందో ప్రజలకు వివరించడమే పార్టీ లక్ష్యమన్నారు. ఇప్పటికే 18 రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉందన్నారు. ప్రజలు కూడా డబుల్ ఇంజన్‌రైలు కావాలని కోరుకుంటున్నారని బిజెపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అన్నారు. పట్టణానికి జాతీయ అద్యక్షులు జెపి.నడ్డారావడం విశేషమన్నారు. యుపిఎ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేఖంగా నాడు చంద్రబాబునాయుడు నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. కేంద్ర సంస్థలైన ఐఐటి, ఐసర్‌లను ఏర్పేడుకు తీసుకువచ్చిన ఘనత ప్రధాని నరేంద్రమోడీదే అన్నారు. నాలుగేళ్ళ వైకాపా పాలనలో ఏఒక్క రోజు కూడా రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయని బిజెపి నేడు హఠాత్తుగా వచ్చి వైకాపా పాలనపై విమర్శలు చేయడం ఎందుకని ప్రజలు చర్చించుకుంటున్నారన్న పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు కోలా.ఆనంద్‌కుమార్ సమాధానం ఇస్తూ కేంద్రం ఇస్తున్న నిధులను దుర్వినియోగం చేస్తోందని ఇవన్నీ ప్రజలకు చెప్పేందుకే అన్నారు. రాష్ట్రంలో అరాచకపాలన గురించి కేంద్రప్రభుత్వానికి తెలియదా? ఇన్నాళ్ళు పట్టించుకోని బిజెపి ప్రభుత్వం ఇప్పుడే ఎందుకు పట్టించుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తోందని అడిగిన ప్రశ్నలకు కోలా సమాధానం ఇస్తూ కేంద్రం ఇచ్చిన కేంద్రం రాష్ట్రానికి నిధులిస్తే రాష్ట్రప్రభుత్వం వారి డబుల్ స్టిక్కర్లను వేసుకుని హంగామా చేయడం చూస్తున్నామన్నారు. నిరుపేదలకు ఇవ్వాల్సిన బియ్యాన్ని కూడా సక్రమంగా పంపిణీచేయలేదన్నారు. విశాఖపట్నంలో జరిగిన హోంశాఖ మంత్రి అమిత్‌షా సభలో అమరావతి రాజధానిపై స్పష్టమైన ప్రకటన చేయలేదని పాత్రికేయులు ప్రశ్నింగా బిజెపి ఎప్పుడు అమరావతికే మద్దతు అని కోలా తెలిపారు. రాష్ట్ర ఆర్థికమంత్రి ఎప్పుడు డిల్లీలోనే ఉంటూ కేంద్ర ఆర్థికశాఖమంత్రి వద్ద నిధులకోసం కాళ్ళరిగేలా తిరుగుతున్నారన్నారు. విభజన చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన నిధులను ఇవ్వాల్సింది కూడా కేంద్రమే అన్నారు. రాష్ట్రంలో ఎన్ని అరాచకాలు జరుగుతున్నా కేంద్రహోంశాఖ మంత్రి ఎందుకు పట్టించుకోవడం లేదని, ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు కేంద్రపరిధిలో ఉంటారు కదా లా అండ్ ఆర్డర్‌లో రాష్ట్రంలో అరాచకాలు జరగుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదన్న ఓ ప్రశ్నకు రాష్ట్రపరిధిలో ఉన్న పోలీసులను అదుపుచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర పరిస్థితులను కేంద్రం దృష్టికి తీసుకెళ్ళడమే తమ లక్ష్యమన్నారు. సమావేశంలో కోలా.ఆనంద్‌తోపాటు పార్టీ సీనియర్ నాయకులు గరికపాటిరమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి కోలా.ఆనంద్‌కుమార్

# రఘురామ కృష్ణ రాజు వైద్య పరీక్షల నివేదికను భద్రపరచాలి ఆదేశించిన హైకోర్టు

**విజయవాడ,జూన్ 13,ప్రభాతవార్త ప్రతినిధి:** నరసాపురం ఎంపీ రఘురామకృష్ణ రాజుకు నిర్వహించిన వైద్య పరీక్షల నివేదికను భద్రపరచాలని ఏపీ ప్రభుత్వాన్ని రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది. సీఐడీ కోర్టు న్యాయమూర్తి ఆదేశాల మేరకు గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో జరిగిన వైద్య పరీక్షల నివేదికలు భద్రపరచాలని రఘురామకృష్ణరాజు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. ఆయన తరుపున న్యాయవాది వీవీ లక్ష్మీనారాయణ వాదనలు వినిపించారు. కారి యాలజీ, జనరల్ మెడిసిన్, రేడియాలాజీ వైద్యులు నివేదికలను భద్రపరచాలని కోరారు. ండేళ్ళు పూర్తి కావడంతో ఈ నివేదికలను ధ్వంసం చేసేందుకు అధికారులు ప్రభుత్వ అనుమతి కోరినట్టు రఘురామ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచా రు. దీనిపై గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ కౌంటరు దాఖలు చేసారు. కార్డియాలజీ, జనరల్‌మెడిసిన్, రేడియాలజీ వైద్యుల నివేదికలను భద్రపరచాలని కోరారు. రెండేళ్ళు పూర్తి కావడంతో ఈ నివేదికలన ధ్వంసం చేసేందుకు అధికారులు ప్రభుత్వ అనుమతిని కోరినట్టు రఘురామ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకుని వచ్చారు. దీనిపై గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ కౌంటరు దాఖలు చేసారు. కార్డియాలజీ. జనరల్ మెడిసిన్, రేడియాలజీ వైద్యుల నివేదికల వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఏపీ హైకోర్టు ఆదేశించింది.



సిఎం జగన్‌ను కలుసుకుని ధన్యవాదాలు తెలుపుతున్న ఉద్యోగసంఘ నాయకులు

# భవిష్యత్ ప్రయోజనాల కోసమే ప్రతి ప్రభుత్వ నిర్ణయం

## జిపిఎస్ నూతన విధానం దేశానికి మేలు : సిఎం జగన్

**విజయవాడ, జూన్13,ప్రభాతవార్తప్రతినిధి:** భవిష్యత్తు ప్రయోజనాలను దృష్టి పెట్టుకునే ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం ఉంటుందని ఏపీ సీఎం జగన్ స్పష్టం చేసారు. ఉద్యోగులకు మంచి చేయాలన్న దృఢ సంకల్పంతోనే రెండేళ్ళు తరచి, తరచి అధ్యయనం చేసి కొత్త పెన్షన్ విధానాన్ని అమలులోకి తెచ్చామన్నారు. పాదయాత్రలో, ఎన్నికల ప్రచారంలో నేనొక వాగ్దానం చేసాను. అది కార్యచరణలో పెడితే మరో పాతికేళ్ళ తరువాత కుడా ఆ కార్యక్రమ లక్ష్యాలు చెక్కుచెదరకుండా నిలిచివుండాలన్నారు. సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తానని చెప్పాను. ఆ స్దానంలో ఉద్యోగులకు పూర్తి ప్రయోజనం కలిగించే విధంగా గ్యారెంటీ పెన్షన్ స్కీమ్-23(జీపీఎస్)ను తీసుకుని వచ్చామన్నారు. ఇది కచ్చితంగా మొత్తం దేశంలోని అన్ని రాష్ట్రాలకు మాదిరికరంగా నిలుస్తోందన్నారు. మంగళవారం సీఎం జగన్ క్యాంపు కార్యాలయంలో ఆయనను ఏపీ జెఏసీ అమరావతితో సహా పలు ఉద్యోగ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కేబినేట్ మీటింగ్‌లో ఉద్యోగులకు జీపీఎస్ తీసుకుని రావడం. కాం ట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, ప్రభుత్వంలో ఏపీ వైద్య విధాన పరిషత్ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం, పీఆర్సీ ఏర్పాటు సహా ఉదో్యగుల విషయంలో తీసుకున్న నిర్ణయాలపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనను సత్కరించారు. అనంతరం వారితో సీఎం జగన్ మాట్లాడుతూ ఉద్యోగులు తమ ప్రభుత్వానికి బలమన్నారు. ప్రభుత్వ యంత్రాంగం బాగుంటేనే ఏ ప్రభుత్వమైన ప్రజలకు దగ్గరవుతుందన్నారు. ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేస్తామన్న మాటను నిలుపుకోవడానికి ఒక కసరత్తు చేసామన్నారు. ఈ విషయంలో రాజకీయ దృక్కోణంతో పలువురు ప్రలోభపెట్టినా ఉద్యోగులు తన మీద నమ్మకం ఉంచారన్నారు. జగన చేసే పని భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలిచి ఉండాలన్నారు. ఉద్యోగులు బాగుండాలనే తపన నుంచే వారి మూల వేతనంలో సగానికిపైగా పదవి విరమణ తరువాత రావాలన్న లక్ష్యంతో జీపీఎస్‌ను అమలులోకి తీసుకుని వచ్చామన్నారు. కేబినేట్‌లో తీసుకున్న నిర్ణయాలన్నింటిని కుడా 60 రోజుల్లోగా పూర్తిగా అమలులోకి తీసుకుని రావాలన్నారు. ఎక్కడా జాప్యం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు, రోజు వారి వేతన ఉద్యోగులను కుడా ఆప్కాస్ పరిధిలోకి తీసుకుని రావాలన్నారు. మీరు సంతోషంగా ఉంటే డెలవరీ మెకానిజం బాగుంటుందన్నారు, ప్రజలు సంతోషంగా ఉంటారు. నా తరపున నుంచి మిమ్మల్ని సంతోషంగా ఉంచడానికి ప్రతి కార్యక్రమం కుడా మనసా, వాచా, కర్మణా చిత్తశుద్ధితో చేస్తున్నాం ,ఈ విషయాన్ని ఎప్పుడు దృష్టిలో ఉంచుకోవాలని సీఎం జగన్ అన్నారు. ఎవరైనా రాజకీయ కారణాలతో ఏదైనా చెప్పినా మీరు వాటిని విశ్వసించనక్కరలేదన్నారు. నా మనసు ఎప్పుడు మీకు మంచి చేయడం కోసమే ఉంటుంది. అన్నింటిని పరిష్కరిస్తున్నాం, తొలిసారి ప్రభుత్వం సమస్యలను సమస్యలుగా వదిలేయకుండా, ప్రతి సమస్యకు ఒక పరిష్కారం చూపాలని ప్రయత్నిస్తున్నాం, దాని వల్ల మీకు మంచి జరగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కుడా మంచి జరగాలని ఆలోచన చేసాం. జీపీఎస్ కోసం దాదాపు రెండు సంవత్సరాల కాలం కసరత్తు చేసిన విషయాన్ని ఆయన పునరుద్ఘాటించాఆరు. ఉభయ ప్రయోజకరంగా ఉండే విధంగా జీపీఎస్ రూపొందించాం, భవిష్యత్తు తరంలో కుడా ఆ రోజు జగన్ ఉద్యోగులకు మంచి చేసాడు. అదే టైంలో రాష్ట్ర ప్రభుత్వానికి కుడా మంచి చేసాడు అన్న మాట వినిపించాలని సీఎం జగన్ అన్నారు. 2003లో ప్రభుత్వాలు ఇది అయ్యేపని కాదని చేతులు ఎత్తేశాయి. ఆ పరిస్దితి కుడా రాకూడదన్నారు. ఉద్యోగులు రోడ్డు మీదకు రాకూడదనే ఉద్దేశంతో ఎంతో ఆలోచన చేసామన్నారు. మీరు ఈ రోజు తీసుకుంటున్న జీతం బెసిక్‌లో కనీసం 50శాతం పెన్షన్ వచ్చేటట్లు ఏర్పాటు చేసామన్నారు. ద్రవోల్బణాన్ని కుడా పరిగణనలోకి తీసుకుని డీఆర్, జీపీఎస్‌లో ఇస్తున్నాం.

# విజయవాడ - హైదరాబాద్ హైవే పక్కన ఆర్టీసి బస్‌స్టేషన్ : ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జూన్ 13, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణశివారులో విజయవాడ-హైదరాబాద్ హైవే-65 పక్కన హైవే ఏపిఎస్ ఆర్టీసి బస్‌స్టేషన్ నిర్మాణం కాబోతోందని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను వెల్లడించారు. ఏపిఎస్ ఆర్టీసి చైర్మన్ మల్లిఖార్జున్‌రెడ్డి, ఆర్టీసి ఎండి ద్వారకా తిరుమలరావులతో ఈనెల 16వ తేదీన బస్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన జరుపనున్నామని తెలిపారు. ఆర్టీసి రీజనల్ మేనేజర్ దానంతో కలిసి మంగళవారం ఉదయభాను బస్‌స్టేషన్ నిర్మించే స్థలాన్ని సందర్శించారు. జగ్గయ్యపేట అభివృద్ధి చెందాలంటే తొలుత ఆర్టీసి బస్టాండ్ జాతీయ రహదారిపై ఉండాలన్నారు. నందిగామ, కోదాడ పట్టణాలు అభివృద్ధి చెందిన రీతిలో జగ్గయ్యపేట కూడా హైవే పక్కగా ఉండటం ద్వారా మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. కాగా ఈకార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పలువురు వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలకు సరిహద్దు మున్సిపల్ పట్టణంగావున్న జగ్గయ్యపేట సమీపంలోని విజయవాడ-హైదరాబాద్ హైవే-65పై తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుండటంతో ప్రాణాలు కోల్పోతున్న వారి కుటుంబాలు అతలాకుతలం అవుతున్నాయి. చాలా కాలంగా ఈసమస్య రగులుతున్నా గడచిన నెల రోజుల్లో జరిగిన ప్రమాదాల్లో సంభవించిన మరణాల్లో ఎక్కువగా యువకులు ప్రాణాలు కోల్పోయారు. వాహనదారుల స్వయం కృతాపరాధంతోపాటు హైవేలో గౌరవరం, కొనకంచి, షేర్‌మహ్మద్‌పేట, అనుమంచిపల్లి ప్రాంతాల్లో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈసంఘటనలపై హైవే అథార్టీగాని, పోలీస్‌శాఖ, రోడ్డు రవాణాశాఖల అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తుండటం వల్లనే ప్రమాదాలు గణనీయంగా పెరిగి పోతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. హైవేపై ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల్లో అనుసరించ వలసిన జాగ్రత్తలు, ప్రమాదాలు నివారించేందుకు సాంకేతికపరంగా చెయ్యాల్సిన పనుల గురించి అధికారులు, పాలకులు దృష్టి నిలపాలని ప్రజలు కోరుతున్నారు.

మంగళవారం గౌరవరం వద్ద అదే గ్రామానికి చెందిన కంభంపాటి సాయికుమార్ (27) అనే యువకుడు మోటార్‌సైకిల్‌పై వస్తుండగా విజయవాడ నుండి హైదరాబాద్‌వైపు వెళ్తున్న కారు వెనుకనుండి ఢీకొనటంతో, యువకుడు రోడ్డుపై పడి తీవ్రగాయాలతో అక్కకక్కడే దుర్మరణం చెందాడు. తండ్రి నాగమల్లిఖార్జునరావు ఇచ్చిన ఫిర్యాదుతో చిల్లకల్లు పోలీసులు కేసు నమోదుచేశారు. సమాచారం తెలుసుకున్న విప్ ఉదయభాను సంఘటన స్ధలానికి వెళ్ళి మృతుని కుటుంబ సభ్యులను పరా మర్శించారు.

ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాల నివారణపై పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. ట్రాఫిక్ అడిషన్ ఎస్పి జగ్గయ్యపేటకు వచ్చి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు, తీసుకోవాల్సిన చర్యలపై స్ధానిక అధికారులతో చర్చించారు.

# మహిళలు అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాణించాలి


వివిధ రంగాల్లో రాణించిన మహిళలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

## స్త్రీ మూర్తిగా ఆరాధించడం ప్రతి ఒక్కరి బాధ్యత
### మహిళా సంక్షేమ దినోత్సవంలో మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 13,ప్రభాతవార్త:** మహిళలు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, అన్ని రంగాలలో రాణిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వనపర్తి పట్టణంలోని కళ్యాణసాయి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం వేడుకలకు జిల్లా కలెక్టర్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గతంలో మహిళలకు విద్య అభ్యసించకపోవడం, బాల్య వివాహాలు ఉండేవని, ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. కుటుంబంలో చిన్న వయసు నుండి బాలికలను, బాలురను సమానంగా పెంచాలని, స్త్రీ పురుషులు ఇద్దరు సమానమేనని ఆయన అన్నారు.

ప్రతి పనిలోను మహిళలకు సమాన హక్కులు కల్పించాలని అన్నారు. లింగ వివక్ష రూపుమాపాలని ఆయన అన్నారు. భారతదేశంలో అత్యధిక జనాభా, గ్రామాలు ఉండడం, వ్యవసాయ రంగం ప్రధాన వృత్తిగా ఉండడం చేత మహిళలు అన్ని రంగాలలో వెనుకబడిపోయారని, ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న దేశంగా మహిళలు అన్ని రంగాలలో ముందు వరసులో ఉన్నారని ఆయన అన్నారు. మహిళలను స్త్రీ మూర్తిగా ఆరాధించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి, రాణి రుద్రమదేవి, సమ్మక్క సారక్క, సావిత్రిబాయి పూలే, ఇందిరా గాంధీ వంటి మహిళలు నేటి తరానికి ఆదర్శం అని మంత్రి సూచించారు. నేటి తరంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో అవకాశాలను అందిపుచ్చుకొని విజయాలు సాధిస్తున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలందరికీ మంత్రి మహిళా సంక్షేమ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ... మహిళలు, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో చురుకుగా పాల్గొని ఉన్నత స్థాయిలను అధిరోహిస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం మహిళా పారిశ్రామికులను ప్రోత్సహిస్తున్నదని, మహిళలు ఎంతో నైపుణ్యంతో అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నారని ఆయన అన్నారు.

వివిధ రంగాలలో అభివృద్ధి సాధించిన మహిళలను గుర్తిస్తు ప్రశంసా పత్రాలను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఆర్డీవో పద్మావతి, జిల్లా అధికారులు, మహిళలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


పదోన్నతులు పొందిన అధికారులతో డిజిపి అంజనీకుమార్‌సహా ఇతర అధికారులు.

# మహిళాభద్రతా విభాగం అధికారులకు పదోన్నతులు

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** మహిళా భద్రతా విభాగంలో పనిచేస్తున్న పలువురు డిఎస్‌పిలు, అదనపు ఎస్‌పిలకు పదోన్నతులు లభించాయి. ఈ సందర్భంగా డిజిపి అంజనీకుమార్ మంగళవారం వారిని తన కార్యాలయంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిజిలు శిఖా గోయల్, విజయ్ కుమార్, సిఐడి చీఫ్ మహేష్‌భగవత్, ఐజిలు తరుణ్ జోషి, కమలాసన్ రెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పాలీసెట్-2023 తొలివిడత కౌన్సెలింగ్
### 16 నుంచి 21 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులతోపాటు వ్యవసాయ, ఉద్యానవన మరియు వెటర్నరీ డిప్లమా కోర్సుల్లో చేరేందుకు నిర్వహించిన పాలీసెట్-2023కి సంబంధించిన మొదటి విడత కౌన్సెలింగ్ నేటి(బుధవారం) నుంచి ప్రారంభం కానుంది. మే15న పాలీసెట్-2023 పరీక్షను నిర్వహించగా.. మే 26న ఫలితాలను విడుదల చేశారు. పాలీసెట్-2023లో 82.77 శాతం అర్హత సాధించారు. పాలీసెట్-2023కు రాష్ట్ర వ్యాప్తంగా 1,05,742 మంది పరీక్షకు హాజరు కాగా.. వారిలో 98,274 మంది అర్హత సాధించారు. వారికి అడ్మిషన్ల కోసం కౌన్సెలింగ్‌ను నిర్వహించనున్నారు.

**పాలీసెట్- 2023 కౌన్సెలింగ్ వివరాలు..**

జూన్ 14 నుంచి 18 వరకు విద్యార్థులు స్లాట్ బుక్ చేసుకోవాలి.. 16 నుంచి 19 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. 16 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొదలవుతుంది. 16 నుంచి 21 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చినట్టు సాంకేతిక విద్య శాఖ కమిషనర్, పాలీసెట్ అడ్మిషన్స్ కన్వీనర్ నవీన్ మిత్తల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# సిద్దిపేటలో గోవా మద్యం పట్టివేత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** గోవా మద్యాన్ని ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శ్రీనగర్ కాలనీలో మంగళవారం చోటు చేసుకుంది. హైదారాబాద్ ఘట్‌కేసర్ ప్రాంతంలో కొందరూ వ్యక్తులు గోవా మద్యాన్ని అమ్ముతుండగా అక్కడి ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. సదరు వ్యక్తులను విచారించగా గోవా మద్యాన్ని సిద్దిపేట నుంచి తీసుకవచ్చినట్లు తెలిపినట్లు సమాచారం. దీంతో వెంటనే ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులు సిద్దిపేట శ్రీనగర్ కాలనీలో దాచి ఉంచిన ఇంటిపై దాడి చేసి పెద్ద మొత్తంలో గోవా మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. నిందితుల నుంచి సుమారు 200 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. నిందితుల వివరాలు తెలియాల్సి ఉంది.

# భూస్వాములకు మేలు చేసేది ధరణి
### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** భూస్వాములకు మేలు చేసే విధంగా ధరణి ఉందని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి ఫిషంమెన్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ మెట్టుసాయికుమార్‌తో కలిసి మాట్లాడారు. కీసర మండలంలోని కీసర దయాల గ్రామంలో 1981లో 10 కుటుంబాలకు ఇందిరమ్మ 94 ఎకరాలు భూమి ఇచ్చింది. 2003లో హెచ్ఎండిఏ 94 ఎకరాలను రాగిడి కృష్ణారెడ్డికి లోకల్ అధికారులు అక్రమంగా రాసేశారు. భూస్వా ములకు మేలు చేసేది ధరణి, ఇందిరమ్మ ఇచ్చిన భూములకు బిఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకుంటుంది. రెవెన్యూశాఖలో విఆర్ఓలను తీసేసి కెసిఆర్ తప్పు చేశారన్నారు.

### శిరీష మృతి కేసు..
# నీటికుంటను పరిశీలించిన ఎస్పీ కోటిరెడ్డి

**పరిగి, జూన్ 13, ప్రభాతవార్త :** శిరీష మృతి హత్యనా.. ఆత్మహత్యనా అనే మిస్టరీని అతి తొందర్లోనే ఛేదిస్తామని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా పరిగి మండలం కాళ్లాపూర్‌లో అనుమానాస్పదనంగా మృతి చెందిన నీటికుంటను పరిశీలించి, శిరీష కుటుంబసభ్యులను జిల్లా ఎస్పీ కోటిరెడ్డి


శిరీష మృతి చెందిన కుంటను పరిశీలిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి

కలిసి యువతి మృతికి ముందు ఇంట్లో జరిగిన గొడవపై ఆరా తీశారు. మృతికి ముందు సెల్‌ఫోన్ విషయంలో బావ అనిల్‌తో గొడవపడి ఇంట్లోనే ఆత్మహత్య చేసు కునే ప్రయత్నం చేసిన వివరాలను కుటుంబీకులతో అడిగి తెలుసుకున్నారు. బయటకు వెళ్లి ఆత్మహత్య చేసుకుందా లేదా ఆమెను హత్య చేశారా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. శిరీష మృతదేహంపై ఉన్న గాయాలు, పోస్ట్‌మార్టం కూడా పూర్తయ్యిందని, ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ వచ్చాక పూర్తి వివరాలు వెల్లడి స్తామన్నారు. ఫోన్ లాక్ ఉన్నందున దాన్ని సైబర్‌క్రైంకు పంపించి ఫోన్ పూర్తి డాటా తీయిస్తామని తెలిపారు. ఫోన్ డాటా, ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్, సాంకేతిక ఆధారాల పరిశీలించాకే శిరీషది హత్యనా.. లేదా ఆత్మహత్యనా అనేది నిర్ధారిస్తామన్నారు. నిందితులు ఎవరినేది తేల్చి వారిని చట్టపరంగా శిక్షిస్తామని కుటుంబీకులు, గ్రామస్థులకు తెలిపారు.

# ఆర్థిక ఇబ్బందులతో యువజంట ఆత్మహత్య

**కీసర, జూన్ 13, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక యువజంట ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని రాజీవ్‌గృహకల్ప కాలనీలో జరిగింది. సిఐ రఘువీర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం .. ఆరు నెలల క్రితం మూడుచింతలపల్లి మండలం కేశ్వాపూర్ గ్రామానికి చెందిన దాసరి ఆంజనేయులు (25) కాప్రా జమ్మిగడ్డకు చెందిన బొట్టు వైష్ణవి (22) ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. రాజీవ్‌గృహకల్ప కాలనీలో 4 బై 42లో ఇంటిలో నివాసం ఉంటున్నారు. కాగా ఆంజనేయులు డ్రైవర్‌గా పనిచేస్తూ భార్యను పోషి స్తున్నాడు. కొన్నిరోజులుగా ఆంజనేయులు పనిచేయకుండా ఇంటి దగ్గర ఉంటు న్నాడు. దీంతో ఇల్లు గడవడం భారంగా మారింది. సోమవారం రాత్రి ఇదే విషయమై ఇద్దరు గొడవపడ్డారు. ఇల్లు గడవకపోవడం.. ఆర్థిక ఇబ్బందులతో భార్య భర్తలకు తరచూ గొడవపడుతూ ఉండేవారన్నారు. వైష్ణవి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భార్య ఆత్మహత్య చేసుకోవడంతో ఆంజనేయులు కూడా పురుగులమందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసును కీసర పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కెసిఆర్ అసమర్థ నిర్ణయాలతో రాష్ట్రం అప్పులపాలు

- ఊరికో మినరల్ ప్లాంట్ పెడితే రూ.4 వేల కోట్లే ఖర్చు
- మిషన్ భగీరథతో రూ.40 వేల కోట్ల అప్పులు
- కాళేశ్వరంతో ప్రజలపై రూ.1 లక్ష 20 వేల కోట్ల రుణభారం
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ అనాలోచిత అసమర్థ నిర్ణయాలతో రాష్ట్రం లక్షల కోట్లలో అప్పులపాలు అయిందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ధర్మపురిలో నాలుగు రోజులుగా నీళ్లు రావడం లేదు కానరావడం లేదా అని అన్నారు. ధర్మపురిలో తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల పక్షాన నిరసన వ్యక్తం చేయకుండా డిసిసి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను అరెస్టు చేయడాన్ని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. తాగునీళ్ల కావాలని అడిగితే అరెస్టు చేస్తారా ఇదేనా సుపరిపాలన అని నిలదీశారు. తుమ్మిడి హెట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాజెక్టును 100 మీటర్ల దిగువకు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించాలని అన్నారు. 148 మీటర్ల బ్యారేజి నిర్మించేందుకు మహరాష్ట్రతో ఒప్పందం కుదుర్చుకున్నా ఎందుకు నిర్మించలేదని కెసిఆర్‌ను నిలదీశారు. కాలువను రీడిజైనర్ పేరుతో ఒక్క లిఫ్ట్‌తో ఎల్లంపల్లికి చేర్చాల్సిన నీరు మూడు లిఫ్ట్‌లు ఏర్పాటు చేశారని, గోదావరి నది ప్రవాహాన్ని మళ్లింపు చేసే అవకాశముండగా 1,20,000 కోట్లు వెచ్చించి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. ఊరికో ప్లాంట్ ఏర్పాటుచేస్తే రూ.10 లక్షల చొప్పున రూ.1000 కోట్లు, పైపు లైన్, నీటి సరఫరాకు మరో 3000 కోట్లు మొత్తం 4000 కోట్లతో రాష్ట్ర ప్రజలందరికీ తాగునీరు అందించే అవకాశం ఉండగా రూ.40 వేల కోట్ల అప్పులు చేశారని అన్నారు. నీటి తరలింపులో కేవలం 20-30 కిలోమీటర్లు మాత్రమే క్లోరినేషన్ ఉంటుందని, భగీరథ నీరు డబ్బా నుండి జగిత్యాలకు వచ్చే సరికి క్లోరినేషన్ సున్నా అవుతోంది అన్నారు. మిషన్ భగీరథ నీరు నెలకు నాలుగు సార్లు బంద్ అవుతున్నాయని అన్నారు. సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసన వ్యక్తం చేయకుండా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయకుండా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడాన్ని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఒక వైపు తాగునీరు సరఫరా నిలిచిపోయి ప్రజలు ఇబ్బంది పడుతుంటే 2కెరన్ పేరిట డిజె పెట్టుకొని డాన్సులు చేసుడా దశాబ్ది ఉత్సవాలు అంటే అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నిలదీశారు. తెలంగాణ వ్యవసాయం విద్యుత్ ఆధార పడిందని రాష్ట్ర పునర్ విభజనలో రాష్ట్రంలో ఆర్థిక భారం లేకుండా 4000 మెగా వాట్లకు ఒప్పందం చేస్తే 2400 మెగా వాట్లకు అతీలేదు గతిలేదని విమర్శించారు. సిఎం కెసిఆర్ తప్పుడు ఆలోచన విధానంతో రాష్ట్రాన్ని 2 లక్షల కోట్లు అప్పులు ఊబిలోకి నెట్టారని, నాలుగు


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

రోజులుగా నీళ్లు ఇవ్వకపోవడం కారణం ఏమిటనీ, బాధ్యులైన అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ హాయంలో 0.5 టిఎంసి సామర్థ్యంతో అందించిన దానికన్నా అదనంగా ఒక్క ఎకరానికి నీరు అందుతుందా అని నిలదీశారు. రోళ్లవాగు తెగిపోయి మత్స్య సంపద కొట్టుకుపోతే ఒక్క రూపాయి సాయం చేశారా అని, పొలాల్లో ఇసుక మేటలు వేస్తే ఒక రూపాయి ఇచ్చారా అని మంత్రిని నిలదీశారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ పత్రికల ద్వారా చర్చకు సిద్దమని చెప్పడంపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి స్పందించారు. వాస్తవాలు వెలిక్కి రావాలని, ఏ పథకంపై అయినా పత్రికా ముఖంగానైనా చర్చకు సిద్ధమేనని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. వాస్తవిక దృక్పథంతో ఆలోచించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి బండ శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, గుంటి రాజేశ్వర్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మన్సూర్, ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ చాంద్‌పాషా, కిషన్, మోగిలి, పూర్ణచందర్‌రెడ్డి, గర్వందుల నరేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా మధు, మామిడి మహిపాల్, బోగ సందీప్ పాల్గొన్నారు.

# నవజాత శిశువును అమ్మకానికి పెట్టిన తల్లి
### అడ్డుకున్న బాలల పరిరక్షణ అధికారులు

**సిద్దిపేట. ప్రభాతవార్త ప్రతినిధి :** నవజాత శిశువును తల్లి అమ్మడానికి పెట్టగా బాలల పరిరక్షణ విభాగం అధికారులు అడ్డుకున్న సంఘటన సిద్దిపేట జిల్లా సిద్దిపేట అర్బన్ మండలం బూర్గుపల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మిరుదొడ్డి మండలం మోతె గ్రామానికి చెందిన మంజుల సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని


అమ్మకానికి పెట్టిన నవజాత శిశువు

ప్రభుత్వ అసుపత్రిలో అడ శిశువుకు జన్మనిచ్చింది. అసుపత్రి నుంచి సిబ్బందికి తెలియజేయకుండానే బయటకు వచ్చిన మంజుల గజ్వేల్‌లో నివాసం ఉంటున్న మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎండి జామిన్, ముంతాజ్ దంపతులకు రూ.20 వేలకు అమ్మడానికి సిద్ధమైంది. ఈ విషయమై మంజుల బంధువులు తెలుపగా నమ్మదగిన సమాచారం మేరకు డిసిపియు బృందం విషయాన్ని సిడబ్ల్యూసికి సమాచారం అందించారు. బాలల పరిరక్షణ విభాగం అధికారులు రాజు, శిశుగృహ కార్యకర్త రాజారాం బాల రక్షక వాహనంలో విక్రయిస్తున్న స్థలానికి వెళ్లి అడ్డుకున్నారు. గత కొద్ది రోజుల క్రితం మంజుల భర్త చనిపోయినట్లు తెలిపారు. పాప 4వ సంతానం కావడం భర్త చనిపోవడంతో నవజాత శిశువును అమ్మకాని పెట్టినట్లు తెలిసింది. పిల్లలను పోషించలేని స్థితిలో ఉంటే జిల్లా బాలల పరిరక్షణ విభాగంకు అప్పగించినచో సంరక్షణ బాధ్యతను తాము తీసుకుంటామని జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాము తెలిపారు.


నిందితులను మీడియాకు చూపుతున్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్‌చంద్ర

# గంజాయి తరలిస్తున్న ఇద్దరు నిందితుల అరెస్టు
### 45 కిలోలను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు

**వికారాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** గంజాయిపి తరలిస్తున్న ఇద్దరు నింధితులను ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేసిన సంఘటన వికారాబాద్ జిల్లాలో మంగళవారం చోటు చేసుకుంది. ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్‌చంద్ర తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన పరీక్షిత్ స్విన్, సాగర్ అనే యువకులు మంగళవారం ఒరిస్సా నుంచి ముంబాయి కి 45.6 కిలోల గంజాయీ తీసుకుని కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో వెళ్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా ఎక్సైజ్ పోలీసులు, రైల్వే పోలీసులు తాండూరు రైల్వే స్టేషన్ పరిధిలో తనిఖీలు నిర్వహించి నింధితులను పట్టుకున్నారు. నింధితులను అరెస్టు చేసి వద్ద నుంచి 45.6 కిలోల గంజాయీ ని స్వాధీనం చేసుకుని, నింధితులను రిమాండ్‌కు తరలించనున్నట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ చంద్ర తెలిపారు.

# సిద్దిపేటలో తిర్చి కార్పొరేషన్ పాలకమండలి సభ్యులు


మంత్రి హరీశ్‌రావుతో తమిళనాడు రాష్ట్రానికి చెందిన తిర్చి కార్పొరేషన్ పాలక మండలి సభ్యులు, అధికారుల బృందం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** తమిళనాడు రాష్ట్రానికి చెందిన తిర్చి కార్పొరేషన్ పాలక మండలి సభ్యులు, అధికారులు మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో పర్యటించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజు సిద్దిపేట మున్సి పాలిటీలోని డిఆర్‌ఎసి సెంటర్, స్వచ్ఛ బడి, డంప్‌యార్డులను పరిశీలించారు. ఈ మేరకు పట్టణంలో తడి, పొడి చెత్తసేకరణ విధానాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. స్వచ్ఛబడి, స్టీల్ బ్యాంకు నిర్వాహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కోమటిచెరువు మినీ ట్యాంకుబండ్‌పై జరిగిన అభివృద్ధిని పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు తమిళనాడు తిర్చి కారో ్పరేషన్ పాలక మండలి సభ్యులు, అధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ తమిళనాడులోని చెన్నై, కోయాంబత్తుర్ పట్టణాల తర్వాత మూడో అతిపెద్ద పట్టణమైన తిర్చి కార్పోరేషన్ పాలక మండలి సభ్యులు సిద్దిపేటలో పర్యటించడం గర్వంగా ఉందన్నారు. తిర్చిలో 10 లక్షల జనాభా ఉంటే సిద్దిపేటలో లక్షపైగా జనాభా ఉందన్నారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు మాట్లాడుతూ సిద్దిపేట అభివృద్ధిలో అదర్శంగా నిలుస్తుందన్నారు. సిద్దిపేటలో జరిగిన అభివృద్ధిని అదర్శంగా తీసుకుంటామన్నారు. స్టీల్ బ్యాంకు పని తీరు తడి, పొడి చెత్త నిర్వాహణ బాగుందని కితాబు ఇచ్చారు. తిర్చి డిప్యూటీ మేయర్ దివ్యగొవింతరాజు, జోనల్ చైర్‌పర్సన్లు జయనిర్మల పుష్పరాజ్, దుర్గాదేవి, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతాంగానికి పరిహారమేది?
### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వడగళ్ల వానలతో నష్ట పోయిన రైతులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎకరాకు 10వేల సహాయం అందించి ఆదుకుంటామని హామీ ఇచ్చి విస్మరించారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి మండిపడ్డారు. మంగళవారం రోజున పట్టణంలోని అణభేరి సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు ప్రభుత్వం అంటూ రైతులకు మోసం చేస్తూ గత పాలకుల లాగానే ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఇప్పటి నెరవేర్చకపోగా ఇటీవల వడగళ్ల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు నష్ట పోయిన రైతులకు పరిహారం అందించలేదని, అంతేకాకుండా రైతులకు 1లక్ష వరకు రుణమాఫీ చేస్తామని ఇప్పటి వరకు మాఫీ చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రెవేన్యూ చట్టంలో భూ సమస్యలు పరిష్కరిస్తామన్న ముఖ్యమంత్రి నేటివరకు పరిష్కరించకపోయారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భూ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్న 11లక్షల మంది పోడు రైతులకు పట్టాలు అందించాలన్నారు. ఇక బిసిలకు అందించే లక్ష రూపాయల రుణానిన బిసిలలోని కొన్ని కులాలకు మాత్రమే పరిమితం చేశారని ఆ రుణాన్ని అన్ని కులాలకు వర్థింప జేయాలన్నారు. ఇక కేంద్ర ప్రభుత్వ విషాయానికి వస్తే ఈ ప్రాతం నుండి ఎంపిగా ఉన్న బండి సంజయ్ పార్లమెంట్ అభివృద్ధికి చేసింది ఏమి లేదని అభివృద్ధి ఏం చేశారని అడిగితే హైవే లైన్ మంజూరు చేశామనడం సిగ్గుచేటన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి విభజన చట్టం హామీలను ఇప్పటికి పరిష్కరించకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేష్, నాయకులు జాగిరి సత్యనారాయణ, ఎడల వనేష్, సంజీవరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.


మంగళవారం హుస్నాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అమర్‌జీత్‌కౌర్. ఫొటోలో గిరి, ఎస్.బాల్‌రాజ్, బి.చంద్రయ్య, ఎం.నర్సింహా తదితరులు

# కేంద్ర ప్రజావ్యతిరేక విధానాలకు దేశవ్యాప్తంగా ఆగస్టు 9న మహాధర్నాలు
### ఎఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్‌కౌర్

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 13, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక చర్యలకు నిరసనగా దేశవ్యాప్తంగా కే ంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 9న మహాపడావ్ (మహా ధర్నాలు నిర్వహిస్తున్నామని ఎఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్‌కౌర్ తెలిపారు. క్విట్ ఇండియా రోజున జరిగే ఈ కార్యక్రమంలో సేవ్ నేషన్-సేవ్ పీపుల్ అనే నినాదంతో ఈ మహా ధర్నా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15 తరువాత జరిగే కేం ద్ర కార్మిక, రైతు సంఘాల సంయుక్త సమావేశంలో వ్యవసాయ, కార్మిక సమస్యలపై ఉద్యమ కార్యాచరణను రూపొందించి డిసెంబరు మాసంలో జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆమె హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్రం దేశ సంపదను కార్పోరేట్, ప్రైవేటు సంస్థలకు దోచిపెడుతున్నదని ధ్వజమెత్తారు. బిజెపి ప్రభుత్వ తీరును క్షేత్రస్థాయిలో ఎండగట్టేందుకు మహాపడావ్ నిర్వహించాలని గత జనవరి 30న జరిగిన జాతీయ సదస్సులో 14 సంఘాలు నిర్ణయించాయని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాబోయే 2024 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రజలను చైతన్యవంతం చేస్తామని, తమ ఆందోళన కార్యాచరణను నిర్మిస్తామని, బిజెపిని గద్దె దించేందుకు నిర్దిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతామన్నారు. కర్ణాటక తరహాలో దేశవ్యాప్తంగా బిజెపిని ఓడించేందుకు గల్లీ, గల్లీలో, ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేపడతామన్నారు. ఈ సమావేశంలో ఎఐటియుసి జాతీయ ఉపాధ్యక్షుడు గిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, ఉపాధ్యక్షుడు బి.చంద్రయ్య, ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా, కార్యదర్శులు నందూరి కరుణకుమారి, బి.వెంకటేశం, బోడ్డుపల్లి కీషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమర్జింగ్ ఆసియాకప్‌లో
# భారత్ మహిళాజట్టు టాప్

### 34 పరుగులకే హాంకాంగ్ జట్టును ఓడించిన ఉమన్ ఇండియా



**మాంగ్‌కాక్(హాంకాంగ్):** మహిళల టి20 ఎమర్జింగ్ ఆసియాకప్‌లో ఇండియా ఏజట్టు అద్భుతప్రదర్శన చూపించింది. మాంగ్‌కాక్ వేదికగా హాంకాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ప్రత్యర్థిని 34 పరుగులకే ఆలౌట్‌చేసారు భారత అమ్మాయిలు. 88 బంతులు మిగిలి ఉండగానే విజయం అందుకున్నారు. ఈ విజయంతో భారత్ ఎ ఖాతాలో రెండు పాయింట్లుచేరాయి. మిషన్‌రోడ్‌గ్రౌండ్ వేదికగా జరిగిన ఈమ్యాచ్‌లో హాంకాంగ్‌పై టాస్ గెలిచిన ఇండియా ఎకెప్టెన్ శ్వేతా షెరావత్ బౌలింగ్ ఎంచుకుంది. భారత బౌలర్లు సత్తా చాటడంతో హాంకాంగ్‌ను 14 ఓవర్లలో 34 పరుగులకే ఆలౌట్ అయింది. బౌలర్ శ్రేయాంక పాటిల్‌మూడు ఓవర్లలో రెండుపరుగులుమాత్రమే ఇచ్చి ఐదు వికెట్లుతీసింది. మన్నత్ కశ్యప్, పార్శవి చోప్రా, తలో రెండు వికెట్లు తీయగా టిటాన్ సంధూ ఒక వికెట్‌తీసింది. స్వల్పలక్ష్యఛేదనలో ఇండియా ఏజట్టు కెప్టెన్ స్వేతా షెరావత్ వికెట్ నష్టపోయింది. రెండో ఓవర్లో శ్వేత ఔట్‌కాగా ఆమెస్థానంలో బ్యాటింగ్‌కు దిగిన తెలుగమ్మాయి గొంగడి త్రిష మరో ఓపెనర్ యూఛెత్రీతో కలిసి జట్టుకు విజయం సాధించిపెట్టింది. వుమన్స్ టి20 ఎమర్జింగ్ ఆసియాకప్ నిర్వహిస్తుండటం ఇదే తొలిసారి. ఎనిమిది జట్లు ఈటోర్నీలో పాల్గొంటుండగా రెండుగ్రూపులుగా విడదీశారు. అసోసియేట్ దేశాలయిన హాంకాంగ్, యుఎఇ, మలేసియా, నేపాల్‌జట్లతో తలపడేందుకు వన్డే హోదా ఉన్న భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్‌లు తమ ఏజట్లను ఈటోర్నీకి పంపించాయి. భారత్ ఏజట్టుతోపాటు పాకిసాథన్, నేపాల్, హాంకాంగ్‌జట్లు ఏగ్రూపులో ఉన్నాయి. శ్వేతా షెరావత్ అండర్ 19 మహిళ టి20 ప్రపంచకప్‌లో వైస్‌కెప్టెన్‌గా వ్యవహరించిందిజ.మంచి ప్లేయర్ అయిన శ్వేత డబ్ల్యుపిఎల్ 2023లో యూపివార్యిర్స్ తరపున ఆడింది. చకానీ అంచనాలకు తగ్గట్టుగా రాణించలేకపోయింది. కర్ణాటకకు చెందిన శ్రేయాంక పాటిల్ డబ్ల్యుపిఎల్‌లో ఆర్సీబీ తరపున ఆడింది. డబ్ల్యుపిఎల్‌లో బ్యాటింగ్‌లోమెరుపులు మెరిపించిన 20 ఏళ్ల శ్రేయాంక గుజరాత్‌తోజరిగిన మ్యాచ్‌లో రెండు వికెట్లుతీసింది.



## ఫుట్‌బాల్‌గ్రౌండ్‌లో సునీల్‌ఛేత్రి
# స్పెషల్ కామెడీ!

**వనౌతు:** టీమిండియా ఫుట్‌బాల్‌జట్టుకెప్టెన్ సునీల్ ఛెత్రీ తండ్రి కాబోతున్నాడు. ఈ అంశాన్ని తానేస్వయంగా వనౌతులో మ్యాచ్ సందర్భంగా ఆతడు తన సైగలతో అద్భుత రీతిలో వెల్లడించాడు. వనౌతు జట్టుతో మ్యాచ్‌లో 81వ నిమిషంలో ఛెత్రీ గోల్‌చేయగా భారత్ 1:0తేడాతో గెలిచింది. దీనితో ఇంటర్‌కాంటినెంటల్ కప్ 2023లో భారత్ ఫైనల్‌చేరింది. 135వఅంతర్జాతీయ మ్యాచ్‌లో ఛెత్రీచేసిన గోల్ ఆతడికి స్పెషల్‌అని చెప్పాలి. గోల్‌చేయగానే సంబరాలుచేసుకున్న ఛెత్రీ బంతిని తన షర్ట్‌లోపల పెట్టుకుని స్టేడియంలో ఉనన తన భార్య సోనమ్‌వైపుచూసి చేతులు చాపాడు. దీనితో తనభార్య గర్భవతి అని చెప్పకనే చెప్పాడు. ఛెత్రీ చేష్టలకు ఆతనిభార్య చప్పట్లతో అభినందించింది. సరిగ్గా 18 ఏళ్లక్రితం ఇదేరోజు ఛెత్రీ పాకిస్థాన్‌తో తొలి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. నాభార్య తనుప్రెగ్నెంట్ అని ఇలా చెప్పాలనుకుంది. తనకోసం మా బిడ్డకోసం తండ్రికాబోతున్నానని ప్రకటించడానికి ఆనందాన్ని అందరితోపంచుకోడానికి నాకు ఇదే మంచి వేదిక అనిపించింది అందుకే ఇలాచేసా అని ఛెత్రీ చిరునవ్వులు చిందించాడు.

# బీజింగ్ ఎయిర్‌పోర్టులో మెస్సీకి ఇన్‌సల్ట్!

**బీజింగ్:** అర్జెంటీనా ఫుట్‌బాల్‌స్టార్ లియోనల్ మెస్సీకి చైనాలో చేదు అనుభవం ఎదురయింది. పాస్‌పోర్టు పరంగాజరిగిన చిన్న పొరపాటుకారణంగా బీజింగ్ ఎయిర్‌పోర్టులో పోలీసులు మెస్సీని అడ్డుకోవడం ఆందోళన కలిగించింది. బీజింగ్ వేదికగా ఆస్ట్రేలియాతో అర్జెంటీనా అంతర్జాతీయ ఫ్రెండ్లీమ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌కోసం జూన్ 10న మెస్సీ చైనాలోని బీజింగ్ ఎయిర్‌పోర్టులో దిగాడు. పాస్‌పోర్టు చెక్‌చేసిన పోలీసులు మెస్సీని అడ్డుకున్నారు. మెస్సీకి చైనా వీసాలేదని ఆప్లైకూడా చేయలేదని వివరించారు. తనదగ్గరునన స్పానిష్ అర్జెంటీనా పాస్‌పోర్టును అందచేసిన మెస్సీ తైవాన్‌లాగే చైనాలో కూడా తనకు ఫ్రీ ఎంట్రీఉంటుందని భావించినట్లుతెలిపాడు. కానీ చైనాలోకి రావాలంటే వీసా ఉండాల్సిందేనని వెంటనే దరఖాస్తుచేయాలని, తైవాన్‌రూల్‌వర్తించదని పోలీసులుతెలిపారు.అయితే అధికారులు చొరవతీసుకుని అప్పటికప్పుడు అత్యవసరవీసాకింద అందించి సమస్యను పరిష్కరించారు. పోలీసులకు మెస్సీ కృతజ్ఞతలు తెలిపి అక్కడినుంచి కదిలాడు. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.

# టీమిండియాకు నెలరోజులు హ్యాపీడేస్!



**న్యూఢిల్లీ:** తీరికలేని షెడ్యూలుతో బిజీబిజీగా గడిపిన టీమిండియా ఆటగాళ్లకు బిసిసిఐ నెలరోజులపాటు శెలవులు ఇచ్చింది. డబ్ల్యుటిసి ఫైనల్ ఓటమినుంచి తేరుకునేందుకు భారత్‌క్రికెట్‌కు సుదీర్ఘ విరామం ఇచ్చింది. మధ్యలో ఆఫ్ఘనిస్థాన్‌తో వన్డేసిరీస్ ఆడాల్సి ఉన్నా వాయిదా వేసింది. వెస్టిండీస్‌పర్యటనతోనే భారత ఆటగాళ్లు మళ్లీ మైదానంలోకి వస్తారు. ఈపర్యటనకు సంబంధించిన పూర్తి షెడ్యూలును బిసిసిఐ ప్రకటించింది. జులై 12నుంచి ఆగస్టు 13వరకూ ఈపర్యటన ఉంది. ముందుగా రెండు టెస్ట్‌సిరీస్‌లు 12-16 తేదీల్లో డొమినిక్ వేదికగా తొలిటెస్ట్ జులై 20-24మధ్య ట్రినిడాడ్‌వేదికగా రెండోటెస్ట్ జరుగుతుంది. ఇక మూడు వన్డేలసిరీస్ జులై 27న ప్రారంభం అయి ఆగస్టు 13న ముగుస్తాయి. తొలివన్డే 27, రెండోవన్డే 29, మూడో వన్డే ఆగస్టు 1న జరుగుతుంది. ఐదు టి20ల సిరీస్ ఆగస్టు నాలుగు, ఆరు, ఎనిమిది, 12, పదమూడు తేదీల్లో నిర్వహిస్తారు. వన్డే, టెస్ట్‌సిరీస్ రోహిత్‌శర్మ కెప్టెన్సీలో ఆడుతుంటే టి20 సిరీస్‌ను హార్దిక్‌పాండ్యా కెప్టెన్సీలో యంగ్ టీమ్ ఆడుతుంది. ఇక నెలరోజుల విరామాన్ని భారత ఆటగాళ్లు ఆస్వాదించనున్నారు. తమ కుటుంబసభ్యులతోకలిసి వెకేషన్స్‌కు విదేశాలకు వెళుతున్నారు. కెప్టెన్ రోహిత్‌శర్మతోపాటు విరాట్‌కోహ్లీ ఇతర ఆటగాళ్లు కుటుంబంతో గడిపేందుకు సిద్ధం అవుతున్నారు.

# స్కూల్‌మేట్‌ను పెళ్లాడుతున్న తుషార్‌పాండే



**ముంబయి:** చెన్నై సూపర్‌కింగ్స్ బౌలర్ తుషార్‌దేశ్‌పాండే తన బాల్యస్నేహితురాలు సభా గడ్డమ్వార్‌ను పెళ్లాడుతున్నాడు. ముంబయిలో ఇటీవలే వారి నిశ్చితార్థం జరిగింది. నా స్కూల్‌క్రష్‌నుంచి ఫియాన్సీగా తనకు ప్రమోషన్‌వచ్చింది అని తనకు ఎంగేజ్‌మెంట్ అయిన అంశాన్ని పాండే సోషల్‌మీడియాలో వెల్లడించాడు. నిశ్చితార్థానికి సంబంధించిన ఫోటోలను కూడా షేర్‌చేసాడు. ఇటీవలే ఇంటివాడయిన రుతురాజ్‌గైక్వాడ్ దీనిపై స్పందిస్తూ వెల్‌కమ్ టుది క్లబ్ అంటూ తన సహచరుడు తుషార్‌కు స్వాగతం పలికాడు. తుషార్ ముంబయిజట్టులోని సహచరులైన సూర్యకుమార్‌యాదవ్, సిమ్రాన్‌జిత్‌సింగ్ కాబోయే జంటలకు అభినందనలు తెలిపారు. ముంబయి తరపున ఐపిఎల్‌లో సిఎస్కేతరపున తుషార్‌తో కలిసి ఆడుతున్న శివమ్‌దూబే ఎంగేజ్‌మెంట్‌కు హాజరయ్యాడు. గతసీజన్‌లో సిస్కేతరపున రెండుమ్యాచ్‌లు మాత్రమే ఆడిన దేశ్‌పాండే 2023 ఐపిఎల్ సీజన్‌లో ఆకట్టుకునే ప్రదర్శనచేసాడు. ఈ సీజన్ ఆరంభంలో ఎక్కువ పరుగులు ఇచ్చుకున్నప్పటికీ తర్వాత తనను తాను మెరుగుపరుచుకున్నాడు. మొత్తం 21 వికెట్లు తీసాడు. ఈ ఈసీజన్‌లో చెన్నై తరపున ఎక్కువవికెట్లు తసీఇంది తుషార్‌దేశ్‌పాండేనేకావడం విశేషం. తుషార్, దీపక్‌చాహార్, మథీష పతిరణతోకూడిన చెన్నై సూపర్‌కింగ్స్ బౌలింగ్ విభాగం ధోనీసేన ఐదో టైటిల్‌సాధించడంలో కీలకపాత్రపోషించింది.

# చెన్నై ఫ్యాన్స్ కోసం
# గైక్వాడ్ కపుల్ ఇన్‌స్టాపోస్ట్!




**చెన్నై:** చెన్నై సూపర్‌కింగ్స్ క్రికెటర్ యువ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్ పదిరోజుల కిందటే వివాహ బంధంలోకి ప్రవేశించాడు. ఐపిఎల్ 2023సీజన్ విజేతగా నిలిచిన సిఎస్‌కే జట్టులో కీలకంగా వ్యవహరించిన రుతురాజ్ ఈనెల 3న తన ప్రేయసి ఉత్కర్ష పవార్‌ను పెళ్లిచేసకున్నాడు. ఈక్రమంలో సిఎస్కే అభిమానులకోసం రుతురాజ్ దంపతులు తీసుకున్న నిర్ణయంపై సోషల్‌మీడియాలోప్రశంసలు వచ్చాయి. ఉత్కర్షం నా జీవితంలోకి అడుగుపెట్టింది. మళ్లీ కొత్తజీవితంప్రారంభం అయింది. నాలైఫ్‌లో ఇదే అత్యంత ముఖ్యమైన ఘట్టం. ఈక్రమంలో ఉత్కర్ష ఓ నిర్ణయం తీసుకుంది. నా జీవితంలో కీలకంగా మారిన చెన్నైనగరం. సిఎస్కే అభిమానులకోసం మహారాష్ట్ర సాంప్రదాయంలో జరిగిన వేడుకలను చెన్నై ప్రజలకు దక్షిణాది సంస్కృతికి అంకితంచేయాలనినిర్ణయించుకుంది. నిజంగానే ఇది ఎంతోప్రత్యేకం. ఐలవ్‌యు ఉత్కర్ష అని శుభకార్యానికి సంబంధించిన ఫోటోలతోపాటు క్యాప్షన్‌జోడించి తన ఇన్‌స్టాలో పోస్టుచేసాడు. రుతురాజ్‌షేర్‌చేసిన పోస్టుకు స్వల్పవ్యవధిలోనే 13 లక్షలకుపైగా లైక్స్ వచ్చాయి. ఉత్కర్ష పవార్‌కూడా మహారాష్ట్ర తరపున క్రికెట్ ఆడింది. అయితే ఉన్నత చదువులకోసం క్రికెట్‌కు విరామంతీసుకుంది. ఇక రుతురాజ్ గైక్వాడ్ నిలకడగా ఆడుతూ చెన్నై విజయాల్లో కీలకపాత్రపోషించాడు. ఈ సీజన్లఓ 16 మ్యాచ్‌ల్లో 590 పరుగులుచేసాడు. ఇందులో నాలుగు అర్థశతకాలున్నాయి. గుజరాత్‌పై తొలి లీగ్‌మ్యాచ్‌లోనే 92 పరుగులుచేసి చెలరేగాడు.

# రూ.లక్షకు పెరిగిన ఎంఆర్ఎఫ్ షేరు

**ముంబై, జూన్ 13:** భారత్‌స్టాక్‌మార్కెట్ చరిత్రలో ఎంఆర్ఎఫ్ ఓ అరుదైన రికార్డును నమోదు చేసింది. ఎంఆర్ఎఫ్ షేరు ధర లక్ష రూపాయలను మంగళవారం తాకింది. బిఎస్ఇలో 1,00,300ను తాకిన ఈ షేరు ప్రస్తుతం రూ.99999వద్ద ట్రేడవుతోంది. ఈ షేరు యేడాది కనిష్ట ధర రూ.65,900లుగా ఉంది. ఒక్క షేరు రూ.లక్షలకు చేరిన మరో ఘనత భారత్ స్టాక్ మార్కెట్ చరిత్రలో లేదు. నిజానికి ఈ యేడాది మే నెలలోనే ఎంఆర్ఎఫ్ షేరు ధర రూ.లక్షకు సమీపానికి చేరుకుంది. రూ.లక్షను నమోదుచేస్తుందని అంతా అనుకున్నారు. కానీ అక్కడ లాభాల స్వీకరణ ఎదురు కావడంతో అమ్మకాల ఒత్తిడికి షేరు ధర పడిపోయింది. ఎంఆర్ఎఫ్ తర్వాత మన దేశంలో అధిక ధర వద్ద ట్రేడయ్యే మరో షేరు హనీవెల్ ఆటోమేషన్. ఇది ప్రస్తుతం రూ.41,152 వద్ద ట్రేడవుతోంది. అలాగే పేజ్ ఇండస్ట్రీస్, శ్రీ సిమెంట్, 3ఎం ఇండియా, అబాట్‌ఇండియా, నెస్లేఇండియా, బాష్ షేర్ల ధరలు కూడా అధిక స్థాయిలోనే ఉన్నాయి. ఎంఆర్ఎఫ్ జారీ మూలధనం చాలా చిన్నది. మొత్తం ప్రమోటర్లు, ప్రజల వద్దనున్న షేర్లు 42,41,143. వీటిలో 30,60,312 షేర్లు పబ్లిక్ షేర్‌హోల్డర్ల చేతిలో ఉన్నాయి. దీంతో రిటైల్ ఇన్వెస్టర్ల వాటా రూ.12.73 శాతం. 11,80,831 షేర్లు ప్రమోటర్ల అధీనంలో ఉన్నాయి. ఎంఆర్ఎఫ్ టైర్ల పరిశ్రమలో దిగ్గజ కంపెనీ కావడం, భారీ అమ్మకాలు, లాభాలతో షేరు వారి ఆర్జన అధికంగా ఉంది. అందుకే షేరు ధర రూ.లక్షకు చేరుకుంది. సాధారణంగా షేరు ధర తక్కువలో ఉంటే చిన్న ఇన్వెస్టర్లు కూడా కొనుగోలుకు ముందుకు వస్తారు. దాంతో ట్రేడింగ్ పరిమాణం పెరుగుతోంది. ఫ్లోటింగ్ లిక్విడిటీ మెరుగ్గా ఉంటుంది. అందుకే చాలా కంపెనీలు షేరు ధర పెరిగే క్రమంలో ముఖ విలువను విభజిస్తుంటాయి. బోనస్ ప్రకటిస్తుంటాయి. దాంతో షేరు ధర తగ్గుతుంటుంది. కానీ ఎంఆర్ఎఫ్ అలాంటివి ఎప్పుడూ చేయలేదు. అందుకే షేరు ధర కొండెక్కిందని చెప్పుకోవాలి. అంత ధర ఉన్నా ఒక్కో షేరు పిఇ 55గానే ఉండడం విశేషం. 2022-23కిగానూ కంపెనీ మే 3న రూ.169 తుది డివిడెండ్‌ను ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరంలో రూ.3 చొప్పున రెండు సార్లు మధ్యంతర డివిడెండ్‌ను ఇచ్చింది. మొత్తంగా మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో కంపెనీ రూ.175 డివిడెండ్‌ను ఇన్వెస్టర్లకు అందచేసింది. మార్చితోముగిసిన త్రైమాసికంలో కంపెనీలాభం దాదాపు రెండింతలు పెరిగి రూ.410.7 కోట్లుగా నమోదైంది. ఆదాయం 10.1 శాతం పెరిగి రూ.5,725.4 కోట్లకు చేరింది. చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న ఎంఆర్ఎఫ్ మొత్తం 42,41,143 షేర్లను జారీచేసింది.




# 40% పెరిగిన విమాన ఛార్జీలు..




**న్యూఢిల్లీ, జూన్ 13:** విమానయానం ఎంతో పురోగతి సాధిస్తున్నప్పటికీ కొన్ని బిజీ రూట్లలో ప్రయాణించాలంటే మాత్రం టిక్కెట్ ధరలు బెంబేలెత్తిస్తున్నాయి. ముఖ్యంగా దేశీయ ప్రయాణం మరింత ఖరీదు వ్యవహారంగా మారింది. ఈ క్రమంలో ఢిల్లీ నుంచి ముంబై ప్రయాణించాలంటే ఒక రోజు ముందు టిక్కెట్ బుక్ చేసుకున్నా, సుమారు రూ.14వేలు అవుతోంది. ఇది ప్రపంచంలో అతి బిజీ నగరాల మధ్య టిక్కెట్ ధరల్లో రెండో అత్యధికం కావడం విశేషం. వివిధ దేశాల్లో దేశీయ విమాన టిక్కెట్లకు సంబంధించి ఎయిర్‌పోర్ట్స్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ ఆసియా-పసిఫిక్ ఓ అధ్యయనం జరిపింది. ఇందులో విమాన టిక్కెట్ ధరలు భారత్‌లోనే అత్యధికంగా 41శాతం పెరిగినట్లు తేలింది. తర్వాతి స్థానాల్లో యుఎఇ 34శాతం, సింగపూర్ 30శాతం, ఆస్ట్రేలియా 23శాతంగా ఉన్నాయి. భారత్‌తో సహా ఇండోనేషియా, సౌదీ అరేబియా, దక్షిణ కొరియా, జపాన్‌లోనూ ఈ యేడాది త్రైమాసికంలో ఇదే విధమైన ధరలు ఉన్నట్లు తాజా నివేదిక పేర్కొంది. అత్యంత బిజీగా ఉండే రూట్లైన సావో పాలో-రియోడి జనీరో మధ్య అత్యధికంగా రూ.26,800, లండన్-ఈడెన్‌బర్గ్‌కు రూ.6,800, లాస్‌ఏంజెల్స్-లాస్ వెగాస్ మధ్య ప్రయాణ టిక్కెట్ ధర రూ.5,500మాత్రమేనని తాజా నివేదిక వెల్లడించింది. కానీ ఢిల్లీ-ముంబై మధ్య ప్రయాణ టిక్కెట్ ధర మాత్రం రూ.14వేలుగా ఉంటోందని, ఇది అత్యంత ఖరీదైన వాటిల్లో ఒకటని పేర్కొంది. ఇలా విమాన టిక్కెట్ ధరలు భారీగా పెరగడానికి ఇంధన ధరలు, ద్రవ్యోల్బణమే కారణమని నివేదికలో పేర్కొంది. కొంతకాలంగా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఈ రంగానికి అధిక టిక్కెట్ ధరలు ముప్పుగా మారాయని తాజా నివేదిక అభిప్రాయపడింది. అయితే ఇలా గణనీయంగా పెరుగుతోన్న విమాన టిక్కెట్ ధరలపై ఇటీవల భారత పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కూడా స్పందించారు.

# టిసిఎస్ మహిళా ఉద్యోగుల మూకుమ్మడి రాజీనామా

**ముంబై, జూన్ 13:** దేశంలో పేర్కొందిన ఐటి సంస్థల్లో ఒకటైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తాజాగా ఓ కొత్త సమస్యను ఎదుర్కొంటోంది. సంస్థలోని మహిళా ఉద్యోగులు మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తుండడం ఉన్నతస్థాయిలోని అధికారులను కలవరపెడుతోంది. గతంలో రాజీనామా చేసి వెళ్లిపోయే మహిళా ఉద్యోగుల సంఖ్య తక్కువగా ఉండేదని, తాజాగా ఈ సంఖ్య పెరిగిపోయిందని టిసిఎస్ వర్గాలు వెల్లడించాయి. మిగతా కారనాలు కూడా ఉన్నప్పటికీ ప్రధాన కారణం మాత్రం వర్క్ ఫ్రం హోం ఎత్తేయాలన్న నిర్ణయమేనని ఉద్యోగులు అంటున్నారు. కరోనా కాలంలో అమలు చేసిన వర్క్ ఫ్రం హోం సౌకర్యంతో కాస్త వెసులుబాటు దొరుకుతోందని, మళ్లీ ఆఫీసులకు రమ్మనడంతో ఆ వెసులుబాటును వదులుకోలేక రాజీనామాలకు సిద్ధపడుతున్నారని చెబుతున్నారు. పురుషులతో పాటు మహిళలకూ సమానంగా అవకాశాలు ఉంటాయని, వివక్ష ఉండదని టిసిఎస్ సంస్థపై ఉద్యోగుల అభిప్రాయం. టిసిఎస్‌లో మొత్తంగా ఆరు లక్షల పైచిలుకు ఉద్యోగులు ఉండగా, అందులో 35శాతం మంది మహిళలే. అంతేకాకుండా టాప్ పొజిషన్లలోనూ మహిళలకు కంపెనీ తగిన ప్రాధాన్యం కల్పిస్తోంది. నాలుగింట మూడొంతుల మంది మహిళలు ఉన్నతస్థానాల్లో ఉన్నారు. కరోనా ముందు వరకు సంస్థలోని మహిళా ఉద్యోగులు రాజీనామా చేసేందుకు ఇష్టపడేవారు కాదని, ఇటీవల మాత్రం ఒకరిని మరొకరు అన్నట్లుగా రాజీనామాలు చేస్తున్నారని కంపెనీ హెచ్‌ఆర్ విభాగానికి చెందిన ఉద్యోగులు చెబుతున్నారు. కరోనా లాక్‌డౌన్ తర్వాత ఐటి కంపెనీలు చాలా వరకు తమ ఉద్యోగులను ఇంటి నుంచే పనిచేయాల్సిందిగా కోరాయి. ఆ మేరకు ఉద్యోగులు ఏర్పాట్లు చేసుకునేందుకు సాంకేతిక, ఆర్థిక సహకారం అందించాయి. ఈ వెసులుబాటుతో ట్రాఫిక్ కష్టాలకు, హడావుడి జీవితానికి స్వస్తి పలికిన ఉద్యోగులు, ఇదే తమకు కంఫర్ట్‌గా ఉందని చెప్పారు. ఇకపై ఆఫీసుకు వెళ్లే ఆలోచనే రానీయబోమని దాదాపు 25 శాతం మంది ఉద్యోగులు నిర్ణయించుకున్నట్లు తెలిసింది. కరోనా సెకండ్ వేవ్ ముగిసి పోయాక కంపెనీలు ఒక్కొక్కటిగా వర్క్ ఫ్రం హోం విధానాన్ని ఎత్తేయడం ప్రారంభించాయి. ఈ నిర్ణయంపై ఉద్యోగుల నుంచి వ్యతిరేకత మొదలైంది. ఆఫీసుకు వచ్చేది లేదని, అవసరమైతే ఉద్యోగమే వదులుకుంటామని తేల్చి చెప్పారు. అన్నట్లుగానే ఉద్యోగం మానేసి వర్క్ ఫ్రం హోం సదుపాయం ఉన్న కంపెనీలకు మారిపోతున్నారు. తాజాగా ఈ సెగ టిసిఎస్‌కు కూడా తగిలింది.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు





**ముంబై, జూన్ 13:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో లాభాలతో ప్రారంభమై రోజంతా అదే ధోరణిని కనబరచాయి. చివరికి సెన్సెక్స్ 418 పాయింట్లు పెరిగి 63,143.16 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 114.65 పాయింట్లు పెరిగి 18,716.15 పాయింట్ల వద్ద నిలి చింది. ఏసి యన్ పెయింట్స్, టైటాన్, ఐటిసి, రిలయన్స్, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంకు, హిందుస్థాన్‌యూనిలీవర్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. కోటాక్ మహీంద్రా బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సి ఎల్ టెక్, ఎస్‌బిఐ, భారతీ ఎయిర్‌టెల్, మారుతి సుజుకి, ఎన్‌టిపిసి, టిసిఎస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, విప్రో వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.43 వద్ద నిలిచింది.

# వాణిజ్యం

# జీ గ్రూప్ ఆ ఇద్దరిపై సెబి నిషేధం..

**ముంబై, జూన్ 13:** కంపెనీల విలీనానికి సంబంధించిన విషయంలో మార్కెట్ రెగ్యులేటర్ సెబి కీలక నిర్ణయం తీసుకుంది. జీ యాజమాన్యం ఎస్సెల్ గ్రూప్ చీఫ్ సుభాష్ చంద్ర, జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సిఇఒ పునీత్ గోయెంకాపై సెబి నిషేధం విధించింది. సెబి తీసుకున్న తాజా నిర్ణయం ప్రకారం తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకు వీరిద్దరూ జీకి సంబంధించిన ఏదైనా లిస్టెడ్ కంపెనీలు లేదా దాని అనుబంధ సంస్థలలో డైరెక్టర్ లేదా మరే ఇతర కీలకమైన మేనేజీరియల్ పదవులు కలిగివ ఉండరాదని మార్కెట్ రెగ్యులేటర్ ప్రకటించింది. వీరిద్దరూ నిధులను స్వాహా చేసేందుకు తమ అధికార హోదాను దుర్వినియోగం చేసినట్లు కేపిటల్ మార్కెట్ రెగ్యులేటర్ సెబి ఆరోపించింది. ప్రస్తుతం జీలో ప్రమోటర్ కుటుంబానికి కేవలం 3.99శాతం వాటా మాత్రమే ఉంది. అయినప్పటికీ జీ వ్యాపార వ్యవహారాలకు సుభాష్ చంద్ర, పునీత్ గోయెంకాలు నాయకత్వం వహిస్తున్నారు. దర్యాప్తు ఇంకా కొనసాగుతున్నప్పుడు సదరు వ్యక్తులను ఏదైనా లిస్టెడ్ కంపెనీ లేదా దాని అనుబంధ సంస్థలలో డైరెక్టర్ లేదా కెఎంపిగా కొనసాగడం ఆ కంపెనీల ప్రయోజనాలకు, ముఖ్యంగా ఇన్వెస్టర్లకు హాని కలిగించే అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఈ క్రమంలో మధ్యంతర ఉత్తర్వులు జారీచేయాల్సి వచ్చినట్లు సెబి పూర్తికాలసభ్యుడు అశ్వనీ భాటియా చెప్పారు. జీ సంస్థ ఆస్తులను, ఇతర ఎస్సెల్ గ్రూప్ లిస్టెడ్ ఎంటిటీలను తమ ఆధీనంలోని అసోసియేట్ సంస్థల ప్రయోజనాల కోసం తండ్రి కొడుకులు విరివిగా వినియోగించినట్లు సెబి ఆరోపిస్తోంది. దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు కొనసాగు తోంది. ఈ క్రమంలో ఏప్రిల్‌లో కంపెనీ నుంచి నిధులను స్వాహా చేసినందుకు, ఇతర నిబంధనలను ఉల్లంఘించినందుకు ఎస్‌జిఆర్ఎల్, దారి మాజీ చైర్మన్ అమిత్ గోయెంకా, ప్రమోటర్ జయనీర్ ఇన్‌ఫ్రా పవర్ అండ్ మల్టీవెంచర్స్, మరో ఐదుగురికి వ్యతిరేకంగా సెబి మధ్యంతర ఆర్డర్-కమ్-షో-కాజ్ నోటీసులు జారీచేసింది. ఇదే విషయాన్ని రుణదాతలు ఎన్‌సిఎల్‌టికి తీసుకు వెళ్లారు.

# స్వదేశీ కంపెనీల్లో పెరుగుతున్న ఉపాధి




**న్యూఢిల్లీ, జూన్ 13:** దేశీయంగా పెద్దఎత్తున ఉద్యోగాల తొలగింపులు జరుగుతున్నప్పటికీ ఈ యేడాది జులై-సెప్టెంబర్ త్రైమాసికానికి సంబంధించి నియామకాల సెంటిమెంట్ సానుకూలంగా ఉందని ఓ నివేదిక తెలిపింది. ముఖ్యంగా ఐటి రంగంలోని కంపెనీలు నియామకాలు ఉంట్యాయని ప్రకటిస్తున్నాయి. మ్యాన్‌పవర్‌గ్రూప్ ఎంప్లాయిమెంట్ ఔట్‌లుక్ తాజా నివేదిక ప్రకారం, ఈ యేడాది మూడవ త్రైమాసికంలో భారీ లేఆఫ్స్, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మాంద్యం పరిస్థితులను ఎదుర్కొంటున్నప్పటికీ, నియామకాలు సానుకూలంగా ఉన్నా యి. 3 వేలకుపైగా కంపెనీల నుంచి వివరాలు సేకరించగా 49శాతం సంస్థలు నియామకాలు చేపడతామని స్పష్టం చేశాయి. 13శాతం కంపెనీలు మాత్రమే నియామకాలు చేపట్టే ఉద్దేశం లేదని చెప్పాయి. గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే నియామక సెంటిమెంట్ 15శాతం క్షీణించగా, గత త్రైమాసికం కంటే 6శాతం ఎక్కువగా ఉంది. 84శాతం దేశీయ కంపెనీలు పర్యావరణ ఆధారిత నైపుణ్యం ఉన్న ఉద్యోగులను ఎక్కువగా తీసుకుంటునాము. ఐటి, టెక్నాలజీ, టెలికం, కమ్యూనికేషన్స్, మీడియా రంగాల్లోని 47శాతం కంపెనీలు నియామకాలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపాయి. వాటిలో 89 శాతం మంది పర్యావరణ ఆధారిత గ్రీన్ జాబ్స్ కోసం నియమించుకుంటున్నా యి. ఆ తర్వాత ఫైనాన్స్ రంగంలో 41శాతం కంపెనీలు, రియల్‌ఎస్టేట్‌లోని 85శాతం సంస్థలు గ్రీన్ జాబ్ హైరింగ్‌పై దృష్టిసారించాయని నివేదిక వివరించింది. వచ్చే త్రైమాసికంలో పండుగ సీజన్ డిమాండ్ కారణంగా కొత్త ఉద్యోగాలు పెరగనున్నాయి. వాటితో పాటు తాత్కాలిక, గిగ్ వర్కర్స్‌కు కూడా గిరాకీ పెరుగుతాయని మ్యాన్ పవర్ గ్రూప్ ఇండియా, మిడిల్ ఈస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ గులాటి పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14